A-000 8455

సంపుటము - I
నెం. 1

17 ఫిబ్రవరి, 1999
బుధవారము
(శక సం. 1920
మాఘం - 28)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

2001
Hyderabad

పేజి నెం.

1. సభాకార్యక్రమము : ... 1
వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. ప్రశ్నలు-వ్రాతపూర్వ సమాధానములు ... 7

3. ప్రకటనలు : ... 48
1. అధ్యక్షుల పేర్ల పట్టిక గురించి
2. శ్రీ నందమూరి హరికృష్ణ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా గురించి
3. శ్రీ ఎస్. మధుసూధనాచారి అరెస్ట్ మరియు విడుదల గురించి
4. శ్రీ కె. సుబ్బరాజు అరెస్ట్ మరియు విడుదల గురించి

4. సంతాప ప్రతిపాదనలు : ... 49
కొంతమంది మాజీ శాసన సభ్యుల మృతిపట్ల

5. సభా సమక్షంలో వుంచిన పత్రములు ... 52

6. సభా సమక్షంలో పెట్టిన పత్రములు ... 53

7. ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానములు ... 60

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బుచ్చయ్య చౌదరి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ కరణం రామచంద్రరావు |
| | | శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ పి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ కె. తుల్జానంద సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణరావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం.ఎ. సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.పి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి.ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి. నారాయణరెడ్డి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీమతి బి. కనకరామలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదవ శాసనసభ

(పదహారవ సమావేశము : మొదటి రోజు)

బుధవారము, 17 ఫిబ్రవరి, 1999

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులందరు వారు ఇచ్చిన వాయిదా తీర్మానాల గురించి ప్రస్తావించ ప్రయత్నించారు)

Mr. Speaker:- I have received your Adjournment Motions. Let me read out.

I. Adjournment Motion given notice of by:

1. Sri P. Nageswara Rao
2. Sri Ch. Rajeswara Rao
3. Sri Vanka Satyanarayana
4. Sri K. Subba Raju
5. Sri D. China Mallaiah
6. Sri Ch. Vittal Reddy
7. Sri B. Pullaiah
8. Sri G. Yadagiri Reddy
9. Sri K. Ramakrishna
10. Sri G. Mallesh
11. Sri M.B. Chowhan
12. Sri P. Saraiah
    and
13. Sri V. Abbaiah

with regard to handing over of six Governmental functions like Roads, Transport, Commercial Taxes, Government Purchases Registration, Employment 21 other services to Singapore Private Companies Consortium by the State Government has been disallowed. You come in another form.

II. Adjournment Motion given notice of by:

1. Sri Paturu Ramayya
2. Sri Narra Raghava Reddy
3. Sri Jakka Venkaiah
4. Sri M.A. Gafoor
5. Sri N. Narasimha Reddy
6. Sri N. Ramamohana Rao
7. Smt. P. Bharathi
8. Sri D. Rajagopal
9. Sri K. Venkata Narsaiah
10. Sri Kunja Bojji
11. Sri K. Ramulu
12. Sri S. Venkata Veeraiah
13. Sri J. Ranga Reddy
14. Sri T. Chenchaiah

    and

15. Sri Ch. Raji Reddy

with regard to the attacks on Christian minorities at Madanpalli, Anakapalli, Peddapally, Bapatla, Adilabad, Visakhapatnam and at Dilsukhnagar in Hyderabad and also demolition of Christian Orphanages in Secunderabad creating very serious law and order problems and causing a feeling of insecurity due to inaction of the Government has been disallowed. You come in another form.

Sri Paturu Ramayya:- We have given it under rule - 304.

Mr. Speaker:- I will admit it. I will post it.

III. Adjournment Motion given notice of by:

1. Smt. N. Lakshmi Parvathi

with regard to handing over of six Governmental functions like roads, transport, commercial taxes, Government purchases Registration Employment and 21 related Services to Singapore Private Companies Consortium by the State Government has been disallowed.

IV. Adjournment Motion given notice of by:-

1. Sri P. Janardhan Reddy
2. Sri Gade Venkata Reddy
3. Sri J.C. Diwakar Reddy
4. Sri M. Kodanda Reddy
5. Sri Kanna Lakshmi Narayana
6. Sri K. Ram Bhupal Reddy
7. Sri D.S. Redya Naik
8. Sri K.R. Suresh Reddy
9. Dr. D.L. Ravindra Reddy
10. Sri M. Shashidhar Reddy
11. Sri D. Nagender
12. Sri T. Jeevan Reddy
13. Sri N. Varadarajulu Reddy
14. Dr. P.V. Ranga Rao
15. Sri R. Venkat Reddy
16. Sri E. Pratap Reddy
17. Sri S. Sambaiah
18. Sri N. Venkata Rama Raju
19. Sri M. Narayan Reddy
20. Sri M. Sikhamani
21. Sri Y.S. Vivekananda Reddy
22. Sri P. Rajasekharam
23. Smt. K. Jyothi Devi
24. Sri Gudibandi Venkat Reddy
25. Sri G. Muddu Krishnama Naidu
26. Sri R. Damodar Reddy
27. Sri Devineni Rajasekhar
28. Sri M. Narsimhulu
29. Sri Kotha Kota Prakash Reddy
30. Sri N. Gade Lingappa

    and

31. Sri P. Indra Reddy

with regard to utilisation of Godavari Waters in the State has been disallowed.

(శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతీదేవి తమ స్థానం వదలి వెల్‌లోకి వచ్చారు)

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతీదేవి (మెట్‌పల్లి):- అధ్యక్షా, దళిత నాయకులు శ్రీ శిఖామణిగారు, మాజీ ముఖ్యమంత్రిగారి కొడుకు ఇద్దరు కలిసి హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. దయచేసి తమరు ఉప సభాపతిగారిని అయినా అక్కడకు పంపించి విచారణ చేయించండి.

మిస్టర్ స్పీకర్:- మీరు సీటుకు వెళ్లి కూర్చోండి. జీరో అవర్‌లో రెయిజ్ చేయండి.

(శ్రీమతి కె. జ్యోతిదేవి సీటుకు వెళ్లి కూర్చోవడం జరిగింది)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- గోదావరి జలాల విషయం గురించి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని ఇప్పుడే చర్చకు చేపట్టాలి. క్వశ్చన్ అవర్‌ను ప్రక్కకు పెట్టండి. ఇది ముఖ్యమైన ఇష్యూ సర్. వందలాది టి.ఎం.సి.ల నీరు వృధాగా పోతున్నది. క్యాబినెట్ మినిస్టర్‌తో సబ్ కమిటీని వేశారు. సబ్ కమిటీ ఎందుకు? ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు వున్నది గదా.

మిస్టర్ స్పీకర్:- ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి డేట్ ఫిక్స్ చేస్తాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- సబ్ కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వెనుకబడిన ప్రాంత ప్రజలు, రైతులు, రైతు కూలీలు పని లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

Mr. Speaker:- The subject has been approved by the Business Adivisory Committee. I will discuss with the Floor Leaders and fix a date. Then you can discuss. No problem.

9.10 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రైతు కూలీలు పని లేకుండా ఎన్నో బాధలు పడుతున్నారు. ఈ రోజు తీసుకోండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- వరద నీటి కాలువకు కూడా ఆమోదం లభించింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కాలయాపనకే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణా పట్ల

ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గోదావరి జలాలవల్ల తెలంగాణా ప్రాంతం సస్య శ్యామలం అవుతుంది. కేంద్ర జల వనరుల సంఘం ఉండగా ఇంకా ఉప సంఘం ఎందుకు?

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

(శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ తమ స్థానాలు వదలి ముందుకు వచ్చారు)

Mr. Speaker:- I will discuss with Floor Leaders and fix a date. Then you can discuss. I have no objection.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- తెలంగాణాలో నక్సలిజం బాగా ఉంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఇచ్చంపల్లికి ఆమోదం లభించింది. ప్రభుత్వం కాలయాపన కోసం చేస్తోంది. ఉపసంఘం కాలయాపనకే వేశారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ప్రజలను మభ్యపెట్టడానికే ఉప సంఘం వేశారు. చిత్తశుద్ధి లేదు. తుమ్మల నాగేశ్వరరావుగారికి ఏ మాత్రం తెలంగాణా పట్ల ప్రేమ లేదు. ఎలక్ట్రిసిటీ, నీటిపారుదల, వివిధ రంగాలలో తెలంగాణాకు పూర్తిగా అన్యాయం జరిగింది. ఈ ప్రభుత్వం అన్యాయం చేసింది. దయచేసి వెంటనే చర్చకు తీసుకోండి. ఇది చాలా ప్రాధాన్యత గల అంశం.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I agree with you. I will discuss with the Floor Leaders and fix a date for it. I will bring it before the House. Then you can discuss. Not now. Let us not waste the time.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మంత్రిగారిని ప్రకటన చెయ్యమనండి. పోయిన సారి ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన మీటింగ్ పెట్టారు. ఏమయింది? మభ్యపెడుతున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గతంలో అజెండాలో పెట్టినా చర్చకు రాలేదు. వెనుకబడిన ప్రాంతాల మీద, తెలంగాణా మీద పెట్టారు కానీ చర్చకు రాలేదు. చర్చకు రాకుండా చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, వెంటనే చర్చకు తీసుకోండి.

Mr. Speaker:- Today it is not possible. Government also should prepare for it. I will consult Floor Leaders and fix a date. Why do you bother?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- కేంద్ర జల వనరుల సంఘం ఆమోదం లభించింది. ప్రభుత్వం తెలంగాణా పట్ల నిర్లక్ష్య భావంతో వ్యవహరిస్తోంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం తెలంగాణాకు మాత్రం ఏమీ చెయ్యడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):- తరువాత సమయం కేటాయిస్తామని చెప్పినా, వారు ఈ రకంగా సమయం వృథా చేయడం మంచిది కాదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- చర్చకు వెంటనే తీసుకోండి. తెలంగాణాకు న్యాయం చేసే అవసరం ఉంది.

Mr. Speaker:- I am not denying your demand. Listen to me. The subject has been approved by the BAC. I will discuss with the Floor Leaders and fix a date. Please take your seat.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అజెండాలో పెట్టి చర్చకు రాకుండా, సమావేశాలు ముగిసిపోతున్నాయి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- గత సమావేశంలో అజెండాలో పెట్టిన తరువాత కూడా చర్చకు ఆస్కారం కలుగలేదు. దాని కోసం ఈసారి మీరు నిర్ణయించిన సబ్జెక్ట్స్‌కు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి, వెంటనే మొదటి సబ్జెక్టుగా చర్చకు తీసుకునే అవసరం ఉంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గత సమావేశంలో కూడా చర్చకు రాకుండా చేశారు...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారికి ఇస్తున్నాను. సభ్యులు వారి స్థానాలకు వెళ్లి కూర్చోవాలి.

(శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ వారి స్థానాలకు వెళ్లారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రతి సెషన్‌లోను చర్చకు వస్తోంది. వందలాది. టి.ఎం.సి.ల వాటర్ సముద్రంలోకి పోతోంది. దీనితో తెలంగాణాలో లక్షలాది ఎకరాల భూమి సస్యశ్యామలం చేసుకునే అవకాశం ఉంది.

Mr. Speaker:- I am not denying your demand. I will allow it. But not now. I have to follow the procedure. After consulting with the Floor Leaders, you can discuss.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇమీడియెట్‌గా క్వశ్చన్ అవర్ ప్రక్కకు పెట్టి, డిస్కస్ చెయ్యండి. ఇది ముఖ్యం. ఈ రోజే గోదావరి జలాల మీద మాట్లాడాలి.

Mr. Speaker:- No, it is not possible. After Zero Hour I will consult the Floor Leaders and fix a date. Then, you can discuss. I have no objection. I will not deviate from the procedure. Please take your seat.

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

గుంటూరు జిల్లాలోని అప్పాపురం కాలువకు మెరుగుదల పనులు

1-

*7305-(హెచ్)-శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):- పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు జిల్లా, కె.డబ్ల్యు. డివిజన్‌లోని అప్పాపురం కాలువ మెరుగుదల పనులను చేపట్టే ప్రతిపాన ఏదైనా వున్నదా;

(ఆ) దానిని పెక్కు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, దాని మెరుగుదల పనులకు ఆర్థిక శాఖ సమ్మతి నిచ్చినదా;

(ఈ) లేనిచో అందుకు గల కారణాలెవ్వి?

భారీ, మధ్య తరహాసాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండి. అప్పాపురం ప్రధాన కాలువకు కి మీ. 0.00 నుండి కి.మీ: 39.700 వరకు డిజైను చేసిన ప్రమాణాలలో బెడ్ త్రవ్వకం వంటి అభివృద్ధి పనులను చేపట్టి, ఈ సంవత్సరం పూర్తిచేయడమైనది ఎ పి ఇ ఆర్ పి క్రింద కేటాయించిన నిధులతో ఈ పనులను చేయడమయింది పొన్నూరు ఎం ఎల్.ఏ.గారు 14-7-98 తేదీన నీటిని విడుదల చేశారు

(ఆ) లేదండీ మామూలు నిర్వహణ గ్రాంటు క్రింద, ఈ కాలువకు ప్రతి సంవత్సరం మరమ్మత్తు పనులను చేపట్టడమవుతున్నది.

(ఇ) 1987-88 నుండి 1997-98 వరకు కాలువ మరమ్మత్తుల నిమిత్తం రూ.66,75,470/- మొత్తాన్ని ఖర్చు చేయడమయింది కృష్ణాడెల్టా విధానం యొక్క ఆపరేషన్, నిర్వహణల నిమిత్తం చేస్తున్న బడ్జెటు కేటాయింపు నిధుల నుండి సదరు వ్యయాన్ని భరించడమవుతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి నరేంద్ర కుమార్:- ఈ కాలువ ప్రత్తిపాడు, పొన్నూరు నియోజక వర్గాలకు సంబంధించిన ప్రధాన సమస్య దీని క్రింద దాదాపు 25 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 25 గ్రామాలకు పైగా ఆ ప్రాంత రైతాంగానికి జీవన్మరణ సమస్య మంత్రిగారు చెప్పినట్లు గత సంవత్సరం పూడికలకు సంబంధించిన పనులు చేశారు కానీ దాని మీద ఎప్పుడో బ్రిటిష్ వారి కాలంలో కట్టిన స్ట్రక్చర్స్ చాలా ఉన్నాయి ఇది ప్రధానమైనది. పడిపోయే స్థితిలో ఉంది దీని వల్ల క్రింద ప్రాంతంలో రైతులకు నీరు ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఈ సంవత్సరంలో ఆ పని చెయ్యడానికి ప్రతిపాదన ఉంది. అప్పాపురం కాలువ క్రింద మూడు నీటి వినియోగ కేంద్రాలున్నాయి వీటిని ఒక డిస్ట్రిబ్యూటరీ కమిటీ క్రిందకు తెచ్చే ప్రతిపాదన ఉందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ప్రధాన కాలువ క్రింద రిహాబిలిటేషన్ పథకం క్రింద తీసుకునేందుకు కార్యక్రమాన్ని తీసుకున్నాము డిస్ట్రిబ్యూటరీ కమిటీకి సంబంధించి అడిగారు. పరిశీలించి, వారికి తెలియజేస్తాను

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) - అధ్యక్షా, కృష్ణా డెల్టా సిస్టం ఎప్పుడో చాలా సంవత్సరాల క్రితం చేపట్టిన కార్యక్రమం.

మిస్టర్ స్పీకర్:- ఇది కేవలం అప్పాపురానికి చెందినది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మాడర్నయిజేషన్ ఆఫ్ కృష్ణా డెల్టా ఏ ఛానల్స్‌కు చెయ్యాలి. అనేది ఏమయినా ప్రభుత్వ పరిశీలనలో ఉందా? మొత్తం ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పూర్తిగా ఆధునీకీకరణ చేస్తే, ఈ సమస్య ఉండదు ఆ రకమైన ప్రపోజల్స్ ఉన్నాయా?

9.20 ఉ. శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ప్రధాన కాలువకు సంబంధించి నాగార్జున సాగర్ ఆయకట్ గురించి కూడా గతంలో రెండు జిల్లాల శాసనసభ్యులతో డ్రైనేజ్ ప్రాబ్లమ్ గురించి కూర్చున్నాము. దానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి కమిటీని వేయమని చెప్పడం జరిగింది. ఆ కమిటీని వేయడం జరిగింది.

(అంతరాయం)

Mr. Speaker:- No. This is a separate question. If you want you put another question. బడ్జెట్ వస్తుంది. దానిలో మాట్లాడండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- కృష్ణా వెస్టరన్ డెల్టా సిస్టం అన్నది 100 సంవత్సరాల నుంచి వస్తున్నది. ఇది ఎప్పుడో కట్టినది కావచ్చు. కాలువలకు సరిగా మరమత్తులు లేకపోతే, నీళ్ళు సక్రమంగా అందకపోతే మోడరన్నైజేషన్ ఆఫ్ కృష్ణా వెస్టరన్ డెల్టా సిస్టం అన్న పాయింట్ మీద ప్రభుత్వం నివేదిక తయారు చేసింది. గవర్నమెంటాఫ్ ఇండియా అప్రూవల్‌కు పంపింది. ఈ సమస్య పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఆలోచనలో ఉంది. వేరియస్ ప్రాబ్లమ్స్ గురించి అడగడం కాదు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- కృష్ణా మోడరన్నైజేషన్‌కు సంబంధించి కూడ కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. అయితే దానికి కావలసిన నిధులు సమకూర్చుకుని దానికి కావలసిన కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం రూపొందించవలసి ఉంది.

RECOGNITION OF INDIAN INSTITUTE OF INFORMATION TECHNOLOGY

2-

*7964-Q-Sarvasri P. Janardhan Reddy, Gade Venkata Reddy M. Kodanda Reddy (Musheerabad), D.L. Ravindra Reddy (Mydukur), K.R. Suresh Reddy (Balakonda), D. Nagender (Asifnagar), N. Varadarajulu Reddy (Proddutur), M. Narayana Reddy and Y.S. Vivekananada Reddy (Pulivendula), and K. Rambhupal Reddy (Panyam):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact the the Government has started an Institute called Indian Institute of Information Technology (I.I.I.T.);

(b) If so, the functions of the Institute and also the rules and regulations for admission into the courses in the Institute; and

(c) whether it is also a fact that the State Government has requested the Central Government to recognise the Institute as a deemed University status?

**Minister for Major Industries (Sri P. Chandrasekhar):-** (a) The Government of Andhra Pradesh has facilitated the establishment of the Indian Institute of Information Technology (IIIT) at Hyderabad by an industry-driven non-profit Registered Society.

(b) The Institute has been established to provide high quality education and training, undertake research and development and over a period of time offer distance education programmes in Information Technology. Students for the first undergraduate programme of IIIT were selected through a nation-wide competitive examination in June, 1998. Post-graduate and other programmes are proposed to be introduced in a phased manner in the Institute.

(c) Yes Sir.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనే సంస్థను గచ్చిబౌలిలో ఏర్పాటు చేయడం జరిగింది. మీ ద్వారా మనవిచేసేది ఈ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసిన తరువాత ఇతర దేశాల సంస్థలతో కూడ దీనికి సంబంధం ఉందని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉండే విద్యావంతులైన విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వారికి ఈ రూలాఫ్ రిజర్వేషన్ ప్రకారం రిజర్వేషన్స్ ఇచ్చారా? ఎంత మంది విద్యార్థులకు ఈ సంస్థలో అడ్మిషన్ దొరికింది? చెన్నారెడ్డిగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్సు ఏర్పాటు చేయాలని, కలక్టరేట్ ఇంకా అన్ని ఆఫీసులు ఇక్కడ పెట్టాలని కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టి బిల్డింగ్స్ కట్టించడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలో కలక్టరేట్ లేదు. స్వంత భవనాలు లేవు. వేరే జాగాలలో ఉంటున్నారు. ఈ సంస్థపైన ఎంత డబ్బు ఖర్చు పెట్టించె? ఎంతవరకు ఇది విద్యార్థులకు ఉపయోగపడుతుంది? ఎంతమంది విద్యార్థులు ట్రైన్ అయ్యారు? రూలాఫ్ రిజర్వేషన్ పాటించారా? లేదా? అయితే ఎంతమందికి రూలాఫ్ రిజర్వేషన్‌లో అడ్మిషన్ ఇచ్చారు?

శ్రీ పి. చంద్రశేఖర్:- నేషన్‌వైడ్‌గా ఎగ్జామ్స్ కండక్టు చేశారు. మొదటి సంవత్సరం 50 మంది స్టూడెంట్స్‌ను తీసుకున్నాము. దీనిలో రూలాఫ్ రిజర్వేషన్ లేదు. అంతేకాకుండా ఎడ్యుకేషనల్ ఇంటలెక్చ్యుయల్స్‌ను ప్రొడ్యూస్ చేయడానికి పెట్టిన సంస్థ ఇది. హయ్యస్టు క్వాలిటీ ఐ.టి. ఇండస్ట్రీ వారు పెట్టారు. దీనిలో ఓన్లీ మెరిట్ స్టూడెంట్స్‌కు అవకాశం ఉంది. మొదటిగా 50 మందిని తీసుకోవడం జరిగింది. కాంపిటీటివ్ ఎగ్జామినేషన్‌లో 50 మందిలో 42 మంది ఎ.పి. నుంచి సక్సెస్‌ఫుల్‌గా అడ్మిషన్ తీసుకున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ రాష్ట్ర ప్రభుత్వం ధని దనిక వర్గాల వారికి సపోర్టు చేయడం జరుగుతోంది. సుప్రీం కోర్టు జడ్జీలకు రిజర్వేషన్ కావాలని రాష్ట్రపతిగారు

కోరారు. ప్రైమ్ మినిస్టర్‌గారు సపోర్టు చేశారు. కాని ఇక్కడ మన రాష్ట్రంలో ఐఐఐటి అడ్మిషన్ కొరకు రూలాఫ్ రిజర్వేషన్ లేకపోతే ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది? ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు ఉన్నారు. వారికి రిజర్వేషన్ లేకపోతే ఎలా? స్టేట్‌లో రిజర్వేషన్ కోటా ఉంది. వెల కోట్లు ఖర్చు పెట్టి ఆ సంస్థను ప్రైవేట్ వారికి ధారాదత్తం చేశారంటే దానిలో పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్నారు.

Mr. Speaker:- That is a different issue. You ask whether reservation is there or not. Please take your seat.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ఫ్యాక్ట్స్ చెబుతున్నాము సర్. ముడుపులు తీసుకుని ఇవ్వడం జరిగింది.

Mr. Speaker:- You put supplementary. You put the relevant question.

శ్రీ పి. చంద్రశేఖర్:- సభ్యులు ఇక్కడ సంబంధం లేని విషయాలను చెప్పి సభను మభ్యపెట్టి, బయట ప్రజలను మభ్య పెట్టే ఆలోచన చేయడం నా దృష్టిలో సరయినది కాదు. ఇది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన ఇన్‌స్టిట్యూట్. ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన సంస్థలు ఈ ఇన్‌స్టిట్యూట్‌ను రన్ చేస్తున్నాయి. హయ్యస్ట్ నాలెడ్జ్ భారతదేశంలోని ప్రజలకు, మన రాష్ట్రంలోని ప్రజలకు ఇవ్వాలని పెట్టడం జరిగింది. 50 మంది స్టూడెంట్స్ మెరిట్‌లో ఫస్టియర్ అడ్మిషన్ తీసుకున్నారు. ఆ 50 మందిలో మన రాష్ట్రం వారికి 42 మందికి అడ్మిషన్ లభించింది. మన స్టూడెంట్స్ యొక్క విజ్ఞానం విజ్ఞత కనిపిస్తున్నది. ఈ సొసైటీని నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్ క్రింద రిజిస్టర్ చేయడం జరిగింది. ప్రాఫిట్‌కి సంబంధం లేదు. హయ్యస్ట్ క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరుగుతోంది. నా స్కీమ్ ఉంది. ఐ.టి. మేజర్ కంపెనీస్ టాటా ఐ.బి.ఎమ్. లిమిటెడ్, ఒరాకిల్ సాఫ్ట్ వేర్, సత్యం కంప్యూటర్స్ ఉంది. మెటిమార్ ఉంది. ఇవన్నీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇన్‌స్టిట్యూట్స్. మన స్టూడెంట్స్‌కు మంచి నాలెడ్జ్ కావాలని ఇచ్చాము. గచ్చిబౌలిలో ఈ సంస్థ రంగారెడ్డి జిల్లా డి.డి.ఆర్.సి.లో తీర్మానం చేసిన తరువాతే పెట్టాము. కలక్టర్ ఆఫీస్ పెట్టకుండా ఈ సంస్థకు ఇవ్వడం జరిగింది. తీర్మానం చేసిన తరువాతనే ఇవ్వడం జరిగింది. అంతకు మించి ఏమీ లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- క్వశ్చన్‌లో 'సి'కి ఆన్సర్ ఇచ్చారు. The question is whether it is also a fact that the State Government has requested the Central Government to recognise the Institute as a deemed University status? The answer is : 'Yes, Sir'. What happened to it? What is the infrastructure or the Government money that has been invested in so far as the IIIT is concerned? Is there any formation of executive board or academic council? Is there fee structure already prescribed?

What are the guidelines? What is the system that has been adopted for selection of candidates? Whether there is any provision for allotment of seats to our State? When you are holding competitive examination why don't you have reservation for S.Cs., S.Ts and B.C students? When you are providing infrastructural facilities to that Institute why is there no reservation?

శ్రీ పి· చంద్రశేఖర్:– ఆల్‌రెడీ దీనిని యూనివర్సిటీ క్రింద చేయమని చెప్పి గవర్న మెంటాఫ్ ఇండియాకు లెటర్ వ్రాయడం జరిగింది· వారు డెసిషన్ తీసుకోవలసిన అవసరం ఉంది· అక్కడ నుండి ఇంకా రాలేదు· దీనిలో ప్రభుత్వపరంగా ఇన్వెస్ట్‌మెంట్ లేదు· అక్కడున్న స్థలం ఇదివరకు రంగారెడ్డి జిల్లాకు సంబంధించి ఆఫీసులు పెట్టడానికి ఓన్ బిల్డింగ్స్ స్కెలిటన్ స్ట్రక్చర్ ఇవ్వడం జరిగింది· ఇంటీరియల్ డెకరేషన్, ఫర్నిచర్ టోటల్‌గా వారే పెట్టుకున్నారు· ఐ·బి·ఎమ్ కంపెనీ ఆల్‌రెడీ రూ· 8 కోట్లు ఇన్వెస్ట్ చేశారు· అందులో లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ పెట్టుకున్నారు· భారతదేశంలో మొత్తంలో ఐ·ఐ·ఐ·టి· ఎక్కడా లేదు· ఎక్కడా ఎవరూ పెట్టలేదు· మన రాష్ట్రంలో పెట్టడం మనకే గర్వకారణం· రిజర్వేషన్ కూడా ఎక్కడా లేదు· ఇక్కడ వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేయడానికి వచ్చిన వారు, వారు మన విద్యార్థులకు మంచి నాలెడ్జ్ ఇవ్వడానికి పెట్టింది· రిజర్వేషన్ లేదు·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– సెంట్రల్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో రిజర్వేషన్ ఉంది· వేరే రాష్ట్రాలలో రిజర్వేషన్ ఉంది· సుప్రీం కోర్టు జడ్జిలకు రిజర్వేషన్ కావాలని అంటున్నారు· సభను తప్పు దోవ పట్టించడానికి రిజర్వేషన్ లేదని అంటున్నారు· నేను ప్రూవ్ చేస్తాను·

9·30 ఉ· శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ ఐఐఐటి అనే సంస్థ ఆల్ ఇండియా లెవెల్లో ఉంది· ఇందులో ప్రపంచ నిపుణులను తెచ్చి పెట్టామని అంటున్నారు· అయితే మెరిట్‌లో కూడా ఎస్·సి·, ఎస్·టి· బి·సి·లు ఉండకూడదా? వారికి మెరిట్ రాదా? వారికి ప్రభుత్వం ఏదయినా ప్రత్యేక కోచింగ్ ఇప్పించి మెరిట్ తెప్పించేదానికి ప్రయత్నం చేస్తుందా? ఇది ఏ వర్గాలకు వర్తిస్తుంది? మన రాష్ట్రంలో అఖిల భారతస్థాయి విద్యాసంస్థలు చాలా వున్నాయి· అందులో రిజర్వేషన్ ఉంది· ఈ సంస్థలో వారు నిర్వహించిన పరీక్షలో ఎస్·సి·, ఎస్·టి· బి·సి·లు ఎంతమంది మెరిట్‌లో వచ్చారు? వారు పరీక్షలో పాల్గొన్నారా లేదా చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ పి· చంద్రశేఖర్:– ఈ సంవత్సరం 50 మందిని జాయిన్ చేసుకొంటే అందులో 42 మంది మన రాష్ట్రానికి చెందినవారే వున్నారు· రిజర్వేషన్ ఆ ఇనిస్టిట్యూషన్‌లో లేదు· అభ్యర్థుల పేర్లు కావాలంటే తెలియజేస్తాను·

Sri Asaduddin Owaisi:- Mr. Speaker, Sir, what Mr. Gade Venkata Reddy has said with regard to providing infrastructural facilities by the Government is correct. Then what stopped the Government from giving reservation? when we are giving every thing to them including land and other things why cannot we sit and talk with them? It is a fact that students have passed and you have given seats. The students of Andhra Pradesh have to be given some preference. Why don't you give reservation for certain students? What I can understand from the reply of the Hon'ble Minister is that the level of excellence will be dropped if reservation is given.

శ్రీ పి· చంద్రశేఖర్:- మనం ఇచ్చింది భూమి, బిల్డింగు స్కెలెటిన్ మాత్రమే· దాని నిర్మాణం పూర్తి చేసుకొన్నది, డెకోరేషన్ చేసుకొన్నదీ వారే· టోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కూడా వారే చేసుకొన్నారు· రూల్ ఆఫ్ 'రిజర్వేషన్ ఇందులో లేదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అన్నీ వాళ్ళే చేసుకొంటె మనం ఎందుకండీ?

శ్రీ జె·సి· దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, ఇక్కడ చాలా స్పష్టంగా అడగబడింది· వారికి ఎన్ని ఎకరాలు ఇచ్చారు? ఆ బిల్డింగు విలువ ఎంత? అని అడిగితే 50 మందిలో మనవాళ్ళు 42 మంది వున్నారని చెబుతున్నారు· మరి ఆంధ్రప్రదేశ్ నుండి 42 మంది వస్తే మీరు ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· రిజర్వేషన్ ఎందుకు ప్రతిపాదించలేదు? దానికి సమాధానం ఇవ్వకుండా మిగతాది చెబితే ఎట్లా సార్?

Mr. Speaker:- You ask whether rule of reservation is followed or not.

శ్రీ పి· చంద్రశేఖర్:- ఇక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు· 42 మంది మన ఆంధ్రప్రదేశ్ వారే వున్నారు· వారి వివరాలు కావాలంటే తెప్పిస్తాను అధ్యక్షా·

శ్రీ జె.సి· దివాకరరెడ్డి:- ఇన్వెస్ట్‌మెంట్ గురించి చెప్పండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా కావలసిన పెట్టుబడి వారే పెట్టుకొన్నారు ని చెప్పారు· ఇందులో మన రాష్ట్రంవారికి 42 మందికి ప్రయారిటీ ఇచ్చినప్పుడు మహిళలకు ఎంతమందికి ఇచ్చారు క్లియర్‌గా చెప్పాలి· 50 మందిలో 42 మందిని మన రాష్ట్రంవారికి ఇచ్చినందుకు గవర్నమెంట్ దానికి కావలసిన ఎక్విప్‌మెంట్ సమకూర్చినప్పుడు ఇందులో ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు ఎంతమందిని తీసుకొన్నారు చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– దయచేసి మంత్రిగారిని నోట్ చేసుకొమని చెప్పండి సార్ ఆంధ్రప్రదేశ్ పేరుచెప్పి జనాన్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారు. ఈ ఐఐఐటి సంస్థకు ఎన్ని ఎకరాల స్థలం ఇచ్చారు? ఇక్కడ రంగారెడ్డి జిల్లా కార్యాలయం కోర్టులు, ఇతర ఆఫీసులు కట్టాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నపుడు ఇక్కడి భవనాల నిర్మాణానికి ఖర్చుపెట్టింది. మంత్రిగారు చెప్పేది తప్పు. ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టింది. అక్కడ పెద్ద పెద్ద గెస్టుహౌస్‌లు కట్టించడం జరిగింది. వందలాది ఎకరాలు ఇవ్వడం జరిగింది. ఇందులో మన రాష్ట్రానికి చెందినవారికి గానీ ఇతరులకు గానీ 50 మందికే అవకాశం ఇచ్చారు. మొత్తం స్థలం ఎన్ని ఎకరాలు? బిల్డింగ్ ప్లింత్ ఏరియా ఎంత? రాష్ట్రప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? అది తెలియజేయాలి. ఇందులో కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉంది. సుప్రీంకోర్టు జడ్జిలకు కూడా రిజర్వేషన్ ఉండాలని రాష్ట్రపతిగారు భావించి చీఫ్ జస్టిస్‌గారికి ఫైల్ తిప్పిపంపడం జరిగింది ప్రధానమంత్రిగారు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉండాలని కోరుతున్నారు. ఈ సంస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా గుత్త తీసుకొన్నారు. ఈ రాష్ట్రంలో చదువుకొనే విద్యార్థులు ఎంతోమంది కంప్యూటర్ పేరుమీద మోసపోతున్నారు. ఆ సంస్థకు మన ప్రభుత్వం ఇంత ఖర్చుచేసిన తరువాత మన రాష్ట్రంలోని విద్యార్థులకు ఎంత రిజర్వేషన్ పెట్టారో చెప్పమనండి.

శ్రీ పి. చంద్రశేఖర్:– అధ్యక్షా, ఇదివరకె మనవిచేశాను రంగారెడ్డి జిల్లా డిడిఆర్‌సి మీటింగ్‌లో అంగీకారం పొందిన తరువాతనే ఆ స్థలం, బిల్డింగు, మన రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి మంచి అభివృద్ధి జరుగుతుందనే మంచి ఉద్దేశ్యంతో ఆ సంస్థకు ఇవ్వడం జరిగింది. ఇందులో మొట్టమొదట 50 మంది వుంటే మొత్తం కోర్సు 3 సంవత్సరాలలో సుమారు 200 మందికి ప్రయోజనం కలుగుతుంది. ఇది మొత్తం 3 సంవత్సరాల గ్రాడ్యుయేషన్ కోర్సు. దీనికి 62 ఎకరాల స్థలం ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– బిల్డింగు కాస్ట్ చెప్పమనండి.

శ్రీ పి. చంద్రశేఖర్:– బిల్డింగు కాస్ట్ ప్రస్తుతం నావద్ద లేదు. ఆ వివరాలు కావాలంటే తరువాత అందజేస్తాను.

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:**- He has answered all your doubts. If you are not satisfied I cannot help. If you have not got satisfactory answer it is a different matter. Satisfaction is different.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్ సార్, హౌస్‌లో ఎందుకు టైం వేస్ట్ అవుతుంది అనే పాయింట్ చాలాసార్లు మనం రెయిజ్ చేయడం జరిగింది. స్పెసిఫిక్ క్వశ్చన్ వేసిన తరువాత సరయిన సమాధానం రాకపోతే టైం వేస్ట్ అవుతుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఎంత ఖర్చుచేశారని 5, 6 సార్లు డిమాండ్ చేసినా కూడా సర్కైన సమాధానం రావడంలేదు. మంత్రులు సక్రమంగా సమాధానం చెబితే సమయం వృథా కాదు. వారిని సక్రమంగా సమాధానం చెప్పమనండి. ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. రాష్ట్రప్రభుత్వం డబ్బు ఇస్తుంది. బిల్డింగు ఇస్తుంది. భూమి ఇస్తుంది. కానీ అభ్యర్థుల సెలక్షన్‌తో మనకు సంబంధం లేదు. ఆల్ ఇండియా స్థాయిలో ఓపెన్ కాంపిటీషన్‌లో 50 మందిని తీసుకొంటాము రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదని అంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈ పరిస్థితిని సేఫ్‌గార్డ్ చేసే పరిస్థితిలో లేదు. దీనిని రీ కన్సిడర్ చేసేదానికి కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

9.40 ఉ. శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, ఇది 62 ఎకరాల స్థలం, అందులో స్కెల్టన్ బిల్డింగ్ కట్టి యాజ్ ఇట్ ఈజ్‌గా ఇచ్చాం. ఇక ఇంటీరియర్ డెకరేషన్, ఫర్నిచర్ అంతా 8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకొని చేశారు .....

(కాంగ్రెస్, సి.పి.ఐ. మరియు సి.పి.ఎం. సభ్యుల నుండి అంతరాయం)

Mr. Speaker:- He has answered all questions.

శ్రీ పి. చంద్రశేఖర్:- ఇందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఏమీ లేదు .....

(అంతరాయం)

Mr. Speaker:- He has answered all questions. If the answer is not satisfactory it is a different matter. He has even answered all supplementaries.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- ప్రశ్నలకు, చాల ఉప-ప్రశ్నకు చాల సమాధానా లిచ్చారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన ఇంత పెద్ద వ్యవస్థ ఏర్పాటు చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క చట్టాలకు అనుగుణ్యంగా నిర్వహించారా? రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బడ్జెట్‌లో భాగంగా, డైరెక్షన్‌లో భాగంగా నిర్మాణం చేయించారా? లేక కేంద్రప్రభుత్వ సంహాప్నైన కోరికప్నైన నిర్మాణం చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎవరికి జవాబుదారీగా ఉంటుంది? ఈ శాసనసభకు జవాబుదారీగా ఉండాలి కదా! అలా ఉండేందుకు మనం ఇంత మొత్తం ఖర్చు చేసి సెంటర్‌ను ఏర్పాటు చేస్తే, అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకుండా చేసే అధికారం ఇచ్చినప్పుడు, ఎవరికి సమాధానం

ఇస్తారు? ఒక ప్రశ్నకు ఉప ప్రశ్నలకు నాలుగు సమాధానాలు చెప్పి సమస్య పరిష్కారం అయింది అనుకొంటే ఈ శాసనసభ ఒప్పుకోవడానికి తయారుగా లేదు. మీరు సమగ్రమైన చర్చ పెట్టండి. లేకపోతే గవర్నమెంట్ తరఫున కంప్లీట్ కాంప్రహెన్సివ్ రిపోర్టు ఇచ్చి, చర్చకు పెట్టండి. అప్పుడు మేము ప్రభుత్వాన్ని అనుమతిస్తామో, అంగీకరిస్తామో, పార్శిస్తామో అర్థం చేసుకొవచ్చు. కాని అమాంతంగా శాసనసభకు తెలియకుండా, ఈ శాసనసభ చట్టాలకు సంబంధం లేకుండా, తీర్మానాలకు సంబంధం లేకుండా, కేంద్రప్రభుత్వ ఆదేశం మీద అమాంతంగా నిర్ణయం చేశారంటే సమాధానం చెప్పడానికి వీల్లేదు. ఇది కానిస్టిట్యూషనల్ పాయింట్. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని కూడ చెప్పి మనవి చేస్తున్నాను. దయచేసి మేము అడిగిన ప్రశ్నలకు మీరు ప్రభుత్వం నుండి సమాధానం చెప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రాజేశ్వరరావుగారు ఒక ఫండమెంటల్ క్వశ్చన్ రేయిజ్ చేశారు.

అధ్యక్షా, ఈ రోజు ఐ.టి. ప్రపంచ మొత్తం మీద చూస్తే చాల ప్రమోట్ అవుతున్నది. దీనిమైన గవర్నమెంట్ ఆలోచించి, ఇక్కడ ఒక మంచి ఇన్స్టిట్యూషన్ వస్తే, ఆ ఇన్స్టిట్యూట్ తరఫున మంచి క్వాలిటీ కాని, కంటెంట్ గాని, ఇంటర్నేషనల్ స్టాండర్డ్సు కల్గిన రిసెర్చి గాని అన్నీ ఇక్కడ దొరుకుతాయనే ఉద్దేశ్యంతో ప్రపంచంలో ఎక్కడా లేని ఇన్స్టిట్యూట్ ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. దానిని ఒక సొసైటీ క్రింద రిజిస్టర్ చేశాం. ఆ ల్యాండ్ రంగారెడ్డి జిల్లా ఆఫీసుల కాంప్లెక్సు కోసం ముందుగా అనుకొన్నాం. స్కెల్టన్ బిల్డింగ్ మాత్రమే అయింది. అయితే ఆ బిల్డింగ్‌కు రంగారెడ్డి జిల్లా ఆఫీసులను షిఫ్టు చేద్దామనుకొంటే, అది మాకు చాల దూరం అవుతుంది, రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌కు నాలుగు ప్రక్కలా ఉంది. మేడ్చల్ ఒక దిక్కు, ఇబ్రాహీంపట్నం ఒక దిక్కు ఉన్నాయి, అందువల్ల మాకు సిటీలోనే కావాలన్నపుడు, మేము ఆలోచించి ఐ.ఐ.ఐ.టి.కి కేటాయించడం జరిగింది. దానివల్ల ఇక్కడ ఐ.బి.ఎం. మైక్రోసాఫ్టు, ఓరాకిల్, మెటామార్ఫ – ఇది ఇంకా ఇక్కడకు రాలేదనుకొండి .... మొదలైన ఇన్స్టిట్యూట్సు వచ్చి గ్రాడ్యుయేట్, పి.జి. కోర్సులు పెట్టారు. ఈ ఆర్గనైజేషన్‌ను నో ప్రాఫిట్ నో లాస్ క్రింద రన్ చెయాలని, ఇంటర్నేషనల్‌గా డబ్బులు అంతా మొబిలైజ్ చేసి రన్ చేయాలని చెప్పడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజారెడ్డిగారు అమెరికాలో దీనికి సంబంధించి ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన బిల్ క్లింటన్‌కు కూడ అడ్వయిజర్. ఆయన దీని మీద ఇంటరెస్టు చూపించి .....

(శ్రీ ఎం. నర్సింహులు నుండి అంతరాయం)

కాన్సెప్టు అర్థం చేసుకోకపోతే ఎవరు ఏమి చేస్తారు? ఓపిక లేకపోతే ఏమి చేయాలి?

రాజారెడ్డిగారిని ఆనరరీగా ఉండటం కోసం ఒప్పించడం జరిగింది. ఇటీవల మనం చూస్తే, బెంగళూరు, ఢిల్లీ, బాంబే, చెన్నైలోని ఐ.ఐ.టి.లో కొంత స్టాండర్స్

తగ్గినట్లుగా ఉంది. కాబట్టి ఐ.ఐ.ఐ.టి.ని ఒక కోర్ ఏజెన్సీగా తీసుకొని, అయోనటీను ఫార్మ్ చేసి, డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌ను అందించాలని అనుకోవడం జరిగింది. ఈ ఇన్స్టిట్యూట్ ద్వారా ట్రైనింగ్ కాని, డిస్టెంట్ ఎడ్యుకేషన్‌ను కాని ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చాం. ఈ రోజు ప్రభుత్వం ఒక్క పైస కూడ ఖర్చు పెట్టకుండా, ఇంతకు ముందే చంద్ర శేఖర్‌గారు చెప్పారు - 8 కోట్ల రూ.లు ఆ సంస్థ వారే ఖర్చు పెట్టుకొని ఐ.బి.ఎం., ఓరాకిల్, సత్యం మొదలైనవి అన్నీ అక్కడ పెట్టి, అక్కడ నుండి ఎక్సెలెన్స్ ప్రమోట్ చేయడానికి ముందుకుపోయే పరిస్థితికి వచ్చాం. ఆ విధంగా మనం ఒక ప్రీమియర్ ఇన్స్టిట్యూట్‌ను హైదరాబాద్‌కు తీసుకొని వస్తే రాజకీయం చేయడం మంచిది కాదు. ఈ ఇన్స్టిట్యూట్ వల్ల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రమోట్ అవుతుంది. అదేమాదిరిగా, ఆల్ ఇండియా లెవల్‌లో ఉన్న ఇన్స్టిట్యూషన్స్ అన్నీ దీని క్రిందకు వస్తాయి .....

శ్రీ ఎం. నర్సింహులు:- రిజర్వేషన్ గురించి చెప్పండి ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆ ఇన్స్టిట్యూట్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ వచ్చే పరిస్థితి ఉండదు. మనం కనుక ఆ విధంగా ఇంపోజ్ చేస్తే వాళ్ళు వెళ్ళిపోతారు. మనం వాళ్ళకు ఇచ్చింది కేవలం స్కెల్టన్ బిల్డింగ్ మాత్రమే. ఇంటిరియర్ డెకరేషన్, ఫర్నిచర్ టోటల్‌గా వాళ్ళే పెట్టుకున్నారు. వాళ్ళే అక్కడ డెవలప్ చేస్తున్నారు. కాబట్టి దీనిని ఒక మంచి హృదయంతో ఆహ్వానించాలని తెలియజేసుకొంటున్నాను. మనం 57 ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాం. వాటికి రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ ఇచ్చింది. అయితే ఈ ఇన్స్టిట్యూషన్‌ను నో ప్రాఫిట్ నో లాస్ క్రింద ఒక అటానమస్ ఇన్స్టిట్యూట్‌గా పెట్టి రాబోయే రోజుల్లో ఇన్స్టిట్యూట్‌ను ప్రమోట్ చేయాలనే ఉద్దేశ్యంతో, ఒకరిద్దరు ఒప్పుకోకపోయినా, మూడు నాలుగుసార్లు ఒప్పించి ఓపెన్ చేయించాం. దయచేసి మీరు కూడ అర్థం చేసుకోండి. ఎవరు రాకపోయినా మేము చెప్పిందే చేయాలని మాట్లాడటం మంచిది కాదు. నేను ఇదంతా చేస్తున్నది నా స్వార్థం కోసం కాదు. మా పిల్లలు చదువుకోవడం కోసం కాదు. ఈ రాష్ట్ర భవిష్యత్ కోసం ఐ.ఐ.ఐ.టి ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ఇన్స్టిట్యూట్‌లో చేరిన 50 మందిలోనూ 42 మంది మన వాళ్ళే. అది అర్థం చేసుకోకుండా మాట్లాడితే చాల ప్రాబ్లమ్ వస్తుంది.

శ్రీ ఎం. నర్సింహులు:- ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్ గురించి చెప్పండి.

Mr. Speaker:- The answer is very clear. You can demand. But, you cannot get satisfactory answers. The point has been answered very clearly.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి చాలా మాటలు మాట్లాడటం జరిగింది.

నేను మీ ద్వారా మనవిచేసేదేమిటంటే, వాళ్ళు రూ. 8 కోట్లు ఖర్చు పెట్టగానే, చాల పెద్ద మొత్తం ఖర్చు పెట్టారని చెప్పడం జరిగింది. అయితే ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అక్కడ సుమారు రూ. 30 లక్షల విలువ చేసే 62 ఎకరాల స్థలాన్ని, కోట్లాది రూపాయల ఖర్చు పెట్టి కట్టిన బిల్డింగ్‌ను అప్పగించడం జరిగింది. జిల్లా పరిషత్‌లో ప్రభుత్వం వారికి కావలసిన సభ్యులను అడ్డు పెట్టుకొని, మేడ్చల్ దూరం ఉంది, ఇబ్రహీం పట్నం దూరం ఉంది అనే సాకు చూపించి, గచ్చిబౌలిలో రంగారెడ్డి జిల్లా ఆఫీసుల కాంప్లెక్స్ రాకుండా చేసింది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వారు ఒప్పుకోవడం జరిగింది. రంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్స్‌ను అక్కడ నిర్మించాలని ఆ బిల్డింగ్ కట్టడం జరిగింది. నేను మీ ద్వారా మనవిచేసేదేమిటంటే, ఈ రోజు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి 62 ఎకరాల స్థలాన్ని అందరికీ ధారాదత్తం చేశారు. కొన్ని కోట్ల రూపాయలతో నిర్మించిన బిల్డింగ్‌ను స్కెల్టన్ అంటున్నారు. అది స్కెల్టన్ కాదు. మంచి బిల్డింగ్. ముఖ్యమంత్రిగారు పౌజును తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇటువంటి సంస్థ రాష్ట్రానికి వస్తే రాష్ట్రంలో ఉన్న యువతీ యువకులకు, విద్యావంతులకు, రాష్ట్ర ప్రజలకు ఏమి లాభం జరుగుతుందో ఆలోచన ఉండాలి. కాని ఈ దేశానికి ప్రైమ్ మినిస్టర్‌గా ఆల్ ఇండియా లెవల్‌లో ఆలోచించి, ఇన్‌స్టిట్యూట్‌ను ఇక్కడకు తీసుకొని వచ్చానని చెప్పడం సరైనది కాదు. బిల్ క్లింటన్ గురించి చెప్పడం జరిగింది. హైటెక్ సిటీ ఇనాగరేషన్‌కు బిల్ క్లింటన్‌ను రమ్మంటే, అతను రెండుసార్లు రాలేదు ....

Mr. Speaker:- That is a different question.

9.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇదేంటి సార్ ఆయనకు మైకు యిస్తారు, నాకు యివ్వరా?

Mr. Speaker:- I do not yield to such pressures. I am sorry. If you want you ask with regard to the question, you ask.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు పన్‌స్పెడెడ్‌గా పోతున్నారు. ఆయన నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటే మైకు యిచ్చారు. బిల్ క్లింటన్ గురించి ఎందుకెత్తాడు? మేము తీయకూడదా? ఇదేనా ఎథిక్స్?

Mr. Speaker:- I am sorry. You ask about the question. I permit anybody to ask question. But, do not try to bring pressure on the Chair. I do not yield to anybody.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఆయన్ని ప్రారంభోత్సవానికి రమ్మంటే, నేనిప్పుడు రాను, రెండు వేల సంవత్సరం తర్వాత వస్తాను. నువ్వు వెళ్ళు అని చెప్పాడు. ఆ విధంగా

రాష్ట్రప్రజలందరిని కించపరిచాడు. నేషనల్ ఇనిస్టిట్యూట్స్ అన్నింటిలో రూల్ ఆఫ్ రిజర్వేషను వుంది. మన రాష్ట్రంలో చదివే విద్యార్థులకు రిజర్వేషను లేకుండా మెరిట్‌లో 41 మందిలో ఆల్ ఇండియా లెవెల్లో సెలక్టు అయ్యారంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద అన్ని ఇనిస్టిట్యూట్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషను వుంది.

Mr. Speaker:- It is a simple question.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇందులో ముఖ్యమంత్రిగారికి ముడుపులు ముట్టాయి. ప్రభుత్వ ఆస్తుల్ని ధారాదత్తం చేశారు.

Mr. Speaker:- I am very sorry. If you ask about the question which is posted now I permit. If you go beyond it I will not permit you. I am sorry.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను సబ్జెక్టు మాట్లాడుతున్నాను.

Mr. Speaker:- I am sorry. There is no time. You cannot allege whatever you want. I am sorry. You ask about rule of reservation.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆయన మాట్లాడుతుంటే ఒక్కసారి కూడా మైక్ బంద్ చేయలేరు. మేము మాట్లాడుతుంటే బంద్ చేస్తున్నారు.

Mr. Speaker:- You have gone out of the subject.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ రోజు రాష్ట్రంలో బలహీనవర్గాల విద్యార్థులకు, ఎస్.సి.ఎస్.టి. మైనారిటీలకు రిజర్వేషను యివ్వకుండా వారికి కావలసినవారికి, టాటాలకు, బిర్లాలకు అంబానీలకు, వారి పిల్లలకు ఈ ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ధనిక వర్గాల వారికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేస్తోంది.

Mr. Speaker:- You ask about rule of reservation.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- మమ్మల్ని అడగనివ్వండి సార్.

Mr. Speaker:- Please take your seats. Why do you make noise? You asked several questions. You asked sufficiently. I am sorry. This is Question-Hour.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇంకా కంప్లీట్ కాలేదండీ.

Mr. Speaker:- I have been following the proceedings. You asked several questions and they have been answered. If they are not satisfactory it is a different matter.

(కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు, శ్రీ పి. రామయ్య, శ్రీ ఎం.ఎ.గఫూర్ లేచి అందరూ ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు)

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):- చర్చ జరగనివ్వండి. ఆయన ఏవో చెబుతున్నాడు.

Mr. Speaker:- You have to ask supplementary only.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఏం సమాధానాలు చెబుతున్నారండీ ఆయన?

(అంతరాయం)

Mr. Speaker:- I am sorry. I am sorry. Mr. Janardhana Reddy, this is not correct.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు పెశారని తల మీద పెట్టుకుంటున్నారు. కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రిగారికి ముడుపులు ముట్టేయి.

Mr. Speaker:- No. This is not correct. I am sorry. You cannot say whatever you want to say. I cannot argue with you. I have permitted you and I have given mike. You have asked certain questions and they are answered. But, You cannot go beyond the question. You cannot say whatever you want.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మా గొంతులు నొక్కకండి సార్.

Mr. Speaper:- But, you cannot go beyond the question. You cannot say whatever you want to say.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మైకు యివ్వండి.

Mr. Speaker:- I am sorry. This is not correct. How can you make allegations against a Member? Let me know. I have

been following the procedure. How can you make allegations without following the procedure? You must have some decency. What is this?

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు):- నన్ను తమరు మాట్లాడటానికి పర్మిట్ చేశారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మాకు మైకు ఎందుకు యివ్వరు?

Mr. Speaker:- I have given mike. Do not misuse the mike. I gave mike and you have asked. I am sorry Lakshminarayana garu. You are permitted to ask questions but not mike allegations. If you make allegations you have to follow certain procedure. I am sorry. I have permitted Janardhan Reddy to ask. You cannot interfere. If you want to make allegations, you have to follow the procedure. I give you mike. But, if you make allegations without following procedure is it justified?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఈ ఇనిస్టిట్యూట్‌లో రాజరెడ్డిగారో, చౌదరిగారో, రావుగారో ఎవరున్నారు ఎవరు లేరో మేము దానిలోకి పోము. మాకు కావాల్సింది, ప్రభుత్వ స్థలం 60 ఎకరాలు, ఎక్కడైతే రంగారెడ్డి కలక్టరేట్ కట్టాలనుకున్నారో దాని మీద 50 మంది విద్యార్థుల కొరకు స్కెలెటిన్ అని రూ. 8 కోట్లతో డికరేషన్ చేశారట. నేను మనవి చేసేది, 42 మందిలో 25 మంది విద్యార్థులు దేశం మొత్తం మీద సెలక్టు అయ్యారని అన్నారు. యిక్కడే కాదు అమెరికాలో కూడా మన విద్యార్థులు మెరిట్ మీద ఇంజనీర్లు, డాక్టర్లుగా సెలక్టవుతున్నారు. వేళ్ళిచ్చిన సర్టిఫికెట్ కాదు. నేను మనవిచేసేది, రాష్ట్రంలో వున్న కోట్లాది రూపాయల భూమిని ధారాదత్తం చేశారు. కోట్ల రూపాయల బిల్డింగు కట్టారు. రిజల్యూషన్ పాస్ చేయించి ధారాదత్తం చేశారు. కోట్లాది రూపాయల ముడుపులు ముట్టడం వల్ల ఈ విధంగా జరిగింది. (మైక్ కట్ అయింది) మైకు యివ్వండి సార్.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- మైకు యివ్వండి సార్.

Mr. Speaker:- I am sorry. This is not correct. This is not discussion. This is not debate. If you want you can protest. I want to make it clear once-again that if a Member does not yield to the Chair I can force the Member to sit.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ప్రూఫ్ చేస్తాం.

Mr. Speaker:- I do not give mike. If you ask correct point I will permit. If you ask something which is not permitted I will not give the mike.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు బలవంతంగా మమ్మల్ని కూర్చోబెడుతున్నారు. నేను ఫోర్సిబుల్గా కూర్చుంటున్నాను.

Mr. Speaker:- I am making it clear once again. If a Member does not yield to the Chair I can force the Member to sit.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అందుకనే ఫోర్సిబుల్గా కూర్చుంటున్నాను. ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషను లేదు. మా గొంతులు నొక్కుతున్నారు.

Mr. Speaker:- All of you have asked about the question.

10.00 ఉ. If any Member goes beyond the rules then I can ensure that he will abide by the rules. Let us confine to certain system. I have permitted you to put several supplementaries but if you go beyond what is required then I have to curtail you.

శ్రీ పాటూరు రామయ్య:- అధ్యక్షా, ఈ ఇనిస్టిట్యూషన్‌కు ప్రభుత్వం ఇచ్చిన భూమి చాలా విలువైనది. కోట్ల రూపాయల విలువ గలది. దీనిమీద ముఖ్యమంత్రిగారు స్కెలెటిన్ అంటున్నారు కానీ వాస్తవాలు పరిశీలించి చూస్తే తెలుస్తుంది. భూమి విలువ దాదాపు రూ. 10 కోట్లు అంటున్నారు. బిల్డింగు, భూమి ఇచ్చి కేవలం 50 మంది మెరిట్ స్టూడెంట్స్ అనే పేరుతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ట్రైనింగ్ వారికి ఇవ్వడం జరిగింది. ఇందులో 42 మంది మాత్రమే మన రాష్ట్రం వారు అంటున్నారు. ఇది మల్టీ నేషనల్ కంపెనీలకు తాకట్టు పెట్టిన సమస్య తప్ప ఇంకొకటి కాదు. నేను ఈ ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని అడిగేది దీనికి సంబంధించిన పత్రాలు ఈ సభలో పెట్టి మనం కూలంకషంగా దానిని గురించి చర్చించి ఎక్కడ పొరబాటు జరిగిందో తెల్సుకోవలసిన అవసరం ఉంది. ఆ పత్రాలు పెట్టమనండి. అందులో ఏ ఏ షరతులు పెట్టుకొని భారతదేశంలో ఆ కంపెనీపెట్టి రిజర్వేషన్ లేకుండా చేసి అంగీకరించి తాకట్టు పెడితే ఏమిటి అర్థం? రిజర్వేషన్ లేదు. ఎస్.సి, ఎస్.టి., బి.సి.లకు రిజర్వేషన్ కూడా లేకుండా ఉంటే తెల్లవారి చదువుకు ఈ ప్రభుత్వం భూమి ఇస్తుందా? మీరు రాష్ట్రాన్ని తాకట్టు పెడితే బలహీనవర్గాలకు ఏమీ లేదా? ఎస్.సి, ఎస్.టి.లకు ఏమీ ఇవ్వరా? ...

రాజ్యాంగం ఏమయింది? అందులో ఉన్న ప్రొవిజన్స్ ఏమాయ్యాయో చెప్పమనండి. ఆ పత్రాలు పెట్టమనండి ఇక్కడ చర్చిద్దాము. ఈ దేశంలో ప్రగతి మన రాజ్యాంగబద్ధంగా జరగవలసిన అవసరం ఉంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్‌ను ఆన్సర్ చెప్పనివ్వండి. అడిగారు కదా.

శ్రీ పాటూరు రామయ్య:- మన రాష్ట్ర ప్రయోజనాలు కొద్దిమందికి మాత్రమేనా?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అడిగారు. గవర్నమెంట్‌ను చెప్పనివ్వండి. I don't know as to why you have asked for the rule of reservation. You are not listening to the reply. This is question hour. How can I take up all the questions at once?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మీ అనుమతితో అడుగుతున్నాను. స్పీకర్ సార్, ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా అడిగేది, ఇక్కడ ముఖ్యమయిన ప్రశ్న వచ్చింది.

(అంతరాయం)

Mr. Speaker:- What can I do? I have already given thirty minutes. Then from tomorrow onwards I will post only two questions for the question hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లేకపోతే అసెంబ్లీని బంద్ చేయండి సార్.

Mr. Speaker:- If the Constitution permits then we have to do like that.

(Interruptions)

If the situation continues like this then we have to do that thing only.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఉపప్రశ్నతో పాటు వచ్చిన సమాధానం ద్వారా ముఖ్యమంత్రిగారు ఈ సంస్థ బాధ్యతలు, ఉపయోగాలు, ప్రయోజనాల గురించి చెప్పారు. నా తరఫున మా పార్టీ తరఫున స్పష్టంగా అడిగేది ఇంత బృహత్తరమయిన, జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యత, ముఖ్యమయిన సాంకేతికరంగంలో సంభవించే అవకాశం మన రాష్ట్రానికి వచ్చినప్పుడు దానిని కార్పొరేట్ బాడీ చేసి దానికి సంబంధించిన

సొసైటీని రిజిస్టర్డ్ చేశామని అన్నారు. ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత తెలిసిన వారు. దీనిని ఇన్‌కార్పొరేట్ చేసి చట్టరూపం ఇవ్వడానికి సొసైటీలకు కార్పొరేషన్ ఏర్పాటుచేసేదానికి సాంకేతిక బాధ్యతలు, లక్ష్యాలు, ప్రయోజనాలు ఈ శాసనసభ వేదిక మీద ఉంచి సభ్యుల విశ్వాసాన్ని ఎందుకు పొందగోనలేదు? ఇప్పటికయినా ఈ వ్యవస్థలోని వివరాలతో సహా ఆ సొసైటీ వివరాలను మా ముందు పెడతారా? అంతే తప్ప నేను మిగతా ఆరోపణలలోకి పోవడం లేదు. వారి ఉద్దేశాలు, లక్ష్యాలు, బాధ్యతలు ఏమిటి? అందుకు మేము ఏమి చేయాలి. ఈ వివరాలు సభ ముందు పెట్టాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ఇది ఇంటర్నేషనల్ స్థాయిలో ఈ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చాలా ప్రసిద్ధమయినందున ప్రపంచదేశాలలో ఎవరూ చేయనివిధంగా మనం చేయగలిగాము అని గొప్పగా చెప్పారు. ఈ రంగంలో మన రాష్ట్రం ముందుకు పోవడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. కానీ క్లియర్‌గా వాస్తవాలు చెప్పాల్సిన అవసరం బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయల విలువగల బిల్డింగు, స్థలం దానికి కావలసిన ఎక్విప్‌మెంటు సమకూర్చినప్పుడు, ప్రభుత్వం ఎప్పుడయితే ఇన్‌వాల్వ్ అయిందో తప్పనిసరిగా కనీసం 5 శాతమైనా రిజర్వేషన్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం ఇన్‌వాల్వ్ అయి డెవలప్ చేయాలంటే, కేవలం ధనం వున్నవాళ్ళే కాక మెరిట్ స్టూడెంట్స్ అన్ని కులాలలోనూ వున్నారు. ఇందులో అన్ని కులాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దితే దానికి సంబంధించిన వివరాలు అందించగలిగితే సంతోషంగా ఉంటుంది.

**Mr. Speaker:**- This is question hour but you are going on debating the issue. This is not correct.

**Dr. D.L. Ravindra Reddy:**- In the answer it was stated that this is an industry - driven non-profit registered society. ఈ సొసైటీల లక్ష్యాలు, ఉద్దేశాలు ఎక్కడ రిజిస్టర్డ్ చేశారు? ఎవరు ఇందులో సభ్యులు అనే వివరాలు చెప్పండి. రెండవ విషయం మన రాష్ట్రంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అనే స్కూలు వుంది. అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉంది. కేంద్రప్రభుత్వ ఆర్థిక సలహాదారు ఈ సంస్థలో చదువుకొన్నవారే. మన ప్రభుత్వం మరి ఈ సంస్థలో లేదని చెబుతున్నది. బిల్డింగు ఇచ్చింది ఎందుకు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఎందుకు ఒప్పుకోరు? అది ఒప్పుకొని తీరాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– రవీంద్రారెడ్డిగారు చెప్పినట్లు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ మన రాష్ట్రంలోనే వుంది. మన ఇండియన్ గవర్నమెంట్ ఫైనాన్స్ ఎడ్వయిజర్ అందులో చదువుకొన్నవారే. ఇప్పుడు కొత్తగా నందమూరి బాలనారాయణుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వచ్చింది ఏమీ లేదు.

ప్రస్తుతం అమెరికాలో చదివే స్టూడెంట్స్ 40 శాతం మన రాష్ట్రం నుండి వెళ్లినవారే వున్నారు. సొసైటీ రిజిష్టర్ అయిందా? సభ్యులెవరు? బైలాస్‌లో ఆంధ్రరాష్ట్రంలో వున్న స్టూడెంట్సుకు రిజర్వేషన్ ఇవ్వాలని ఇన్‌కార్పొరేట్ చేశారా. మనం 1995 లోనే సొసైటీలకు కొత్త యాక్టు చేసుకొన్నాము. ఆ చట్టప్రకారం స్వంత ఆఫీసు, ఫైనాన్స్‌తో ఎవరయినా సొసైటీ నడపవచ్చు. కానీ గవర్నమెంట్ ఆఫీసు ఇన్‌వాల్వ్ అయిన తరువాత ప్రభుత్వవిధానం అమలుచేయాలి. ప్రైవేటు కాలేజీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నాము. ఇక్కడ ఎందుకు చేయడంలేదు. ఈ విధంగా ఎందుకు ఇచ్చారు? ఇది పబ్లిక్ ప్రాపర్టీ. దానికి తప్పనిసరిగా కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉండాలి.

శ్రీ డి. నాగేందర్:– అధ్యక్షా, ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించిన తరువాత రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడకుండా ఇవ్వవలసిన రిజర్వేషన్ లేకుండా ... ముఖ్యమంత్రిగారు చేసే అవినీతి పనులు చెబుతామంటే మైక్ కట్ అవుతోంది.

(తీవ్ర అంతరాయం)

10.10 ఉ. మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ఫెసిలిటీస్ ఇందులో కల్పిస్తోంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడనపుడు ఈ ఇన్‌స్టిట్యూట్ వచ్చి మనకు ఏమి లాభం? రిజర్వేషన్లను ఇందులో పెట్టండి. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడాలి. అందువల్ల రిజర్వేషన్లను పెట్టవలసిందిగా నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను. మంత్రిగారు రిటన్ ఆన్సర్‌లోనే ఇది ఎటువంటి లాభాపేక్ష లేని రిజిష్టర్డు సొసైటీ అని అన్నారు. ముఖ్యమంత్రిగారు 'ఇది భారతదేశంలోనే గర్వ కారణమైన ఇన్‌స్టిట్యూట్' అని అన్నారు. ఈ హైటెక్ ప్రచారం చాలా నడుస్తోంది కాని సొసైటీలలో చాలా డిస్‌పారిటీస్ వున్నాయి. మనం ముందుకు వెళ్లేటపుడు క్రింది వర్గాల వారు పైకి రావాలా లేదా? ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు రిజర్వేషన్లను కల్పించకుండా వుండడం మంచి పద్ధతి కాదు. గవర్నమెంటు సొమ్ము ఇచ్చి, ల్యాండ్ ఇచ్చి, ఇన్‌స్టిట్యూషన్‌ను పెట్టించి, ఎటువంటి లాభాపేక్ష లేని రిజిష్టర్డు సొసైటీ అని చెప్పి, మనం ప్రపంచంలో ముందుకు పోవాలంటే హై టెక్నాలజీ వుండాలని చెబుతున్న మీరు వీటి ఫలితాలను అనుభవించే విషయంలో క్రింది వర్గాలకు అవకాశం ఇవ్వదలచుకోలేదా? కాబట్టి వారికి రిజర్వేషన్లను కల్పించాలని కోరుతున్నాను. ప్రభుత్వం స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చాలా దురదృష్టం. ఒక మంచి ఉద్దేశ్యంతో చేసే పనికి కూడా మోటివ్స్ అట్రిబ్యూట్ చేయడం అనేది చాలా బాధాకరం. నేను నిజంగా చాలా బాధపడుతున్నాను. ఎందుకంటే ఈ రోజు కొంతమంది మాట్లాడడం చూస్తే నాకు చాలా బాధ కలుగుతోంది. ఒక్కొక్కసారి నేను ఎంత కంట్రోల్ చేసుకుందామనుకున్నా

చేసుకోలేనంతగా బాధపడేవాడిగా బిహేవ్ చేస్తున్నారు. ప్రతి దానికీ ముడుపులు అంటున్నారు. అది నాకు అర్థం కావడంలేదు. వారు ఇక్కడకు రావడానికి ముందే సమస్య వస్తోంది. ఏది చేసినా ముడుపులని మాట్లాడుతున్నారు. బిజినెస్ స్కూల్ ఇచ్చాము. fortunate five hundred companies in the world వారు ఒక బిజినెస్ స్కూల్ పెట్టాలంటే, ఆ బిజినెస్ స్కూల్ - బాంబే, బెంగుళూరు, చెన్నై .......

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

సరే, నేను వారు అడిగినప్పుడు చెబుతున్నాను. వారు వినాలి. నేను ఒకటి అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ...

(తిరిగి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఇండియన్ బిజినెస్ స్కూల్‌ను డిస్కషన్‌కు పెట్టండి

Mr. Speaker:- Please take your seat. He is replying to your point.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి నుండి అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు కూర్చోండి, అన్నీ మాట్లాడదాము. సర్, అసెంబ్లీ అనేది ఏ కొంతమందికో కాదు. అందరు మెంబర్లకు బాధ్యత ఉంది. ఏ కొంతమంది వ్యక్తులకు మాత్రమే బాధ్యత కాదు. ఇక్కడ అందరూ ఈక్వల్‌గా ఎన్నుకోబడ్డారు. ఇక్కడ బాధ్యత తీసుకుని మంచి డెసిషన్స్ తీసుకుంటాము తప్ప ఏ 5, 6 మందికో డెసిషన్ తీసుకోము. జనార్ధనరెడ్డిగారి కూతురూ, కొడుకూ - ఇద్దరు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో కంప్యూటర్ కోర్సులు చేసారు. వారిద్దరూ విదేశాలకు వెళ్లే పరిస్థితిలో వున్నారు. వెంకటరెడ్డిగారి కొడుకు కంప్యూటర్ సైన్స్ చేసారు. కోదండ రెడ్డిగారి కొడుకు కంప్యూటర్ సైన్స్ చేసారు. బాల్‌రెడ్డిగారి కొడుకు కంప్యూటర్ సైన్స్ చేయబోతున్నారు. రాష్ట్రంలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ డెవలప్ చెయాలంటే వీరు 24 గంటలూ వ్యతిరేకమే. దీని మీద రాష్ట్రం మొత్తం మీద డిస్కషన్ జరగాలి. దీని మీద I am prepared to have a debate. Nobody has committed a mistake.

(ప్రతిపక్షాలనుండి అంతరాయం)

Sri Asaduddin Owaisi:- Is this ethics? Why the Chief Minister is telling irrelevent things.

Mr. Speaker:- Please come to the point.

Sri N. Chandrababu Naidu:- Yes, I wanted to have a debate on this. మీకు లేకపోతే నాకేమిటి? రాష్ట్రంలో ప్రజలే చెబుతారు· మేము చూపిస్తాం రండి· డిబేట్ పెడదాం, ప్రతి ఒక్కరూ చెబుతారు·····

(తీవ్ర అంతరాయం)

ఈ ఇన్‌స్టిట్యూట్ ప్రతి సంవత్సరం 50 మంది స్టూడెంట్స్‌ను అడ్మిట్ చేసుకుంటారు· ఆ 50 మంది ఒక బ్యాచ్‌గా వస్తారు· వీరు కాకుండా ఇంకా ఏ స్కూల్స్ అయితే ఓపెన్ చేసారో, ఆ స్కూల్స్‌లో 8,000 మంది వుంటారు· ఆ రకంగా మొత్తం 8,550 మందికి ప్రతి సంవత్సరం, కోర్సులు కంప్లీట్ చేసిన తరువాత సర్టిఫికెట్లు కానీ, డిగ్రీలు కాని కన్‌ఫర్ చేస్తారు· అదేవిధంగా మన ఇన్‌స్టిట్యూట్‌ను ఒక ఆదర్శంగా తీసుకుని ·····

శ్రీ ఎం· నరసింహులు (ఆలేర్):- అవన్నీ ఎందుకు, ముందర రిజర్వేషన్స్ గురించి చెప్పండి ·····

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అన్నీ మాట్లాడదాం ·····

(అంతరాయం)

Mr. Speaker:- If you don't get your answer then I will permit you to put supplementary questions.

శ్రీ ఎం· నరసింహులు:- మీరు స్పెసిఫిక్‌గా రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి చెప్పండి

శ్రీ ఎన్· చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నిన్ననే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ టాస్క్ ఫోర్స్‌లో "the setting up of Indian Institute of Information Technology shall be implemented with urgency to take up for the last time; Hi-Tech institutions like the IIIT will be given the status of University by statute." అని మాట్లాడి ఈ రోజు భారతదేశం మొత్తం అన్నిరాష్ట్ర ప్రభుత్వాలూ కూడా ఇటువంటి ట్రిపుల్ ఐ·టి· ఎస్టాబ్లిష్ చేయాలనే పరిస్థితులకు వస్తున్నారు·

శ్రీ ఎం. నరసింహులు:– ఎస్.సి. ఎస్.టి. బి.సి.లకు రిజర్వేషన్ వుందా లేదా అనేది చెప్పమనండి.

Mr. Speaker:– Have patience. If he does not answer, then you can ask it again. This is not correct, please take your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ రోజు ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత బి.సి.ఎ. కోర్సులలో '0' నుండి 10,440 సీట్లు ఇంట్రొడ్యూస్ చేసాము. ఎం.సి.ఎ. కోర్సులలో 1,330 నుండి 2,990 చేసాము. ఇంజనీరింగ్ కాలేజీల సీట్లు 9,335 నుండి 19,773 చేసాము. అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజీలను 32 నుండి 89 వరకు పెంచాము. ఎం.సి.ఎ. కాలేజీలు 4 వుంటే వాటిని 92కు పెంచాము. ఈ రోజు అన్ని కాలేజీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటిస్తున్నాము. అన్ని రకాల రిజర్వేషన్లనూ ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఈ రోజు ఈ కాలేజీల గురించి ఆలోచిస్తే, ఐ.టి.ఎం. – స్కూల్ ఆఫ్ ఎంటర్ప్రైజెస్‌లో కంప్యూటర్ పెట్టి .....

(తీవ్ర అంతరాయం)

ఏ పార్టీ ఏ డెసిషన్ అయినా తీసుకోవచ్చు, వారు చెప్పడానికి రైట్ వుంది. కాని వారు వినాలి. 20 మంది, 30 మంది గురించి కాదు. అందరూ వింటున్నారు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఎన్నిసార్లు చెప్పాలి వారికి? బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. మీరు అడిగారు, నేను సమాధానం చెబుతున్నాను. మీరు వినాలి. You must hear.

Mr. Speaker:– If you don't get reply then I will permit you. Please take your seat. This is not correct.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– చాలా కాలేజీలు పెట్టి, అన్ని కాలేజీలలో రిజర్వేషన్లను పెట్టాము. ఇక్కడ ట్రిబుల్ ఐ.టి. అనే కాన్సెప్ట్‌ను అర్థం చేసుకోవాలని మరీ మరీ కోరుతున్నాను. ల్యాండ్ అంతా ఇచ్చేసారని అంటున్నారు. హైదరాబాద్ సిటీలో పనికిరాని కాలేజీలకు, స్కూల్స్‌కు కొన్ని వేల ఎకరాలు ఇచ్చారు. కాని మా గవర్నమెంట్ అట్లా కాదు. నేను ఇచ్చింది కూడా – ఇది ఒక సొసైటీ క్రింద ఫార్మ్ చేసి 'నో లాస్, నో ప్రాఫిట్' క్రింద .....

(అంతరాయం)

కాన్సెప్ట్ అర్థం చేసుకుంటే తెలుస్తుంది. మీకు అర్థం కాదు.

(శ్రీ ఎం. నరసింహులుచే అంతరాయం)

మీకు అర్థం కాకపోతే అది దౌర్భాగ్యం. ఇక్కడ వుండే సభ్యులందరినీ కోరుతున్నాను.

(అంతరాయం)

Mr. Speaker:- What is this? You are not listening to the concept. Let the reply be over, please take your seat.

10.20 ఉ.

(అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకెన్సీలు 20 వేలున్నాయి.

Mr. Speaker:- Don't you want any reply? I will close the subject.

శ్రీ ఎం. నరసింహులు:- సార్, రిజర్వేషన్ల గురించి చెప్పడం లేదు.

Mr. Speaker:- Let the reply be over. If you want to ask anything, after the reply I will permit you then?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్, కొన్ని కొన్ని కంపెనీలు కొన్నింటిలో స్పెషలైజ్ చేశారు. ఆ విధంగా స్పెషలైజ్ టెక్నాలజీతో ఉన్న కంపెనీలను ఇక్కడ పెట్టిస్తున్నాం ఇంతవరకూ లేబరేటరీలో తప్ప బయట ఎక్కడా ట్రయినింగ్ ప్రోగ్రాం పెట్టలేరు. ఇక్కడే షార్ట్‌టర్మ్ కోర్సెస్ గానీ, టెక్నాలజీస్ కానీ స్టూడెంట్స్‌కు కూడా ఇవ్వగలిగితే ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వవచ్చనే ఉద్దేశంతో ఐ.టి.ఎం. స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రైజ్ వైడ్ కంప్యూటర్ కోర్సెస్ అన్నీ కూడా 400 మందితో స్టార్ట్ చేయడం జరుగుతుంది. The School is also participating in the main academic programme of IIIT i.e., 4 Year Under-graduate programme in Information Technology by conducting the courses of Computer programming and Data structure for students of IIIT. సాఫ్ట్‌వేర్ స్పెషలైజేషన్స్‌తో అండర్–గ్రాడ్యుయేట్ కోర్సెస్ గానీ, డిగ్రీ కానీ, పోస్ట్–గ్రాడ్యుయేషన్ గానీ పెట్టి ట్రయినింగ్ ఇచ్చే పరిస్థితి ఉంది. ఒరాకిల్ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీతో డేటాబేస్‌డ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రాక్ గానీ, ఒరాకిల్ ఫైనాన్సింగ్ గానీ, ఒరాకిల్ మాన్యుఫ్యాక్చరింగ్ గానీ All Excellency in Software Technology, Meta

for School of Software Development. పెట్టారు· ఆ విధంగా Meta-for School will announce short-term courses. ఈ కోర్సులన్నీ పెడు తున్నారు· They are all multi-national companies. ఏ యూనివర్సిటీ వారు డిజైన్ చేయలేదు· ఆ విధంగా వారు డిజైన్ చేశారు కాబట్టి వారందరూ వచ్చి వారి టెక్నాలజీస్ అన్నీ ఇక్కడ పెట్టి ఆ టెక్నాలజీతో ఇక్కడ ట్రెయినింగ్ ఇప్పించగలిగితే స్టూడెంట్స్‌కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది· ఇంతవరకు థీరీ తప్ప ప్రాక్టికల్స్ లేవు థీరీతోపాటు ప్రాక్టికల్‌గా కూడా ఇంటిగ్రేట్ అయ్యే అవకాశముంది· దీనివల్ల ఇండియాలో గానీ, బయట గానీ వారికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు వస్తాయి· ఎనిమిది వేల మందికి ఎవ్వరి ఇయర్ ట్రెయినింగ్ ఇస్తారు· ఎనిమిది వేల మంది అబ్జార్బ్ అయ్యే అవకాశ ముంది·

(అంతరాయం)

(At this stage Sri P. Janardhan Reddy rose to speak)

Mr. Speaker:- He is replying. why are you in hurry?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో ఐ·ఐ·ఐ·టి·గానీ, ఐ·ఐ·టి· కానీ, ఐ·ఎం·ఎస్·గాని వీరందరినీ ఇక్కడికి రప్పించుకుని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రమోట్ చేస్తున్నాం· ఆ విధంగా అన్ని ఇంజనీరింగ్ కాలేజీలలో ఉండే టెక్నాలజీస్ అన్నీ బయటకు పంపించే అవకాశముంటుంది· ఇవన్నీ ఇక్కడే పెట్టుకుని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఇస్తున్నాం· రిజర్వేషన్స్ అన్నారు·

(అంతరాయం)

వినాలి· What is this? ఎప్పుడూ లేని సాంప్రదాయాలు పెడుతున్నారు· మీకు ఇష్టం లేకపోతే చెప్పను కూడా చెప్పను·

(అంతరాయం)

Mr. Speaker:- What is this?

Sri N. Chandrababu Naidu:- I am asking all the Floor Leaders. ఫ్లోర్ లీడర్స్ అందరినీ అడుగుతున్నాను· మీరు నేను చెప్పేది వింటే చెబుతాను· మీకు అవసరం లేదంటే కూర్చుంటాను· మీరే మాట్లాడుకోండి· Running commentary is very bad·

(Interruptions)

ఏమిటీ ఈ రన్నింగ్ కామెంటరీ? ఇది అసెంబ్లీనా ఏమిటి? మేము కూడా 216 మందిమి ఉన్నాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- సార్, మేము అడిగే విషయాలు చెప్పకుండా ఏదో చెబుతున్నారు· ఏమిటి సార్ ఇది? మీ అసమర్థత ఏమిటో తెలుస్తూనే ఉంది·

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

**Mr. Speaker:-** I make it clear. I will permit all the members who are entitled to ask single supplementary questions. But when the reply is being given, you must have patience. If you are not satisfied with the reply, I will again permit you. But running commentary is not good. You don't get answer for that. You should observe the proceedings.

శ్రీ పాటూరు రామయ్య:- షార్ట్ డిస్కషన్ పెట్టండి సార్· కాగితాలేమీ వారి దగ్గర ఉంటాయి· అవి చూసి చెబుతారు·

మిస్టర్ స్పీకర్:- మీరు కావాలంటే పెట్టడానికి అభ్యంతరం లేదు· But there is a procedure. రిప్లయ్ చెబుతున్నప్పుడు కామెంటరీ మంచిది కాదు· మీకు ఆన్సర్ రాకపోతే మళ్లీ పర్మిషన్ ఇస్తాను· అడగండి·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను డిస్కషన్ పెట్టినప్పుడు మీ ఫిలాసఫీ గాని, పాయింట్లు గాని ఎన్నయినా చెప్పవచ్చు· ప్రభుత్వం ఉండేది రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికే మేమున్నాం· మేము చేసే కార్యక్రమాల్లో లోపాలుంటే మీరు చెప్పవచ్చు· ఇక్కడ కాకపోతే బయట కూడా చెప్పవచ్చు· ప్రజలు ఎవరిని నమ్మితే వారిని ఆదరిస్తారు· దాని గురించి బాధలేదు· కానీ సభా సాంప్రదాయానికి హుందాతనానికి విరుద్ధంగా రన్నింగ్ కామెంటరీ చేస్తే నేను కూర్చోవడం తప్ప వేరే చేసేది ఏమీ ఉండదు· మీకు ఆన్సర్ కావాలంటే వినాలి· స్పీకర్‌గారు పర్మిషన్ ఇస్తే కావాలంటే ఒకరోజు డిబేట్ పెట్టుకుంటే మీరు అడగండి సమాధానం చెబుతాను· మీరు, నేను కాదు అంతిమంగా నిర్ణయించేది· ప్రజలు నిర్ణయిస్తారు· I am prepared for that. హుందాతనాన్ని కాపాడుకోవాలని కోరుతున్నాను· మీరు కాపాడుకోలేకపోతే నేను గమ్మున కూర్చోవడం తప్ప చేసేది ఏమీ ఉండదని మీకు తెలియజేస్తున్నాను· నన్ను కొన్ని క్వశ్చన్స్ అడిగినప్పుడు నేను ఆన్సర్ చెబుతున్నపుడు వినవలసిన బాధ్యత మీ మీద ఉందని నేను చెప్పదలచుకున్నాను·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):- సార్ ....

మిస్టర్ స్పీకర్:– రిప్లయ్ అయిపోనివ్వండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– సార్, వారి ఆవేదనను నేను అర్థం చేసుకుంటాను. కాని స్వీపింగ్ రిమార్క్స్ వద్దు. మేము ఓపికగా కూర్చున్నాము. మాకు తెలియక కాదు. అడగలేక కాదు. మీరు అలా చేస్తే స్టాల్ చేయడం మాకు తెలుసు. This is not the way to conduct the proceedings. We are giving suggestions మేము సబ్‌మిసివ్‌గా ఉన్నాం. ఈ ప్రొసీడింగ్స్ సక్రమంగా నడవాలి. ఆంధ్రదేశ ప్రజలు వారి గురించిగాని, మా గురించి కాని అర్థం చేసుకోవాలనే అభిప్రాయంతో ఉన్నాం. వారి ఆవేదనలో మేము పాలుపంచుకుంటున్నాం. కాని Government has to reply. ఆవేదనలకు, ఆందోళనలకు గురి కాకుండా అపోజిషన్ లీడర్స్, ఫ్లోర్ లీడర్స్ ఇలా చేస్తే నేను కూర్చుంటానంటే ఎలా? మేము కూర్చునే ఉన్నాము.

(అధికార పక్షం వైపు నుండి అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– మీ ద్వారా చీఫ్ మినిస్టర్‌గారిని కోరేది ఏమంటే పోనీ ఆయనకు సంబంధం లేకుండా ఉంటే అరమరికలు లేకుండా పోషెనవర్ డిస్కషన్‌కు అలా చేయండి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉందా లేదా చెప్పమనండి. రెండు మాటలతో అయిపోతుంది. క్వశ్చన్ కూడా తొందరగా అయిపోతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నాగేశ్వరరావుగారూ, నేను మిమ్మల్ని ఉద్దేశించి అనలేదు. ఈ రోజు మా స్ట్రెంగ్త్, కూడా 216 మీరు చేసే పాండమోనియం మేము చేస్తే అసెంబ్లీ ఏమయిపోతుందో అర్థం చేసుకోవాలి. మీ పార్టీ గురించి చెప్పలేదు. మీరు ఎలా బిహేవ్ చేస్తున్నారో, అవతలి పార్టీ ఎలా బిహేవ్ చేస్తున్నారో కూడా అర్థం చేసుకోవాలి.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:– సార్, ముఖ్యమంత్రిగారు బెదిరిస్తున్నారు.

Mr. Speaker:- Please resume your seat. Let him complete.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను నాగేశ్వరరావుగారికి సమాధానం చెప్పినా వారు లేస్తారు. వారేమో మాట్లాడవచ్చు. మేము మాట్లాడకూడదు. Where are we going? వీళ్ళకు భయపడి సమాధానం చెప్పవలసిన అవసరం కూడా లేదు.

(అంతరాయం)

10.30 ప్రజాస్వామ్యంలో ఎవరెవరికీ భయపడాల్సిన పని లేదు. ప్రజాస్వామ్య పద్ధతులకు ఉ. అందరం కట్టుబడి ఉండాలి. కాంగ్రెసొంటిల్ ర్వెట్స్‌కి, గ్యాలరీకి అటెన్షన్ ఒక క్రమశిక్షణకల ఎం.ఎల్.ఎ.గా ప్రవర్తించకపోతే రాష్ట్ర ప్రజానీకమే అర్థం చేసుకొంటుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, శ్రీ రామయ్యగారు మాట్లాడుతూ కాలేజీ నిమిత్తం విలువైన భూమి ఇచ్చారనీ, రాజ్యాంగ ప్రకారంగా ఫి ఏ అధికారాలు ఉన్నాయో అవన్నీ ప్రజలకు ఇవ్వాలని అన్నారు. ఐ.ఐ.ఐ.టి. ఇన్స్టిట్యూట్ నడవాలంటే 50 నుండి వంద కోట్ల రూపాయలు ఖర్చు ఔతుంది. భారత ప్రభుత్వం ఆ సొమ్మును ప్రభుత్వానికి ఇస్తుంటే ఆ ఇన్స్టిట్యూషన్స్ నడుస్తున్నాయి. అందువల్లనే అవన్నీ సక్రమంగా నడుస్తున్నాయి. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్స్‌ని పెట్టుకొని ఇన్స్టిట్యూట్‌ని నడపాలంటే 50 నుండి వంద కోట్ల వరకు ప్రభుత్వం ఖర్చుపెట్టి నడపాల్సిన పరిస్థితి వస్తుంది. మనం ఆ డబ్బు ఖర్చు పెట్టే పరిస్థితిలో లేము. ఇంతకుముందు మనం ఎన్నో ఇన్స్టిట్యూషన్స్‌కి ఇచ్చాము. ఐ.ఐ.టీ.ల కంటే మంచి ఇన్స్టిట్యూషన్స్ క్రియేట్ చేశాము. ఇంటర్‌నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రపంచంలో ఉండే టెక్నాలజీలను ఇక్కడ ఇంట్రొడ్యూస్ చేసేందుకు వచ్చింది. ఆ విధంగా ఇన్ఫర్మేషన్ రెవొల్యూషన్ వస్తోంది. గతంలో మనం చిన్న చిన్న ఇన్స్టిట్యూషన్స్‌కి 50, 30 ఎకరాల భూమిని ఇచ్చాము. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా ఏదో డబ్బులు సంపాదించుకోడానికి వారు వచ్చారని అనుకోకూడదు. వారి దేశంలో ఉండే ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నుండి డబ్బులు తీసుకు వచ్చి ఇక్కడ ఖర్చు చేస్తున్నారు. వారు ఎడ్యుకేషన్‌ని ప్రమోట్ చేస్తారే తప్ప మరొకటి కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విషయం మీరంతా అర్థం చేసుకోవాలి. సభ్యులు శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ సొస్సైటీ ఏ విధంగా ఫార్మ్ చేశారనీ, సొస్సైటీ ఆబ్జెక్టివ్‌లు మరియు ఏయిమ్స్ ఏమిటని అడిగారు. దీనికి సంబంధించిన వివరాలన్నీ పంపిస్తాను. ప్రభుత్వంకి సంబంధించిన వారు కూడా దాంట్లో డైరెక్టర్లుగా ఉన్నారని తెలియజేస్తున్నాను.

శ్రీమతి లక్ష్మీపార్వతిగారు మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పక పాటించాల్సి నదిగా కోరారు. రాజ్యాంగం గురించి శ్రీ రవీంద్రారెడ్డిగారు చెప్పారు. ఈ రోజు ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎక్సలెన్స్ వచ్చింది. దీనిని మనం రన్ చేసుకొంటున్నాము. దీనిని సిక్ చేసి అందర్నీ పంపించి వేసి 50 నుండి వంద కోట్ల రూపాయలు మనమే ఖర్చు చేసి రన్ చేసుకోవడమా? వేరే ఇంజనీరింగ్ కాలేజీల్లా తయారు చేసి ఒక ఇంజనీరింగ్ కాలేజీగా పెట్టడమా అన్నది సమస్య. ఈ రోజు రాష్ట్రంలోని పిల్లలందరూ వారి వారి భవిష్యత్తు గురించి ఆలోచించుకొనే పరిస్థితికి వచ్చారు. 2,500 మంది ఎస్.సి. పిల్లలకు ఒక సంవత్సరం కంప్యూటర్ ట్రయినింగ్ నిమిత్తం ఆరున్నరకోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వారంతా ఎంతో ఆనందముగా ఉన్నారు. ఈ ఇన్స్టిట్యూషన్ నిర్వహించే పరీక్షలో ఎవరైతే మెరిటోరియస్‌గా వస్తారో వారికి కావాలంటే ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇచ్చి, వారు ఎంత ఫీజైతే కట్టాల్సి ఉంటుందో ఆ మొత్తం ఫీజులు ప్రభుత్వం కట్టడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. నేడు రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ వారు గతంలో

లాయర్స్ జి.పి. ఎ.పి.పి.ల నియామకాల్లో మెరిట్ లేదని, రిజర్వేషన్స్ వద్దని చెప్పారు. ఇదే శాసనసభలో వారు చెప్పారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్రంలో వస్తుంటే ఈ విధంగా వారు మాట్లాడడం సబబుగా లేదు. దయచేసి అందరూ ఆలోచించండి. రాష్ట్రంలో ఉండే పిల్లల ఆవేదన అర్థం చేసుకోండి. విద్యార్థుల ఆవేదన అర్థం చేసుకోండి. వీరికి ఉద్యోగాలు వస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్నాలజీని నేర్చుకోడానికి అందరూ ఉత్సాహంతో ఉన్నారు. దీని నిమిత్తం ఒక సొసైటీని నో లాస్ నో ప్రాఫిట్ బేసెస్‌లో పెట్టడం జరిగిందే తప్ప మరొకటి కాదు. నేడు దీనిని రాజకీయం చేసి, ఆంధ్రరాష్ట్రంలోకి .ఎవర్నీ రానీయకుండా చేయాలనీ, ఏ టెక్నాలజీని రానీయకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో వారు వ్యర్థ ప్రయత్నాలు చేస్తున్నారు. భగవంతుడు ఎంత శక్తిని ఇస్తే అంత శక్తితో పోరాడి ఇంకా ఇటువంటి వాటిని తెప్పించడానికి ప్రయత్నం చేస్తాను. పోరాటం చేస్తాను. ఈ విషయమై రాష్ట్ర మొత్తం పైన డిబేట్ చేయడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నానని తెలియ జేస్తున్నాను. మేము ఏ తప్పు చేయలేదు. మంచి చేశాము. మంచిని ప్రమోట్ చేశాము. దీనిని అభినందించే పరిస్థితిలో మీరు లేకపోతే నేనింకేమీ చెప్పలేను.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, ఇక్కడ ఉన్న ఫ్లోర్ లీడర్స్ అంతా రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయమై ఆవేదనను వ్యక్తం చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరంగా ఉంది. ప్రభుత్వ భూమిలో బిల్డింగ్ కట్టి ప్రభుత్వం ఇచ్చింది. ఈ రాష్ట్ర ప్రజలకు ఆ సంస్థ ఉపయోగపడకపోతే ఎట్లా? ఈ సంస్థ ద్వారా ముఖ్యమంత్రి కొడుకో, బిల్‌గేట్స్ కొడుకో, బిల్ క్లింటన్ కొడుకో చదువుకొంటే ఎవరికి లాభం? వారు ఇక్కడకి వచ్చి చదువుకొంటే భూమి, బిల్డింగ్స్ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఏది చేసిన అట్టడు వర్గాల పిల్లలు పైకి రావడానికి చేయాలి. వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, సామాజిక అసమానతలు తొలగించడానికి ప్రభుత్వం ముందుకు రావాలే తప్ప ఏ చంద్రబాబునాయుడు కోసమో, ధనవంతుల పిల్లల కోసమో ఈ ఇన్‌స్టిట్యూషన్ వచ్చే పరిస్థితి సరైనది కాదు. దయచేసి ఈ సంస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాల్సిన అవసరం ఉంది. హరిజన, గిరిజన, బలహీనవర్గాల వారి పిల్లల విషయంలో ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఇప్పటికైనా స్పందించి ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు మైనారిటీలకు రిజర్వేషన్స్ కల్పించాలి.

Mr. Speaker:- The point is very clear. Whether the IIIT is following the rule of reservation or not? Government is very clear. Presently they are not following the rule of reservation. But your demand is that it should be followed.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, సమాజంలో ఉండే వెనుకబడిన వర్గాల ప్రజానీకం యొక్క హక్కులను రక్షించడానికి గాను భారత రాజ్యాంగం వ్రాసుకొన్నాము. నేడు ఒక హై ఎక్సలెన్స్ ఇన్‌స్టిట్యూషన్ ఏర్పాటు చేసుకొంటున్నపుడు అందు బలహీనవర్గాల ప్రయోజనాలు కాపాడే విషయంలో ప్రభుత్వం జాగ్రత్తతీసుకోవడంలో విఫలమైనదని

మా ఆరోపణ. వారు ఇన్‌స్టిట్యూషన్ ఏర్పాటు చేసేప్పుడే ఒక కండీషన్ పెట్టారు. ఇది భారత దేశంలోనే మొట్టమొదటగా ఏర్పడుతున్నటువంటిది. ప్రభుత్వం రిజర్వేషన్ విషయమై ఆ రోజే మాట్లాడి ఉంటే బాగుండేది. రిజర్వేషన్స్ కల్పిస్తేనే భూమి, బిల్డింగ్ ఇస్తామని చెప్పి ఉంటే బాగుండేది. ఈ సంస్థ వల్ల ఆంధ్రరాష్ట్రానికి ప్రయోజనం లేదని చాలామంది మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలందరితో చర్చకు సిద్ధమని అంటున్నారు. మీరెంత ఆవేదన చెందుతున్నారో మేము అంతే ఆవేదన చెందుతున్నాము. కానీ ఈ రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ ఉన్నాయని అడుగుతున్నాను. మీరు పెట్టిన ఇన్‌స్టిట్యూషన్ మీ చేతుల్లో నడిచేది కాదు. ఇంటర్నేషనల్, మల్టీ నేషనల్ కంపెనీలు వచ్చి వారి యాజమాన్యంతో నడుపబడుతాయి. దీంట్లో ప్రవేశానికి కాంపటీటివ్ ఎగ్జామినేషన్ ఆల్ ఇండియా లెవల్లో పెడతారు. దీంట్లో సెలక్టు అయిన వారికే సీటు ఇస్తారు. మరి ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలని మీరు ఎక్కడ కాపాడుతున్నారు? ఇందు ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలు ఇమిడి లేవు. ఆంధ్రరాష్ట్ర ప్రజలకు అవకాశం ఇస్తే తప్ప ప్రయోజనం ఒనగూరదు. ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి రిజర్వేషన్ పెట్టండి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెడితే సపోర్టు చేయడానికి మాకభ్యంతరం లేదు. మీరేదో ఒక మంచి పనిచేస్తుంటే మేము అడ్డుపడు తున్నట్లుగా మమ్మల్ని చిత్రీకరించే పద్ధతి మంచిది కాదు. ఈ రాష్ట్ర మొత్తాన్ని త్యాగం చేసిన చరిత్ర మాకు ఉంది. ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతూ, ప్రత్యేకించి వెనుకబడిన వర్గాలకు సంబంధించిన అంశాల రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోంది. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెపుతున్నాను.

కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. బి.సి. మరియు మైనారిటీల కోసం, మహిళల కోసం రూల్ ఆఫ్ రిజర్వేషన్ యింప్లిమెంట్ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంది. అందువల్లనే, బి.సి.ఎ. ఎం.సి.ఎ. ఎం.ఎస్.సి. (కంప్యూటర్స్) తదితర కోర్సుల్లో యూనివర్సిటీల్లో మరియు క్రొత్తగా పెట్టిన ఇంజనీరింగ్ కాలేజీల్లో రిజర్వేషన్స్ పెట్టి అవి సక్రమంగా యింప్లిమెంట్ అయ్యే విధంగా చూడాలని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

10.40 ఉ. ఆ విధంగా జరుగుతున్నది కూడా. ముఖ్యమంత్రిగారు ఏ పరిస్థితుల్లో ఇక్కడ రిజర్వేషన్స్ యివ్వలేకపోయామన్నది స్పష్టంగా చెప్పారు. 50 మందిలో 42 మంది ఆంధ్రరాష్ట్రం వారే అలాగే ఈ 42 మందిలో కూడా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు మైనారిటీలు, మహిళలు వుండవచ్చు. అయితే ఇందులో వున్నటువంటి ఈ ఎస్.సి., ఎస్.టి. బి.సి. మైనారిటీ లేక మహిళలు అందరికీ కూడా స్కాలర్‌షిప్ యిస్తున్నాము. ఇంకా ఇతర సౌకర్యాలను కలుగజేయడం జరుగుతుంది. ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారు తెలియజేశారు. అధ్యక్షా, ఈ కాంగ్రెసు పార్టీకి నైతికంగా రిజర్వేషన్స్‌ను గూర్చి మాట్లాడే హక్కు లేదని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే 1989-94లో వాళ్ళు అధికారంలో వున్నపుడు, ఈ జనార్ధన్‌రెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, లక్ష్మీనారాయణగారు అంతా కూడా మంత్రులుగా వున్నారు. అప్పుడు వారంతా ఆనాడు మినిస్టర్స్‌గా వున్నపుడు లా మినిస్టరుగారు... పేరు చెప్పవలసిన అవసరం లేదు. అందరికీ తెలుసు. వారికి తెలుసు, మీకు తెలుసు. వి.పి.లు, డి.పి.లు ఎ.పి.పిల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషను

ఇవ్వవలసిన అవసరం లేదనీ మెరిట్ ప్రకారమే యిస్తామని చెప్పారు. అలాంటి వారు నేడు నైతికంగా ఈ విషయాన్ని గూర్చి మాట్లాడేటువంటి హక్కు లేరని నేను తమ ద్వారా తెలియ జేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, టాపిక్ డైవర్ట్ అవుతోంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పెట్టింది కాంగ్రెసు హయాంలోని అని వారిని గుర్తించమనండి.

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, ఇంకా పెద్దలు అందరూ వున్నారు. ఆ విషయాన్ని గూర్చి వారినే అడగండి? అవునా కాదాన్నది చెప్పమనండి. అప్పుడు వున్న మినిస్టరుగారు నిర్బంధంగా రిజర్వేషన్ ఇవ్వమని చెప్పిన మాట వాస్తవమా కాదా చెప్ప మనండి?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ముఖ్యమంత్రిగారు వారు చెప్పిన దానిని, ప్రభుత్వం నిర్ణ యించినదానిని సమర్థించుకోవడానికిగాను మా అబ్బాయిని గూర్చి ఇక్కడ ప్రస్తావించారు. నేను ఒక మాట మనవిచేస్తున్నాను. ఈ ఇన్ఫర్మేషను టెక్నాలజీ ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకురావడం మంచిదే. అయితే ప్రపంచంలోనే ఇంతకంటే మంచిది ఏదీలేదనీ, ఆంధ్ర రాష్ట్రానికి ఇది చాలా మంచిచేస్తుందనీ ప్రొజెక్టు చేయాలని చెపుతూ, ఒక తడి గుడ్డ తెచ్చి కాంగ్రెసు పార్టీ మీద వేయాలనుకోవడమే మంచిదికాదని నా మనవి.

వారికి ఒకటి క్లారిఫై చేయవలసి వుంది. ఇన్ఫర్మేషను టెక్నాలజీ కావాలని, మనం 21వ శతాబ్దంలోకి దీని ద్వారా పోవాలని మొదట చెప్పింది, మొదట దీనిని ప్రవేశపెట్టింది శ్రీ రాజీవ్ గాంధీగారు అన్న విషయాన్ని మరచిపోతే ఎలా చెప్పండి?

(అంతరాయం)

ఒక విషయమండీ, రన్నింగ్ కామెంటరీలు ఎందుకు?

(అంతరాయం)

ఒక్క విషయం. 1993 సెప్టెంబరు 5వ తారీఖున మా అబ్బాయి అమెరికా వెళ్లాడు. మా అబ్బాయి మెరిటోరియస్ స్టూడెంట్. అన్ని క్లాసులలోనూ ఫస్ట్. ఎం.టెక్‌లోనూ, యూనివర్సిటీలోనూ ఫస్ట్ వచ్చాడు. వాడికి అక్కడ స్కాలర్‌షిప్‌తో 15 యూనివర్సిటీలలో సీట్

వచ్చింది. 1993లో సెప్టెంబరులో కంప్యూటర్‌కోర్స్ నిమిత్తం వెళ్ళాడు. అప్పటికి ఇక్కడి వారికి కంప్యూటర్స్ గురించి తెలియదని నేననుకుంటాను. ఇప్పుడు వారు వెంకటరెడ్డిగారి అబ్బాయి అమెరికాలో చదువుకుంటున్నాడు, జనార్ధన్‌రెడ్డిగారి అమ్మాయిలు చదువు కుంటున్నారు అంటూ చెప్పడం సబబుకాదు. టాపిక్ డైవర్ట్ చేయడం, వ్యతిరేక పద్ధతిలో మాట్లాడుతున్నాం అనే పద్ధతి మంచిది కాదు. మేము ఇన్ఫర్మేషను టెక్నాలజీల గూర్చి వ్యతిరేకం కాదు. 62 ఎకరాల భూమిని దానికి యిచ్చారు. బిజినెస్ స్కూల్ పేరిట 250 ఎకరాల భూమిని ఇచ్చారు. హైటెక్ సిటీ పేరుతో 153 ఎకరాల భూమిని, ఈ రాష్ట్ర సంపదను, రాష్ట్ర ఆస్తులను ప్రయివేటు వారికి యివ్వడం గూర్చి వ్యతిరేకిస్తున్నాము. నా మనవి ఏమిటంటే కోట్లాది రూపాయల విలువ చేసే గవర్నమెంటు ఆస్తుల మీద ఈ ప్రభుత్వానికి కంట్రోలు వుండాలి. ఫిసికల్ కంట్రోల్, అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్ వుండాలి. ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటు శక్తులకు అప్పగించి ఐ.ఐ.ఐ.టి. పేరుతో రాష్ట్రాన్ని కొల్లగొట్టి, రాష్ట్ర ఆస్తులను విదేశీయుల పరం చేయడమూ, పెద్ద పెద్ద వ్యాపారస్థుల పరం చేయడం గూర్చి మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. We are for it and we will support it. But, our only concern is that the state properties should not be distributed to the private people.

(అంతరాయం)

ఎప్పుడయితే ప్రభుత్వ ఆస్తులు, డబ్బులు వారికి యివ్వడం జరుగుతున్నదో అప్పుడు రాజ్యాంగ బద్ధంగా మనకు సంక్రమించిన రిజర్వేషను విధానం కూడా వర్తింపచేసే విధంగా చర్యలు చేపట్టాలని మనవిచేస్తున్నాను. రిజర్వేషన్స్ పెట్టాలన్న ఆలోచన చాలా మంచిది, అందుకు మేము హృదయపూర్వకంగా సహకరిస్తాము. ఈ 3, 4 పాయింట్లకు తగు విధంగా జవాబు చెప్పాలని తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అభిప్రాయంతో మేము అంగీకరిస్తున్నాము. ఆ విధంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పొందాలని కూడా, మన రాష్ట్రాన్ని ఆపంథాలో తీసుకురావడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ ఇన్‌సెంటివ్‌లు యిస్తే గానీ రారని కూడా మాకు తెలుసు. అందుకు కూడా మాకు ఎటువంటి అభ్యంతరంలేదు. కానీ మన ఆంధ్రప్రదేశ్‌లో మన రాష్ట్రానికి చెందిన ఆస్తులను, భవనాలను వారికి యిచ్చినప్పుడు మన గవర్నమెంటు యొక్క కంట్రోలు వారి మీద ఏమి వుందని ప్రశ్నిస్తున్నాను? మనకు కంట్రోలు వుందా? రాష్ట్ర ప్రభుత్వం ఇన్వాల్వ్ అయినట్లయితే ఈ రిజర్వేషన్స్ ద్వారానే మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవలసి వుంటుంది. రిజర్వేషన్స్ యిస్తున్నారా? Any institution can be established in our state, but they must be subject to the constitutional obligations. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి ఇతరులకు సంబంధించి రిజర్వేషన్స్ వున్నాయో లేదో చెప్పమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– లేదని ఆల్‌రెడీ చెప్పారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పెట్టమని కోరుతున్నాను. ప్రభుత్వ సమాధానం వున్నట్లయితే we will react to it.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):– అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం ఓపెన్ స్థలం, భవనం యివ్వడం చేసిందని అన్నారు. ఈ రోజు మెడికల్ కాలేజీ పెట్టాలంటే 200 కోట్ల రూపాయలు కావలసి వస్తున్నది. ఇంజనీరింగ్ కాలేజీ పెట్టాలంటే 50 కోట్ల రూపాయలు అవసరం అవుతున్నది. ప్రయివేటు వారికి మనం ఎటువంటి ప్రభుత్వ ఆస్తులనూ, సదుపాయాలను కల్పించడం లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యివ్వడం లేదు. అయితే ఇప్పుడు ఇక్కడ 60 ఎకరాల ప్రభుత్వ భూమిని, భవనాన్ని యిచ్చాము. కనుక రూల్ ఆఫ్ రిజర్వేషను యివ్వమని అడుగుతున్నాము. ప్రయివేటు వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోగా ఎంసెట్‌లో పాస్ అయిన వారికే సీట్లు యివ్వాలన్న కంట్రోలును మనం పెడుతున్నాము. ప్రయివేటు మెడికల్, ఇంజనీరింగ్, డెంటల్ కాలేజీల వారు వారి సౌకర్యాలను వారే చూసుకోవలసి వుంది. ఇక్కడ మనం వీరికి బిజినెస్ స్కూల్ అంటూ ప్రభుత్వ ఆస్తులను యిస్తున్నాము, రోడ్లను వేయడం, కరెంటు యివ్వడం, వాటర్ యివ్వడం కూడా చేయవలసి వస్తున్నది. ఇన్ని రాయితీలు కల్పించినప్పటికీ ఎస్.సి, ఎస్.టి. మైనారిటీ, మహిళా రిజర్వేషన్స్, బి.సి. రిజర్వేషన్స్ యివ్వమని చెప్పడం దురదృష్టకరం.

మనం ఎథిక్స్ కమిటీ అని పెట్టుకున్నాము. అందరం హుందాగా ప్రవర్తించాలి అనుకున్నాము. ప్రవర్తిస్తున్నాము. మరి మన సభానాయకుడు మాట్లాడుతూ మేము 210 మందిమి, మీరు 30 మంది మీరు ఏమి చేయగలుగుతారు అంటే అర్థం ఏమిటి? ఇక్కడకు మేము కొట్లాటకు వచ్చామా? ముష్టి యుద్ధానికి వచ్చామా, ఆయన ఏమి చేసుకుంటారనడం భావ్యమా? ఇదే ముఖ్యమంత్రిగారు ఒకప్పుడు అపోజిషన్‌లో వున్నపుడు, 5 సంవత్సరాల క్రితం ఏమి చేశారో చూడండి. మీరు 1989 నుంచి 94 వరకు గల రికార్డులను చూడండి. Everybody knows what is what.

(అంతరాయం)

మైకు యివ్వండి. గతంలో ధర్మారావుగారు డెప్యూటీ స్పీకరుగా వున్నపుడు పోడియం వద్దకు వెళ్ళి .... గతంలో ఇదే ముఖ్యమంత్రిగారు డెప్యూటీ స్పీకరు వద్దకు వెళ్ళి మాన్ హేండిలింగ్ చేశారు ....

Mr. Speaker:- Why do you waste the time of the House?

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు:– చంద్రబాబునాయుడుగారు అపోజిషన్‌లో వున్నపుడు అలా ఎందుకు చేశారు?

Mr. Speaker:- Now he is Chief Minister.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు:- ఇది ఎథిక్స్ కమిటీకి నివేదించండి. 1989-
10.50 ఉ. 1994 ఈ 5 సంవత్సరాలు అసెంబ్లీలో ఏ విధంగా జరిగిందో రికార్డ్సు చూడండి. శ్రీ చంద్రబాబునాయుడు అపోజిషన్‌లో ఉన్నపుడు ఏ విధంగా మైకులు విరవారు? ఏ విధంగా స్పీకర్‌పైన ఎలిగేషన్స్ చేశారో రికార్డ్సు చూడండి.

(అంతరాయం)

Mr. Speaker:- Why do you divert the issue? No I am sorry, I don't allow.

(Interruptions)

Then, I have to close the issue. Please co-operate with the Chair.

(Interruptions)

If you want to ask any supplementary. I will permit you. Otherwise, I will not permit you.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ప్రయివేటు వాళ్ళు అస్థిపాస్తులు ఖర్చు పెట్టుకొని మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టుకొంటే ఎంసెట్ ద్వారా ఎడ్మిషన్సు ఇస్తూ రిజర్వేషన్ పెట్టాము. ఐ.ఐ.ఐ.టిలో కాని బిజినెస్ స్కూల్స్ కాని రిజర్వేషన్ ఎందుకు ఉండదు. వారికి ప్రభుత్వ భూమి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డింగ్స్ అంతా ఇస్తున్నాము. ధనవంతులకే ఇస్తారా? రిజర్వేషన్ ఎందుకు కల్పించలేదు. ఎథిక్సు కమిటీ ప్రకారం క్వొశ్చన్ అవర్లో అడిగిన దానికే జవాబు చెప్పాలి. ఇది ఒక పబ్లిక్ మీటింగ్ లాగా ఉపన్యాసం ఇస్తారా?

Mr. Speaker:- Please, don't waste the time of the House. It is already 11.00 a.m.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మా పిల్లల గురించి, వెంకటరెడ్డిగారి, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ కోదండరెడ్డిగారి పిల్లలు కంప్యూటర్ కోర్సులు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. శ్రీ అశోకగజపతిరాజు, శ్రీ విద్యాదరరావు మా యింటికి వచ్చినప్పుడు, మీ అమ్మాయి ఏమి చేస్తుందంటే, కంప్యూటర్ చేస్తుందని చెప్పాను. మొన్న మా అమ్మాయి పెళ్ళికి పెళ్ళి పత్రిక ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారి ఇంటికి నేను, నా భార్య మా కొడుకు కలిసి వెళ్ళడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మా బాబును

నేను ఏమి చేస్తున్నావంటే "నేను కంప్యూటర్ ఇంజనీరు కావాలని" చెప్పడం జరిగింది. ఈయన రాష్ట్ర ముఖ్యమంత్రి కాకముందే మా పిల్లలు కంప్యూటర్ ఇంజనీర్లు అయినారు. ఈయన ఇప్పుడు కంప్యూటర్ల గురించి మాట్లాడుతున్నాడు. రిజర్వేషన్ పెట్టాలంటే 50 కోట్ల రూపాయల దాకా ఖర్చు అవుతుందని ముఖ్యమంత్రి అంటున్నారు. సుమారు 30 కోట్ల రూపాయల విలువైన 62 ఎకరాల భూమిని ఇచ్చాము. తరువాత బిల్డింగులు కట్టారు. వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. కొన్ని వందల రూపాయలు పెట్టుబడి పెట్టి వారికి డ్రికింగ్ వాటర్, టెలిఫోను సదుపాయాలు అన్నీ కల్పించారు. రోడ్లు కూడా వేశారు. రాష్ట్రంలో ఉండేటువంటి విద్యార్థులకు రిజర్వేషన్ లేదు. ముఖ్యమంత్రి రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకొన్నారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జి.వి.లకు రిజర్వేషన్ పెట్టలేదని చెప్పారు. అప్పుడు రిజర్వేషన్ పెట్టకపోతే ఇప్పుడు మీ ప్రభుత్వం పెట్టవచ్చు కదా? రిజర్వేషన్ పెట్టకపోవడం సిగ్గుచేటు కాదా? ముఖ్యమంత్రిగారు మేము 216 మంది ఎంఎల్ఎలం ఉన్నాము మీరు 35 మంది మాత్రమే అంటున్నారు. కౌరవలు వంద మంది ఉన్నా పంచపాండవులు 5 గురు సరిపోతారు. వారందరికి మేము సరిపోతాము. ప్రజలందరూ బయట చూస్తున్నారు. బయపెడితే బయపడే వాళ్ళం కాదు. ఈ ముఖ్యమంత్రి పేద, బలహీనవర్గాలకు, హరిజన, గిరిజనులకు వ్యతిరేకి. టాటా, బిర్లా, అంబానీ వాళ్ళను సపోర్టు చేస్తున్నారు. హైటెక్ సిటి విషయంలో 11 శాతం షేర్లు మనం తీసుకున్నాము. ప్రభుత్వం వారు 35 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎయిర్ పోర్టు నుంచి హైటెక్ సిటీ దాకా రోడ్డు వేశారు. ఫ్రీ డ్రింకింగ్ వాటరు ఇచ్చారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలేదు. ముఖ్యంగా సొంతంగా ఖర్చు పెట్టి మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టినా అందులో 50 శాతం రిజర్వేషన్ వుంది. టాటాలకు, బిర్లాలకు, అంబానీలు పెట్టిన సంస్థలలో రిజర్వేషన్ లేదు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు అందులో బినామీ పార్టనర్‌గా వున్నారని ఈ సందర్భంగా మీ ద్వారా మనవిచేస్తున్నాను. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు కాబట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉండాలి. ఈ ముఖ్యమంత్రి రాజ్యాంగానికి వ్యతిరేకంగా బడుగు బలహీనవర్గాలకు, హరిజన, గిరిజనులకు వ్యతిరేకంగా ఉన్నారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ వి. కేశవ్ (ఉరవకొండ):– అధ్యక్షా, వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీగారు కంప్యూటర్ టెక్నాలజీ ఇంటర్‌డ్యూస్ చేశారని చెప్పారు. రాజీవ్‌గాంధీ పేరు కావాలని చెప్పడం లేదు. జరిగిన నిజాన్ని తెలియజేస్తున్నాను. రాజీవ్‌గాంధీ కంప్యూటర్ పరిజ్ఞానంతో భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకొని వెళ్ళదలచినట్లు చెప్పారు. ఆ సందర్భంలో ఒక పత్రిక సర్వే నిర్వహించింది. ఆ సర్వేలో బహుమతి పొందిన ప్రశ్న "మీరు ఒక్కరే 21 శతాబ్దంలోకి వెళతారా? దేశ ప్రజలందరు 21వ శతాబ్దంలోకి తీసుకొని వెళతారా", ఈ ప్రశ్నకు మొదటి బహుమతి వచ్చింది ఈనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆయన ఒక్కరే కాక రాష్ట్ర ప్రజానీకాన్ని అందరిని కూడా 21వ శతాబ్దంలోకి తీసుకొని వెళ్ళడానికి కృషి చేస్తున్నారు. ఈ నిజం మీకు తెలిసి కూడా అప్రిషియేట్ చేయలేకపోతున్నారు. ఈనాడు విద్యార్థులలో మేదాసంపత్తి పెరిగింది అటువంటి

వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అవసరం లేదు. వాళ్ళ ఆలోచనా తీరులోకాని, అవగాహన శక్తిలోకాని పాత రోజులతో పోల్చుకుంటే చాలా అభివృద్ధి చెందింది. ఇటువంటి పరిస్థితిలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పట్టించుకోవడంలేదు. వారి శక్తిసామర్థ్యాలు నిరూపించు కోడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయాన్ని ప్రక్కన పెడితే రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమం కొరకు వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నది. ఈ రోజు రాష్ట్ర
11.00 ఉ. ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు ఎంతగానో సహాయం చేస్తున్నది. ఈనాడు ఎస్.సి. కార్పొరేషన్ ఒక్కొక్క విద్యార్థికి చదువుకోవడానికి రూ.25,000 ఇస్తున్నది. ఆ డబ్బుతో ఈ ఇన్స్టిట్యూట్‌లో చదివించే అవకాశం ఉన్నదా అని ప్రభుత్వమును అడుగుతున్నాను. ఇంతవరకు రిక్రూట్ అయిన స్టూడెంట్స్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఎంతమంది ఉన్నారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ రోజు చాలామంది మరొక్కసారి మననం చేసుకోవాలి. ప్రపంచంలో అమెరికా తరువాత ఇండియాకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి, ఇండియాలో ఇంగ్లీష్ స్ట్రాంగ్‌గా ఉంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఉండే భాషయైన ఇంగ్లీష్‌ను అమెరికాలో ఉపయోగిస్తున్నారు. దాని తరువాత ఇండియన్స్ ఎక్కువగా ఆ ఇంగ్లీష్ భాషను ఎడాప్ట్ చేసుకుంటున్నారు. రెండవ విషయం ఏమంటే మేథమేటిక్స్‌లో మన గ్రౌండ్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఈ రెండింటివల్ల మనం ముందంజలో ఉన్నాము. ఇంటర్నేషనల్ లెవెల్లో మల్టీ నేషనల్ కంపెనీల్లో పనిచేసే వారిలో 20, 25 శాతం మంది ఇండియన్స్ ఉన్నారు. ఆ ఇండియన్స్‌లో ఎక్కువమంది ఏ రాష్ట్రానికి చెందినవారన్నది ఎనలైజ్ చేస్తే మినిమమ్ 1/3 లేక 25 శాతముకు తగ్గకుండా ఆంధ్రప్రదేశ్ వారున్నారు. ఇంతకు మునుపు మనకు కాలేజెస్ లేకపోయినా వేరేచోటకి పాస్‌పోర్ట్ మీద వెళ్ళి చదువుకుని ఉద్యోగాలు సంపాదించారు. ఇటీవలి కాలంలో మాస్తే అమెరికాలో పనిచేసే వారిలో ఆంధ్రప్రదేశ్‌వారు ఎంతోమంది ఉన్నారు. ఈ రోజు నేను వారి పిల్లల గురించి చెప్పానంటే అది వారిని తప్పు పట్టడానికి కాదు. ఒక ఇల్లిటరేట్ పేరెంట్‌ను గతంలో మీ అబ్బాయిని ఏమి చదివిస్తావని అడిగితే డాక్టర్‌నో, ఇంజనీర్‌నో చేస్తానని ఒకప్పుడు చెప్పేవారు. అదే ఈ రోజు ఏ ఇల్లిటరేట్ పేరెంట్‌ను అడిగినా కంప్యూటర్ ఇంజనీర్‌ను చేయాలని అనుకుంటున్నా నని చెబుతున్నారు. ఆ కోర్సులు వివరాలు వారికి తెలియకపోయినా కంప్యూటర్స్ చేస్తే వాళ్ళబ్బాయి జీవితంలో పైకి పోతాడని వారు చెప్పే పరిస్థితులు వచ్చాయి. ప్రభుత్వమే ఇవన్నీ నిర్వహించాలంటే కుదరదు. అందుకనే ప్రైవేట్ సెక్టార్‌లో ఇంజనీరింగ్, బి.సి.ఎ., ఎమ్.సి.ఎ. మొదలైన కోర్సుల పెట్టి, అక్కడ రిజర్వేషన్ కూడా కల్పించి, ఆ విధంగా ముందుకు పోతున్నాము. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశాన్ని 21వ శతాబ్దంలోకి విజయవంతంగా తీసుకుపోవాలని అనుకునేవాడని చెప్పి నేను మాత్రం కోటీశ్వరులకు మాత్రమే విద్య అందిస్తున్నానని మాట్లాడే పరిస్థితిలోకి వస్తుంటే, ఏ విధమైన దంద్వ వైఖరి మీరు ఈ విషయంలో అవలంభిస్తున్నారో అర్థమవుతుంది. ప్రపంచంలో ఈ రోజు ఎక్స్‌ప్లాయిటేషన్ ఎట్లా ఉందంటే ఇన్ఫర్మేషన్ తెలిసినవాడు తెలియనివాడిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాడు. ప్రైస్ రైజ్ కంట్రోల్ చేసినప్పుడు మానిటర్ చేస్తే శ్రీకాకుళంలో కేజి రూ. 35/–గా మిరపకాయల ధర ఉండగా వాటి ధరే జగిత్యాలలో

కేజి రూ. 65/-గా ఉన్నది. అక్కడి ఇన్ఫర్మేషన్ ఇక్కడ తెలిస్తే ఇటువంటి పరిస్థితులు తలెత్తవు. ఈ రోజు హైదరాబాద్‌లో కూడా ఎవరివద్ద ఇన్ఫర్మేషన్ ఉంటే వారు మిగిలిన వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. నేను ఆలోచించిందేమంటే మనకే కాకుండా సామన్య ప్రజానీకానికి కూడా ఈ ఇన్ఫర్మేషన్ అందుబాటులోకి తీసుకురావాలని. ఈ రోజు 2,500 మంది ఎస్.సి. విద్యార్థులకు రూ. 6.50 కోట్లు ఖర్చు పెట్టి స్పెషల్ ట్రైనింగ్ ఇప్పించటం ద్వారా వారందరికీ ఉద్యోగాలు కల్పించటానికి చూస్తున్నాము. కార్డ్ ప్రాజెక్టును కూడా మనందరం ఒక ఎగ్జాంపుల్‌గా తీసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఈ కార్డ్ ప్రాజెక్ట్ ప్రవేశపెట్టడంవల్ల సుమారు 8 రోజులు తీసుకునే పని గంట, అరగంటలో అయిపోతున్నది. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ మొదలైన పనులన్నీ కూడా త్వరగా కంప్లీట్ అవుతున్నాయి. ఈ రోజు ఆ విధంగా ఈ టెక్నాలజీని కామన్ మేన్ వద్దకు తీసుకుపోవాలని ఆలోచిస్తున్నాను. కొద్దిమందే ఉండే ఎప్లుయెంట్ సొసైటీకి, రాజకీయ నాయకులకు, కోటీశ్వరులకు కాకుండా సామాన్య ప్రజానీకానికి ఈ టెక్నాలజీ చేర్చడం ద్వారా వారిని లాభపరచాలని ఆలోచిస్తున్నాను. పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడుతూ ఎన్నో ఇన్‌స్టిట్యూట్స్‌కు ల్యాండ్ ఇచ్చారన్నారు. మేము ఎంత కంట్రోల్ చేసింది ఆలోచించాలి. నేను వారిని అడిగినప్పుడు రిజర్వేషన్ పెట్టేట్లయితే తాము రామని అన్నారు. ఈ ఒక్క ఇన్‌స్టిట్యూట్‌వల్ల ప్రపంచంలోని డెవలప్‌మెంట్స్ అన్నీ వస్తాయని, అటువంటి టెక్నాలజీ మనకు కావాలని, అన్నికాలేజీస్‌కు మరియు అందరు పిల్లలకు లాభం కలుగుతుందని, ప్రపంచంలో వస్తున్న డెవలప్‌మెంట్స్ మనం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో నేను ఆ కండిషన్‌కు ఒప్పుకున్నాను. కొంతమంది మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. నాకు ఆ విషయంలో చాలా బాధ వేస్తుంది. నేను అపోజిషన్ పార్టీలో ఉన్నపుడు ఒక విధంగా, ఇప్పుడు ఒక విధంగా ప్రవర్తించడంలేదు, నేను ఎప్పుడూ మైక్స్ విరగొట్టలేదు. నా ఆర్గుమెంట్స్ గట్టిగా చెబుతానుగాని ఎప్పుడూ ముఖ్యమంత్రి మాట్లాడుతున్నపుడు అగౌరవంగా మాట్లాడలేదు. అవన్నీ మీరు అర్థం చేసుకోవాలి. అప్పుడు మీరే చేశారు. ఇప్పుడు మీరే చేస్తున్నారు, అర్థం చేసుకోండి.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- అధ్యక్షా ...

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు:- అధ్యక్షా ......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎక్స్‌క్లూజివ్‌గా ఎస్.సి.ల కోసం 5 బి.సి.ఎ. కాలేజెస్ వరంగల్, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతి, విజయవాడలలో పెట్టాము. 25 రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కూడా కంప్యూటర్ కోర్సులు పెట్టాము. తెలుగుదేశం పార్టీ వీకర్ సెక్షన్స్‌ను పట్టించుకోవటంలేదని ఈ రోజు అంటున్నారు. ఈనాడు రాష్ట్రంలో వీకర్ సెక్షన్స్ కొరకు మేము చేపడుతున్న వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ మొత్తం నేను చెప్పాను. భారత దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఉన్నాయి. నాకంటే ఎక్కువగా వారు ప్రోగ్రామ్స్ చేపడుతున్నారని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే. సోనియాగాంధీగారిని కూడా కోరాను. ఒక డిబేట్ పెట్టి నేషనల్‌వైడ్‌గా నాకంటే ఎక్కువ ప్రోగ్రామ్స్ ఎవరు పెడుతున్నారో తెలుసు కుందామన్నాను, అడ్రస్ లేదు. ఎవరు వీకర్ సెక్షన్స్‌కు వ్యతిరేకమో అందరికీ తెలుసు. మీరు పాలించే రాష్ట్రాలు కూడా ఉన్నాయి. అక్కడ ఆంధ్రప్రదేశ్ కంటే ఒక్క ప్రోగ్రామ్ ఎక్కువగా ఉందంటే నేను దేనికైనా సిద్ధంగా ఉన్నానని మనవిచేసుకుంటున్నాను. ఈ ఇనిస్టిట్యూట్స్ పెట్టింది ప్రపంచంలో ఉండే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆంధ్ర రాష్ట్రానికి రావాలని, ఆంధ్రరాష్ట్రంలోని పిల్లలందరూ బాగుపడాలని, విద్యార్థులందరికీ ఉపయోగ పడాలని. అటువంటి సదుద్దేశ్యంతో ఈ ఇనిస్టిట్యూషన్స్ పెట్టాము. వీటిలో ఏ మాత్రం తప్పు జరగలేదు. ఇప్పుడు అయినా రిజర్వేషన్స్ కావాలంటే ఎవరూ ముందుకు రారు. ఇండస్ట్రీస్ కొసం రాష్ట్రాలు, రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఇండస్ట్రీస్ కోసం భూమి ఇస్తున్నాము, 50 శాతం లేక 75 శాతం కూడా సబ్సిడీలు ఇస్తున్నాము. ఇప్పుడు ఇన్‌సెంటివ్స్ 132 శాతమైనా ఇచ్చి ఇండస్ట్రీస్ తెప్పించుకోవటానికి చూస్తున్నాము, ఆ విధంగా ముందుకు పోతున్నాము. మంచి పర్పస్ కొరకు ఇటువంటి డెసిషన్ తీసుకుంటే దీనిని కూడా వక్రీకరించే పరిస్థితి ఉంది. రాష్ట్రంలో విద్యార్థులు, ప్రజానీకం ఉన్నారు, వారే నిర్ణయించుకుంటారు. మేము దేనికైనా సిద్ధంగా ఉన్నామని మనవిచేసుకుంటూ మీ వద్ద నుండి శెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– రాష్ట్ర ముఖ్యమంత్రిగారు సోనియాగాంధీ గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– తప్పుగా ఏమీ అనలేదు.

11.10 ఉ. (అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సోనియాగాంధి గురించి అన్నారు....

మిస్టర్ స్పీకర్:– తప్పుగా ఆమె గురించి ఏమీ అనలేదు ...

క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్ ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ముఖ్యమంత్రిగారి జిల్లా అయిన చిత్తూరులోని తిరుపతిలో పెద్ద ఎత్తున జరిగిన బహిరంగసభలో సోనియాగాంధిగారు పాల్గొన్నారు. 10 లక్షల మంది జనాభా వచ్చారు. సోనియాగాంధిగారు మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు సోనియా గాంధిగారితో డిబేట్ అని అంటున్నారు. తమ ద్వారా వారికి తెలియచేసేది ఏమిటంటే, చంద్ర బాబునాయుడుగారు మొట్టమొదటి ముఖ్యమంత్రి కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడక ముందు, తరువాత కూడా ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. వేరే రాష్ట్రం వరకూ ఎందుకు. సోనియాగాంధిగారి వరకూ ఎందుకు. ఈ ముఖ్యమంత్రిగారికి దమ్ముంటే మేము ఈ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు ఈ రాష్ట్ర ప్రజల కోసం ఏమి చేశామో, బలహీన, వెనుకబడిన వర్గాలకు ఏమి చేశామో దాని గురించి డిబేట్ పెట్టుకుందామని చెప్పండి, చేతనయితే రమ్మనమనండి. మాతో పెట్టుకున్న తరువాత వారికి దమ్ము ఉంటే సోనియా గాంధీగారి వద్దకు వెళ్ళమనండి. మేము సిద్ధంగా ఉన్నాము.

(అంతరాయం)

రూ.600 కోట్లు ఖర్చు పెట్టి హరిజనుల గురించి కంప్యూటర్స్ ఏర్పాటు చేశామని అంటున్నారు. కోట్లాది రూపాయల విలువయిన భూమి, బిల్డింగ్స్ ఇచ్చి, రూ. 50 కోట్లు ప్రభుత్వం తరఫున ఖర్చు పెడుతూ ఉంటే, 50 శాతం రిజర్వేషన్ వస్తుందని నేను అనలేదని ఈ ముఖ్యమంత్రి చెబితే, అది వారి అసమర్థత అనే తెలుస్తుంది. బలహీనవర్గాలమీద వారికి ప్రేమ ఎంత ఉందో తెలుస్తుంది. అందరి మధ్య వారు చిచ్చు పెట్టారు. మాల, మాదిగ మధ్య చిచ్చు పెట్టారు. కార్మికుల మధ్య తగాదాలు పెట్టారు. గిరిజనులకు, గిరిజనేతరులకు తగాదాలు పెట్టారు అయన ఎన్నో మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్ ...

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, దమ్ము, ధైర్యం ఉందా అని ఎవరు మాట్లాడతారు?

(అంతరాయం)

ఒక కాంగ్రెస్ పార్టీ లీడర్‌గా మర్యాదగా మాట్లాడాలని మేము అంతా కోరుతున్నాము కాని దమ్ము, ధైర్యం ఉందా అని బజారు రౌడీలాగా మాట్లాడడం ఎంతవరకూ సమంజసం? బజారు రౌడీ అలా మాట్లాడతారు. ఒక కాంగ్రెస్ పార్టీ లీడర్ అలా మాట్లాడడం పార్టీకే సిగ్గుచేటు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కోట్లాది రూపాయల భూమి ఇచ్చారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బిల్డింగ్ ఇచ్చారు. ఎల్ అండ్ టి. టాటా, బిర్లా వారి పిల్లల గురించి భూములను అప్పజెప్పి రాష్ట్రంలో ఉండే విద్యార్థులకు, విద్యావంతులయిన యువకులకు రిజర్వేషన్ లేకుండా చేశారు. మొత్తం రాష్ట్రంలో ఉండే విద్యార్థులకు రిజర్వేషన్ లేదు. అంతేకాకుండా కులం విషయంలో రాజ్యాంగపరంగా అన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌కి రిజర్వేషన్ ఉంది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని ధిక్కరించారని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెట్టలేదు. అలా పెట్టనందుకు ప్రొటెస్ట్‌గా వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

**Sri P. Ashok Gajapathi Raju:-** I want to make a submission.

**Sri Puvvada Nageswara Rao:-** It is our prerogative. I am not yielding. ఇన్‌స్టిట్యూషన్స్ రావడానికి మేము అనుకూలమే.

**Sri P. Ashok Gajapathi Raju:-** I just want to make a submission.

**Mr. Speaker:-** Let them protest. They want to protest.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- వారి సబ్మిషన్ మాకు అర్థం అయింది. సఫిషియంట్‌గా అర్థం చేసుకున్నాము. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ట్రిపుల్ ఐటి రావడం, ఇష్టమా, లేకపోతే మీ ఇష్టం అని అన్నారు. మాకు ఇష్టమే. అటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ రావాలనే మేము కోరుతున్నాము. రాజ్యాంగబద్ధంగా రావాలని కోరుతున్నాము. కొన్ని ప్రిన్సిపుల్స్ ఇచ్చాము. మాకు పొలిటికల్ ఐడియా ఉంది. మన ప్రభుత్వం కొన్ని వనరులను క్రియేట్ చేసి ఇన్సెంటివ్స్ ఇచ్చారు. అయితే మన ప్రభుత్వ కంట్రోల్ లేకుండా రాజ్యాంగపరంగా ఉన్న రిజర్వేషన్‌ని ఇవ్వను అనే పరిస్థితి ఉంటే దానిని మేము బలపరచలేము. రాజ్యాంగబద్ధంగా రావాలని కోరుతున్నాము. ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్స్‌లేని ఇన్‌స్టిట్యూషన్స్ అవసరం లేదు. రాజ్యాంగబద్ధంగా వారికి రావలసిన రిజర్వేషన్స్ కలిగిన ఇన్‌స్టిట్యూషన్స్ తెప్పించమనండి. మేము సపోర్ట్ చేస్తాము. ముఖ్యమంత్రిగారు బాగా క్యాటగారికల్‌గా చెప్పారు. ఇందులో రిజర్వేషన్ పాటించడం సాధ్యం కాదని వారన్నారు. ఇందుకు ప్రొటెస్ట్ చేస్తూ మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

Sri P. Ashok Gajapathi Raju:- My submission to the Chair is that we are in the Assembly. Certain Members are using such language and if I use the same language, I know, my wife and children will not allow me to step into the house. Such language is not only derogatory to our institution but it also focusses all in an extremely bad line. My submission to the Chair is that a direction be given that such language should not be used and if they are incapable of using human and decent language, they may be asked to just keep quiet. Please consider this.

Mr. Speaker:- Are you storing such language in the computers?

Sri P. Ashok Gajapathi Raju:- What can we do Sir? We are captive audience. There is no listening Member and talking Member as such. We are all Members of this House.

Mr. Speaker:- You are captive audience and I am captive Speaker.

శ్రీ పాటూరు రామయ్య:- ఈ ఐ.ఐ.ఐ.టి గురించి చాలా చర్చ జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. కాన్సెప్ట్ గురించి చెప్పారు. వారి కాన్సెప్ట్ వారిది, ఇతరుల కాన్సెప్ట్ ఇతరులది. ఏదయినా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఎవరూ వ్యతిరేకించరు. ఉండవలసినదే, రావలసినదే. మనకు ఒక రాజ్యాంగం ఉంది. దాని పరిధిలో ఉన్నాము. మన ప్రయోజనాలు ఆ రాజ్యాంగ పరిధిలో ఉండాలి. ఇక్కడ చూసినట్లయితే, వారు అంగీకరించిన పద్ధతి చూస్తే ఒక బెదిరింపుగా కనిపిస్తుంది. అంగీకరించండి లేకపోతే వదులుకోండి అనే పద్ధతిలో ఉంది. ఎలా అనుకున్నారో తెలియదు. రాష్ట్ర ప్రయోజనాలు ఇందులో లేవు. ఎందుకు అంటున్నామంటే, రాష్ట్రానికి రిజర్వేషన్ లేదు. రెండవది ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ లేదు. ఇలా అయితే ఎందుకోసం, ఎవరి కోసం పెట్టారు? కలవారి పిల్లల కోసం పెట్టారనుకోవాలా? దేశ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని కలవారికోసం అమ్మితే ఎలా? నూటికి 80 మంది సామాన్య ప్రజలు వారి పిల్లల ప్రయోజనాలను కాపాడడం లేదు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. ఎన్నో సందర్భాలలో టెక్నాలజీ గురించి చెబుతూ వస్తున్నారు. కాని ఇలా తాకట్టు పెట్టే పరిస్థితి వద్దు. బాగా చేయమనండి, కాని మన రాష్ట్ర ప్రయోజనాలను ఇతరులకు తాకట్టు పెట్టే పరిస్థితి వీలు లేదు. ఆ తాకట్టు పెట్టేదానికి మేము వ్యతిరేకం. ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ లేదు, మన రాష్ట్రానికి రిజర్వేషన్ లేదు. అది ఒప్పుకోండి, లేకపోతే లేదనే పద్ధతికి పూర్తిగా నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(యం) పార్టీ గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

11.20 ఉ. శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సార్, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది కేవలం బలహీనవర్గాల రక్షణ కోసమే. పార్టీ వచ్చిన తర్వాత ఎంతోమంది క్రిందిస్థాయి వారిని రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి చేయడం జరిగింది. అయితే ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌కు కీర్తిప్రతిష్టలు పెంపొందించే ఐ.ఐ.ఐ.టి.లో రిజర్వేషన్స్‌కు సంబంధించి నిక్కచ్చిగా సమాధానం చెప్పడం లేదు. ఈ విషయం గురించి కనీసం ఆలోచిస్తామని కూడా చెప్పడం లేదు, హామీ యివ్వడం లేదు. దానికి మా పార్టీ తరఫున నిరసన తెలియచేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు చాలా దురదృష్టకరం. ఎందుకంటే యిది రాష్ట్రానికి సంబంధించిన విషయం, దీనిపై చాలా డిబేటు జరిగింది. ఉదాహరణకు బిజినెస్ స్కూల్ ఉంది, బిజినెస్ స్కూల్‌ను ఎవరు పెట్టారంటే, కొన్ని కంపెనీలు కలిసి వాళ్ళ ఛారిటీల నుంచి 200 నుంచి 250 కోట్ల రూపాయలకు యిక్కడ యిన్వెస్ట్ చేస్తున్నారు ప్రపంచంలోనే పెద్ద యూనివర్సిటీలైన, బెస్ట్ యూనివర్సిటీలైన వార్టన్ మరియు కె.కె. కలాష్ వంటి వాటితో అఫిలియేషన్ పెట్టుకొని బెస్ట్ మేనేజర్స్‌ను తయారుచేయాలనే ఉద్దేశ్యంతో ఆ స్కూలును పెట్టారు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఛండీఘర్ తదితర రాష్ట్రాలలో ఆయా ముఖ్యమంత్రులు మేము ల్యాండ్ యిస్తామంటే మేము ల్యాండ్ యిస్తామని అన్నప్పటికీ, కండిషన్స్ చెప్పిన తర్వాత అంతా తిరిగి వారు హైదరాబాదులో బిజినెస్ స్కూలును పెట్టడానికి డెసిషన్ తీసుకున్నారు. మహారాష్ట్రలో యిదే కాంగ్రెస్‌పార్టీ. బి.జె.పి.కి చెందిన ముఖ్యమంత్రిని, ఈ ముఖ్యమంత్రి చేతకానివాడు, మాకు బిజినెస్ స్కూలు రాలేదని తిడుతున్నారు, అదేవిధంగా కర్నాటకలో కూడా జనతాదళ్‌కు చెందిన ముఖ్య మంత్రిని, ఈ ముఖ్యమంత్రి చేతకానివాడు, యిక్కడికి బిజినెస్ స్కూలు రాలేదని కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఆ రాష్ట్ర ప్రజలు తిడుతున్నారు. తమిళనాడులో కూడా ఆ రాష్ట్ర ప్రజలు వారికి బిజినెస్ స్కూలు రానందుకు తిడుతున్నారు. అక్కడ బిజినెస్ స్కూలు రానందుకు తిడుతుంటే, యిక్కడ మాత్రం వచ్చినందుకు నన్ను వీరు తిట్టే పరిస్థితి ఉంది. ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. అదే వీళ్ళ నీతి, రీతి అనుకుంటున్నాను. ఈ రోజు అన్ని స్కూల్స్‌కు ల్యాండ్ యివ్వడం లేదు. ఇక్కడ మెడికల్, యింజనీరింగ్ కాలేజీలను పెడుతున్నాం, ఈ రోజు ప్రపంచంలోనే బెస్ట్ యిన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేయాలనే ఈ ఐ.ఐ.ఐ.టి.ను పెడుతున్నాం. మన పిల్లలు చదువుకోవడానికి మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీలతోబాటు కొన్ని కాలేజీల్లో ఎం.సి.ఎ. కోర్సులను కూడా పెట్టాం. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు గత 40 ఏళ్ళ నుంచి పనికిరాని స్కూల్స్‌కు నడిబొడ్డులో ల్యాండ్ యిచ్చారు, వేల ఎకరాలను ధారాదత్తం చేశారు, యింకా గతంలో ఏమి చేశారో తెలియదు కాని మేము ఒక మంచి ఆశయం కోసం, యిన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ల్యాండ్ యిస్తే కామెంట్ చేస్తున్నారు.

ఇకపోతే కమ్యూనిస్టుపార్టీ వాళ్ళు మాట్లాడుతున్నారు, వారి సిద్ధాంతాలు వారికి ఉన్నాయి, అయినా ఇంకా ముందుకు పోవలసిన అవసరం వున్నది. కొన్ని వేల మందికి

ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు జనరేట్ అవుతున్నాయి. ఈ విధంగా చేస్తున్నప్పటికీ సహకరించని పరిస్థితి ఉన్నందుకు బాధపడుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో ఉండే విద్యార్థుల గురించి ఆలోచించినపుడు, విదేశాల్లో ఉండే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థల్లో 50 మందికి 42 మంది ఆంధ్రప్రదేశ్ వాళ్ళే ఉన్నారు. రాబోవు రోజుల్లో మన రాష్ట్రానికి మాక్సిమమ్ బెనిఫిట్ కలుగుతుంది. లేనిపోని అడ్డంకులు పెడితే నష్టపోతాం, మంచి హృదయంతో అర్థం చేసుకోవాలి, ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని కూడా కోరుకొంటున్నాను, మంచి పనులు చేస్తుంటే వక్రీకరించి మాట్లాడు తున్నందుకు బాధపడుతున్నాను. ఇలాంటి ఒకటి, రెండు యిన్ఫర్మేషన్ టెక్నాలజీ యినిస్టూట్‌లు మన రాష్ట్రానికి రావాలని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker:- Quetion Hour is over.

## ప్రకటనలు:

### (1) అధ్యక్షుల పేర్ల పట్టిక గురించి

Mr. Speaker:- I am to announce to the House that I have nominated the following members to be on the Panel of Chairmen for the 16th Session:

Sri G. Butchaiah Chowdary,
Sri K. Jayaram,
Sri Karanam Ramachandra Rao,
Sri Basheeruddin Babu Khan,
Sri D.S. Redya Naik and
Sri D. Rajagopal

### 2. శ్రీ నందమూరి హరికృష్ణ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా గురించి

Mr. Speaker:- I am to announce to the House that Sri Nandamuri Harikrishna, member electedd from 164-Hinupur Assembly Constituency has resigned his seat in the Asembly, w.e.f. 6-2-1999.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీకు పర్సనల్‌గా వచ్చి చెప్పలేదని తెలిసింది సార్.

Mr. Speaker:- Yes, he spoke to me over phone. Do you have any objection to his resignation?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- మీకు పర్సనల్‌గా వచ్చి చెప్పలేదని మాకు కొంచెం అనుమానంగా ఉంది· ఒకసారి హౌస్‌కు పిలిపించి అడగండి·

Mr. Speaker:- He spoke to me. Unless I speak to the member, who tendered his resignation, I will not announce. ఆయనే స్వయంగా చెప్పారు·

(3) శ్రీ ఎస్· మధుసుదనా చారి అరెస్టు మరియు విడుదల గురించి

Mr. Speaker:- I am to announce to the House that Sri S. Madhusudana Chary, M.L.A. was arrested by the Circle Inspector of Police, Parkal at 10.30 Hrs. on 7-2-1999 u/s 189 of I.P.C. and later he was released at 10.40 Hrs. on bail on the same day.

4· శ్రీ కె· సుబ్బరాజు అరెస్టు మరియు విడుదల గురించి

Mr. Speaker:- I am also to announce to the House that Sri K. Subba Raju, M.L.A. was arrested at 11.30 Hrs. on 15-2-1999 at Suryaraopet Police Station, Vijayawada u/s 151 Cr.P.C. and later released on bail on the same day.

సంతాప ప్రతిపాదనలు

(1) శ్రీ ముబ్బ రామిరెడ్డిగారి మృతిపట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ ముబ్బ రామిరెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది·

శ్రీ ముబ్బ రామిరెడ్డిగారు 1985-89 మరియు 1989-94 సంవత్సరాలలో తిరుపతి నియోజకవర్గానికి శాసనసభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు· వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికై ఎంతో కృషి చేశారు·

వీరు కొంత కాలంగా అస్వస్థతగా ఉంటూ 1999, ఫిబ్రవరి 12వ తేదీన ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు· వీరి వయస్సు 57 సంవత్సరాలు·

## (2) శ్రీ ఉప్పల మల్సూర్‌గారి మృతి పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ ఉప్పల మల్సూర్‌గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

శ్రీ ఉప్పల మల్సూర్‌గారు 1952లో తొలిసారిగా శాసనసభకు ఎన్నికై, 1957–62, 1962–67 మరియు 1967–72 సంవత్సరాలలో సూర్యాపేట నియోజకవర్గానికి శాసనసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు. 1995లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిరికొండ ప్రజలు ఆయనను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు కొంత కాలంగా అస్వస్థతగా ఉంటూ, 1999 జనవరి 13వ తేదీన ప్రైవేటు ఆసుపత్రిలో మరణించారు. వీరి వయస్సు 71 సంవత్సరాలు

## (3) శ్రీ మహమ్మద్ రహ్మతుల్లాగారి మృతిపట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ మహ్మద్ రహ్మతుల్లాగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ మహ్మద్ రహ్మతుల్లాగారు 1957–62 మరియు 1967–72 సంవత్సరాలలో కడప నియోజకవర్గానికి శాసనసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు. వీరు కడప మున్సిపల్ ఛైర్మన్‌గా పని చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 1999 జనవరి 29వ తేదీన మరణించారు.

## (4) శ్రీ చవ్వా బాలిరెడ్డిగారి మృతిపట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ చవ్వా బాలిరెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ చవ్వా బాలిరెడ్డిగారు 1962–67 సంవత్సరాల్లో పులివెందుల నియోజకవర్గానికి శాసనసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 1998 డిసెంబరు 30వ తేదీన మరణించారు.

(5) శ్రీ జి. నారాయణరెడ్డిగారి మృతిపట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ జి. నారాయణరెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ జి. నారాయణరెడ్డి 1957-62 సంవత్సరాలలో అసిఫాబాద్ నియోజకవర్గానికి శాసనసభ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పార్లమెంట్ సభ్యునిగా కూడా ప్రాతినిధ్యం వహించారు. 1967 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా పనిచేశారు. వీరు తమ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు

వీరు 1998 డిసెంబరు 16వ తేదీన గుర్తు తెలియని నక్సలైట్ల చేతిలో దారుణంగా కాల్చబడ్డారు. వీరి వయస్సు 75 సంవత్సరాలు.

11.30 ఉ.

(6) శ్రీ దొడ్డ నర్సయ్యగారి మృతి పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ దొడ్డ నర్సయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

తెలంగాణా సాయుధ పోరాటయోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ దొడ్డ నర్సయ్యగారు 1957-62 సంవత్సరంలో హుజూరునగర్ నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు వివిధ ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో సేవ చేసారు. వీరు కొంత కాలంగా అస్వస్థులుగా ఉంటూ 1999 జనవరి 19వ తేదీన మరణించారు. వీరు వయసు 87 సంవత్సరాలు.

(7) శ్రీమతి అమ్మనరాజా మృతిపట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యురాలు శ్రీమతి అమ్మనరాజాగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, విద్యావేత్త శ్రీమతి అమ్మన రాజా 1937వ సంవత్సరంలో ఏలూరునుంచి మద్రాసు ప్రెసిడెన్సీ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. వీరు అనేక స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొని 1940-42 సంవత్సరాలలో జైలు శిక్ష అనుభవించారు. 1947వ సంవత్సరంలో మళ్ళీ ఏలూరునుంచి అవిభక్త మద్రాసు అసెంబ్లీకి

ఎన్నికయ్యారు. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో 1947 నుంచి 1952 వరకు డెప్యూటీ స్పీకర్‌గా పనిచేసారు. 1954-62 సంవత్సరంలో కత్తిలి నియోజకవర్గానికి శాసనసభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించారు. రాజ్యసభ సభ్యురాలిగా కూడా ఉన్నారు. వీరు 1999 జనవరి 11వ తేదీన మరణించారు. వీరు వయసు 89 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యుల మృతిపట్ల సంతాప సూచకంగా సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించింది.)

**సభాసమక్షంలో వుంచిన పత్రములు**

**Mr. Speaker:- All papers are deemed to have been laid on the Table of the House.**

**1. A copy of the Registration (Andhra Pradesh Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No.10 of 1998), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India, and**

**2. A copy in each of the following Ordinances, as required under Clause 2(a) of Article 213 of the Constitution of India:**

**(i) The Hyderabad Municipal Corporations (Amendment) Ordinance, 1999 (A.P. Ordinance No.1 of 1999), and**

**(ii) The Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1999 (A.P. Ordinance No.2 of 1999)**

శ్రీ బి. భద్రయ్య (పాలకొండ):- ఈనాటి క్వశ్చన్ పోస్ట్‌పోన్ చేయండి ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, సింగిల్ సప్లిమెంటరీస్‌కు అవకాశం ఇవ్వండి...

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా తీసుకొంటాం, కాని మీరు కూడా చూడాలి, టైం దాటిపోయింది, ఈ రోజు పెద్ద బిజినెస్ లేదు కాబట్టి తీసుకోవచ్చు ....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అంగన్‌వాడికి సంబంధించిన ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- శ్రీ.కె. సుగుణ వారికి సింగిల్ సప్లిమెంటరీస్ ఎలా వేస్తున్నాను. క్వశ్చన్ నెం. 7303 (ఎస్)...

## సభాసమక్షములో పెట్టిన పత్రము

**A copy of the Report of the decisions of the Business Advisory Committee taken at its meeting held on 16th February 1999.**

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
## (కొనసాగింపు)

3- **దేవాలయ భూములలోని పండ్లతోటల నుండి ఆదాయం**

*7303-(ఎస్)-సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), సి. సింగన్న దొర (పోలవరం), జె. వెంకట అప్పారావు (జగ్గంపేట):- దేవదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలెపెదరా:

(అ) రాష్ట్రంలోని కొన్ని దేవాలయాలకు చెందిన దాదాపు 4000 ఎకరాల భూమిలో మామిడి, జీడిమామిడి తోటలున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, గత 5 సంవత్సరాల కాలంలో ఆ పండ్ల తోటల నుండి వచ్చిన ఆదాయమెంత;

(ఇ) ఆ పండ్ల తోటల నుండి వచ్చు ఫలసాయాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తున్నారా లేక టెండర్ల ద్వారా విక్రయిస్తున్నారా?

దేవాదాయ శాఖామంత్రి (శ్రీ డి. ఆంజనేయులు):- (అ) లేదండి, కేవలం 1,484-94 ఎకరాలలో మాత్రమే ఈ తోటలు ఉన్నాయి.

| | |
|---|---|
| (ఆ) 1993-94 లో | రూ. 9,24,897/- |
| 1994-95 లో | రూ.14,30,822/- |
| 1995-96 లో | రూ.13,78,742/- |
| 1996-97 లో | రూ.16,10,194/- |
| 1997-98 లో | రూ.18,72,472/- |

(ఇ) మామూలుగా తోటలను ఒక నిర్ణుష్టకాలానికి బహిరంగ వేలంలో కౌలుకియడం జరుగుతుంది· ఫలసాయాన్ని కౌలుదారులు వారి వేలుప్రకారం అమ్ముకుంటారు·

శ్రీ శీతంశెట్టి - వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమ ద్వారా గౌరవమంత్రిగారిని అడగదలచుకొన్నది ఏమిటంటే 1998-99 బడ్జెట్ పుస్తకంలో దేవాలయాలకు సంబంధించిన భూముల వివరాలు ప్రకటించడం జరిగింది· మాగాణి ఎ·82,970-36 సెంట్లు, మెట్ట ఎ· 2,46 192-38 సెంట్లు, అలాగే తోటలు 4,638 ఎకరాల 20 సెంట్లు వున్నట్లు చెప్పడం జరిగింది· అందువల్ల 4,638 ఎకరాలు వున్నది కరక్టా లేక మంత్రిగారు ఇప్పుడు చెప్పినట్లు 1,480 ఎకరాలు వున్నది కరెక్టా? రెండవది తోటలను నిర్ణిష్ట కాలానికి బహిరంగ వేలం ద్వారా కౌలుకు ఇవ్వడం జరుగుతోందని చెప్పారు· అయితే కౌలుదార్లు, దేవాదాయ శాఖ అధికారులు కలిసి ప్రభుత్వ ఆస్తుల్ని అన్యాక్రాంతం చేస్తున్నారు· అలా అన్యాక్రాంతం చేయకుండా నివారించడానికి చట్టం తీసుకువచ్చి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం వేలం పెట్టి విక్రయిస్తారా?

శ్రీ డి· ఆంజనేయులు (కొండెపి):- అధ్యక్షా, వారు చెప్పినట్లు 4,600 ఎకరాలు కాదు, తోటల క్రింద వున్నది 1484 ఎకరాల 94 సెంట్లు· ఇక మామూలుగా సంవత్సరానికి ఒకసారి వేలం పెడతారు· అయితే కొన్ని పరిస్థితులలో అంటే పంటలు దెబ్బతిన్న పరిస్థితులలో రెండు, మూడు సంవత్సరాలకు కూడా వేలం పాటలు జరుగుతుంటాయని మనవిచేస్తున్నాను·

Mr. Speaker:- Question No. 4 (7006) Postponed.

Mr. Speaker:- Question No. 5 (8305) Postponed.

శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, ఎందుకు పోస్ట్‌పోన్ చేశారు, సమాధానం చెప్పేవాట్లు కదా? రెడీగా వున్నాను ···

శ్రీ వి· జనార్ధన్‌రెడ్డి:- సింగిల్ సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:- సింగిల్ సప్లిమెంటరీ కాబట్టి మినిస్టరుగారు సమాధానం చెపుతానంటున్నారు ···

(నవ్వులు)

6- అదిలాబాద్ జిల్లాలో వేసవి బాటలు

*7636-సర్వశ్రీ ఎస్. అంజనేయులు (ఎల్లారెడ్డి), జి. విజయ రామారావు (గజ్వేల్), శీతంశెట్టి వెంకటేశ్వరరావు, రెడ్డి సత్యనారాయణ (మాడుగుల), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి), చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):- పంచాయతీ రాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అదిలాబాద్ జిల్లాలోని 1175 గ్రామాలలో 281 గ్రామాలకు వేసవి బాటలు కూడా లేని విషయం వాస్తవమేనా;

(ఆ) బస్సు సదుపాయం కోసం అక్కడి గ్రామస్థులు ఈ నాటికీ సమీప పట్టణానికి నడచి వెళుతున్నారా;

(ఇ) అయినచో, అదిలాబాద్ జిల్లాలోని కనీసం కొన్ని గ్రామాలకైనా రోడ్లు వేయాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):- (అ) అదిలాబాదు జిల్లాలోని 3318 నివాస ప్రాంతాలలో 408 నివాస ప్రాంతాలకు అనుకూల వాతావరణం గల రోడ్లు లేవు.

(ఆ) అవునండి.

(ఇ) ఎంఎన్‌పి. జవహర్ రోజ్‌గార్ యోజన, ఉపాధి హామీ పథకంవంటి కార్యక్రమల క్రింద రోడ్లు లేని గ్రామాలలో దశలవారీగా రోడ్లు వేయడం జరుగుతున్నది.

శ్రీ ఎస్. ఆంజనేయులు:- అధ్యక్షా, 409 గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు అంటున్నారు. ఎంత కాలం లోపల ఆ గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పిస్తారు? అందుకు ఎంత ఖర్చు అవుతుంది అనేది కూడా దయచేసి చెప్పాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా, సుమారు 408 నివాస ప్రాంతాలకు సౌకర్యం లేదు, అక్కడ సుమారు 96,438 మంది జనాభా వున్నారు. వాటికి కనెక్టెడ్ రోడ్స్ వేయడానికి సుమారు 9.7 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. దశలవారీగా పనులు చేస్తామని ముందే గౌరవ సభ్యులకు మనవిచేసాను.

## బి.సి.ల కొరకు జూనియర్ కళాశాలల నిర్మాణం

7–

*139–(హెచ్)–సర్వశ్రీ బి. భద్రయ్య, కె. రామకృష్ణ, వి. అబ్బయ్య (ఏలూరు), బి. చినమల్లయ్య (ఇందుర్తి), బి. పుల్లయ్య (మహబూబాబాద్), ఎం. [illegible] (దేవరకొండ), కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 16–12–1996 తేదీ నాటి 209/ఎం–1/86–10 నెంబరు గల మెమో ద్వారా, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్, సింహాచలంలో రెసిడెన్షియల్ మరియు జూనియర్ కళాశాలలను నిర్మించుటకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరునిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ భవనాల నిర్మాణం పూర్తయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, జూనియర్ కళాశాలలను ఇప్పటివరకు ప్రారంభింపక పోవడానికి గల కారణములెవ్వి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, పర్యాటక శాఖల మంత్రి (శ్రీ డి. ఎస్. ఎస్. శివాజి)
(ఎ) ఔనండి.

(బి) పెద్ద పనులు పూర్తయ్యాయి. కొన్ని పనులు ఇంకా పూర్తి కావలసి వుంది.

(సి) ప్రస్తుతం ఉన్న వసతి ఉన్నత పాఠశాలకు సరిపోతుంది. ప్రతి పాఠశాలను జూనియర్ కళాశాలగా స్థాయి పెంచడానికి భవనాలకు 175 లక్షలు అవసరం అవుతుంది. జూనియర్ కళాశాలలను నిర్వహించడానికి రూ. 30.00 లక్షలు అవసరమవుతుంది.

11.40 ఉ. శ్రీ బి. భద్రయ్య:– 'ఎ' ప్రశ్నకు సమాధానం 'అవునండి' అన్నారు. కాలేజీలు శాంక్షన్ చేయడం వరకు వాస్తవమేనన్నారు. సదరు భవనాలు పూర్తి అయిన విషయం కూడ వాస్తవమేనన్నారు. పెద్ద పనులు పూర్తి అయ్యాయి అంటూ, కాలేజీలకు కావలసిన బిల్డింగ్సు, హైస్కూల్సు వరకే ఎకామడేషన్ వుంది, కాలేజీలకు లేదని చెప్పడం జరిగింది. పెద్ద పనులు పూర్తి అయ్యాయి; కాలేజీ భవనాల నిర్మాణం జరిగింది. 1986 సంవత్సరంలో తమరు కూడా వున్నారు. అప్పుడు, స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు సింహాచలం, శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో మూడు హైస్కూల్సు కమ్ రెసిడెన్షియల్ స్కూల్సును మంజూరు చేయడం జరిగింది. 1986లో జీవో ఇచ్చారు. కాని ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంటు చేయకపోవడానికి కారణం ఏమిటి? ఈ కళాశాలలను ఎప్పుడు ప్రారంభిస్తారని మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ జి·ఎస్·ఎస్· శివాజి:– గౌరవసభ్యులు వేసిన ప్రశ్న పాఠశాల కమ్ జూనియర్ కళాశాలకు సంబంధించింది· పాఠశాలకు సంబంధించిన పనులు పూర్తి అయ్యాయి· 1987–88లో ఏది అయితే ప్రారంభించబడిందో యీ పాఠశాల, ఆ ప్రకారం 1990–91లో ఎకడమిక్ ఇయర్‌కుగాని జూనియర్ కళాశాల ప్రారంభించవలసి వుంది· అయితే, 30·3·90న సోషల్ వెల్ఫేర్ మినిస్టరు, అప్పటి ఎడ్యుకేషన్ మినిస్టరు కలిసి ఇంటర్‌మీడియెట్ సెక్షన్స్ ప్రారంభించకూడదని నిర్ణయం తీసుకోవడం జరిగింది· ఆ కారణంగా యిది జరిగింది· మళ్ళీ, యిప్పుడు యీ సభలో ప్రశ్న వేసినందువల్ల ఇది ఉత్పన్నం అయింది· దీని గురించి పరిశీలించడం జరుగుతుంది అధ్యక్షా·

శ్రీ బి· భద్రయ్య:– ఎప్పుడు స్టార్టు చేస్తారు? 12 సంవత్సరాలు అయింది?

శ్రీ జి·ఎస్·ఎస్· శివాజీ:– అది కన్‌సిడరేషన్‌లో వుంది· ప్రభుత్వపరంగా తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ బి· భద్రయ్య:– ఎప్పటిలోగా తీసుకుంటారు? ···

శ్రీ జి·ఎస్·ఎస్· శివాజి:– వెంటనే ····

## జంట నగరాలలోని జూనియర్ కళాశాలల్లో ముందుగా అడ్మిషన్లు

8–

*8499–(కె)–సర్వశ్రీ డి· నాగేందర్, కె· ప్రకాష్‌రెడ్డి (అలంపూర్):– ఉన్నత విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోని కొన్ని ప్రసిద్ధ జూనియర్ కళాశాలలు ఎస్·ఎస్·సి·, ఫలితాలు రాకమునుపే ఏప్రిల్, మే నెలల్లో విద్యార్థులను చేర్చుకుంటూ, ఆ తరువాత విద్యా సంవత్సరం ప్రారంభమైనపుడు వాటిని ఇంటిగ్రేటెడ్ కోర్సుల పేరుతో రెగ్యులర్ అడ్మిషన్లుగా ఖాయపరుస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) కొన్ని జూనియర్ కళాశాలలు తాము నడుపుతున్న ట్యుటోరియల్స్‌లో చాలా ముందుగా అడ్మిషన్లు జరిపి ఆ తదుపరి, విద్యాసంవత్సరం ప్రారంభమైనపుడు వాటిని రెగ్యులర్ అడ్మిషన్లుగా ఖాయపరుస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అట్టి అడ్మిషన్లను ప్రభుత్వం అనుమతించినదా;

(ఈ) లేనిచో, ప్రభుత్వం సదరు అక్రమం గురించి విచారణ నిర్వహించి, తప్పు చేసిన సంస్థలపై చర్య తీసుకొనగలదా?

ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి):- (అ) అవునండీ.

(ఆ) అట్టికేసులేవి ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, యీ మధ్యకాలంలో జంటనగరాలలోని జూనియర్ కళాశాలల్లో చాలా అవకతవకలకు పాల్పడుతున్నారని, మేము ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో యీ ప్రశ్నను వేయడం జరిగింది. దాంట్లో -

(a) whether it is a fact that some reputed Junior Colleges in Twin Cities of Hyderabad and Secunderabad have been admitting students in the month of April and May before publication of SSC results and later confirming the said admission as regular ones at the commencement of academic year in the name of integrated courses?

దానికి మంత్రి సమాధానం ఇస్తూ 'అవునండీ' అని చెప్పారు. రెండవది - అదేవిధంగా.

(b) whether it is a fact that some Junior Colleges have been making admission into tutorials run by them much in advance and subsequently confirming them as regular admissions at the commencement of academic year? అంటే మంత్రిగారితో కోరేది ఏమిటంటే, మేము ఇచ్చిన మొదటి ప్రశ్నకు మంత్రిగారు యస్ అని చెప్పారు. రెండవది లేదని చెప్పారు. మూడవదానికి ప్రభుత్వ దృష్టికి రాలేదని చెప్పుతున్నారు. పెద్ద పెద్ద ఎడ్వర్టయిజ్‌మెంట్లు పేపర్లో ఇస్తున్నారు. దాంట్లో వారు నియమ నిబంధనలను వదిలి పెట్టి, ఎస్.సి., మైనారిటీల యొక్క రిజర్వేషన్స్‌ను పాటించకుండా వున్న కొన్ని కాలేజీల గురించి చెపుతున్నాను. యీ మధ్యకాలంలో, 1997లో రామబ్రహ్మం అనే వ్యక్తి ప్రైవేటు కాలేజీలో క్వశ్చన్ పేపర్స్ లీక్‌చేయడం జరిగింది. మంత్రిగారు యీ కాలేజీలన్నిటి ఎకడమిక్ కోర్సులను చూడవలసిన అవసరం వుంది. మంత్రిగారు ఎడ్వాన్సుగా ఎడ్వర్టయిజ్‌మెంట్సు ఇవ్వడం జరిగింది. ఎస్ఎస్‌సి రిజల్ట్స్ రాకముందే కాలేజీల్లో ఎడ్మిషన్స్ ఇస్తున్నారు. రూల్సు పాటించడం లేదు. రిజర్వేషన్స్ విషయంలో, ఫీజుల విషయంలో ఒకేసారి, సిటీలో అబ్నార్మల్‌గా వసూలు చేస్తున్నారు. పేద ప్రజల వద్ద వసూలు చేస్తున్నారు. రూల్సు ప్రకారంగా రూ. 500-1000 వసూలు చేయాలి. కాని దానికి విరుద్ధంగా రూ. 1500 - 3000 వసూలు చేస్తున్నారు. మంత్రిగారు చెప్పినట్లుగా పూర్తి ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తాను.

ఏ ఏ కాలేజీలు యీ రోజు దుర్వినియోగం చేస్తున్నాయో, వాటిపై వెంటనే ప్రభుత్వం ఏక్షన్ తీసుకోవాలి. ఇన్ఫర్మేషన్ ఇస్తాను. ఈ మధ్య కాలంలో, జరిగిన కొన్ని లీకేజెస్, ఉన్నాయి – అవి 25 వున్నాయి. ఆ 25 కాలేజీలను తప్పుపట్టడం జరిగింది. ఆ కాలేజీల మీద ఏక్షన్ తీసుకోవడం జరిగిందా? ఆ 25 కాలేజీల ద్వారా పేపర్సు లీక్ అయ్యాయి అనే సమాచారం వచ్చిందా? దాని మీద ఏమి ఏక్షన్ తీసుకున్నారు?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– అధ్యక్షా, గౌరవసభ్యులు, ప్రత్యేకమైన ప్రశ్నలు వేయడం జరిగింది. మొదటి ప్రశ్నకు సంబంధించి, 10వ తరగతి రిజల్ట్సు రాకముందె, ప్రైవేటు కాలేజీల్లో ఇంటిగ్రేటెడ్ కోర్సు పేరుతో ఎడ్మిషన్స్ కండక్టు చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఆ విధంగా కండక్టు చేస్తున్నారు అడ్వర్టయిజ్‌మెంటు చేసిన మాట వాస్తవమేనని నేను చెప్పడం జరిగింది. ఆ విధంగా చేసేవారిపై ఆక్షన్ తీసుకోవాలని నేను ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఏమి ఏక్షన్ తీసుకున్నది నేను గౌరవసభ్యులకు తెలియచేస్తాను. రెండవది – ట్యుటోరియల్ కాలెజెస్‌లో ఎడ్మిషన్స్ గురించి అడగడం జరిగింది. అటువంటి ఇన్ఫర్మేషన్ ఏది ఇంతవరకు ప్రభుత్వ దృష్టికి రాలేదని నేను ఆన్సర్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా కేసులు వుంటే, ఆ విధంగా అడ్మిషన్స్ ఇస్తున్నారని గౌరవసభ్యులు తెలియచేస్తే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎవరు అయితే 10వ తరగతి రిజల్ట్సు రాకముందే ఎంట్రెన్సు టెస్టు పెడితె వారిపై కఠిన చర్య చట్టపరంగా తీసుకోవడం జరుగు తుంది. అంతేకాకుండా ఎవరికి అయితే పర్మిషన్ ఇవ్వడం జరిగిందో, రికగ్నిషన్ ఇవ్వడం జరిగిందో వాటిపై కూడా ఏక్షన్ తీసుకోవడం జరుగుతుందని యీ సందర్భంగా తెలియ చేస్తున్నాను. లీకేజి గురించి చెప్పారు. దానికి ప్రత్యేకమైన ప్రశ్నవేస్తే సమాధానం చెపుతాను.

శ్రీ డి. నాగేందర్:– మంత్రిగారు చెప్పినట్లుగా వారి దగ్గర ఇన్ఫర్మేషన్ లేదని ఆన్సర్ ఇచ్చారు. అందుకు నేను ఇన్ఫర్మేషన్ ఇస్తాను. ఆ కాలేజీల మీద ఏక్షన్ తీసుకోండి? జంటనగరాలలో, ప్రత్యేకంగా హైదరాబాదు సిటీలో చాలా కాలేజెస్ వున్నాయి. అవి రూల్సు వయలెట్ చేసి అవకతవకలకు పాల్పడుతున్నారు. 25 కాలేజీలకు అఫిలియేషన్ క్యాన్సిల్ చేయడం జరిగిందని గతంలో, సభలో చెప్పడం జరిగింది. క్యాన్సిల్ చేసినవాటికి ఇప్పుడు ఎగ్జామినేషన్స్‌కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. నేను సమాచారం ఇస్తాను. ఆ సమాధానం సభ ముందు పెడతారని మినిస్టరుగారిని అడుగుతున్నాను. ఏక్షన్ తీసుకోండి? ఏక్షన్ టేకెన్ రిపోర్టును సభ ముందు పెడతారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:– తమ ద్వారా గౌరవసభ్యునికి సవివరంగా చెప్పడం జరిగింది. స్పెసిఫిక్‌గా రెండు క్వశ్చన్స్ వేస్తే నేను చాలా క్లియర్‌గా జవాబు చెప్పాను. ప్రభుత్వం దృష్టికి రాలేదని. కంప్లయింటు ఇస్తే నేను తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాను. ఏ ఇన్ఫర్మేషన్ అడిగినా కూడా గౌరవసభ్యులకు చెప్పడానికి సిద్ధంగా వున్నాను. 10వ తరగతి రిజల్ట్సు రాకముందే ఎంట్రెన్సుటెస్టు, ఇతర కోర్సులు పెట్టినవారి పై చర్య తీసుకోవాలని అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

Mr. Speaker:- Question No. 98500 is postponed at the request of the member.

శ్రీశైలం జలాల ఎత్తిపోతలకు హైడ్రాంలను ఉపయోగించుట

*6799–సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీమతి వై. సీతాదేవి, శ్రీ జి. వీరశివారెడ్డి (కమలాపురం):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైడ్రాంలను ఉపయోగించి తక్కువ వ్యయంతో ఎత్తైన ప్రాంతాలకు జలాలను తీసుకువెళ్ళవచ్చునని, త్రాగునీటి కోసం హైదరాబాద్ నగరానికి శ్రీశైలం జలాలను తీసుకు రావచ్చునని పదవీ విరమణ చేసిన ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ జె.ఆర్. రావు సూచించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఒకసారి హైడ్రాంను నెలకొల్పితే నిర్వహణ వ్యయం వుండదని ఎన్విరాన్‌మెంటల్ సిస్టమ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. జె.వి.ఎస్. మూర్తి, హైడ్రాలిక్ ఇంజనీర్ శ్రీ ఎస్. సుజిత్ నిర్ధారించినారా;

(ఇ) హైడ్రాంల గురించి శ్రీ జె.ఆర్. రావు ముఖ్యమంత్రికి రాసినారా;

(ఈ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

పురపాలక శాఖమంత్రి (శ్రీ బి. సత్యనారాయణ మూర్తి):– (అ) ప్రభుత్వానికి తెలియదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

PRINTING OF TELUGU ACTS IN A.P. GAZETTE

1-

7999-Q-Sri Chintala Ramachandra Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that printing work of Acts which have been translated into Telugu has not yet been completed even after a decade;

(b) whether it has been brought to the notice of the Government that even the Acts of 1987 are also there among the unprinted 170 Acts;

(c) whether it is a fact that these Acts have not been printed even though the Secretary for the Department of Law has written many letters to the Commissioner of Government Printing Press regarding the same; and

(d) if so, the steps to be taken by the Government in this regard?

A-(a) Printing of Telugu Acts is a continuous process. (20) Acts in 1997, (64) Acts in 1998 have been printed and copies are made available in Publication Wing. Printing of remaining Acts will be completed as early as possible.

(b) Yes.

(c) Previously the Acts in Telugu are being printed at Printing Press, Chanchalguda and Bills are being printed at Assembly Press. At that time there was some delay in deciding as to in which Press the Telugu Acts have to be printed and later orders are issued to the effect that the Acts in Telugu also have to be printed in the Assembly Press; and

(d) Administrative Officer along with one Translator of Law Department are regularly visiting the Government Central Press and pursuing the matter with the concerned officers for early printing of Telugu Acts in A.P. Gazette.

## INCREASE OF STIPEND TO SCHEDULED CASTE STUDENTS

2-

6219-Q-Sarvasri R. Chandrasekhar Reddy, A. Sudharshan, V. Chennaiah, M. Kasi Reddy and Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether there is any proposal with the Government to increase stipend to Scheduled Caste students in accordance with the price rise;

(b) if so, the courses for which the stipends are going to be increased and the extent of increase; in case they have been increased; and

(c) the date from which they will be paid?

A-(a) Yes, Sir. The proposal is under examination of the Government.

(b) Does not arise at this stage.

(c) Does not arise at this stage.

## LOANS TO S.Cs OF METPALLI BY S.C. CORPORATION, KARIMNAGAR

3-

7743-Q-Smt. Komireddy Jyothi Devi:- Will the Minister for Social Welfare be pleased to state:

(a) whether it is a fact that the S.Cs in Metpalli are not provided loans by the S.C. Corporation, Karimnagar;

(b) whether it is also a fact that the representation for providing loans to S.Cs by the S.C. Corporation, Karimnagar is pending with the Government; and

(c) if so, is there any proposal to provide loans to S.Cs by the S.C. Corporation?

A- (a) It is not true to say that the S.Cs in Metpalli are not provided loans by the S.C. Society, Karimnagar. In fact, 72 schemes with an outlay of Rs. 23.07 lakhs and 143 schemes with an out lay of Rs.31.40 lakhs were sanctioned during the year 1996-97 and 1997-98 respectively. In 1998-99 one self-employment scheme in Metpalli Village and 92 economic support schemes in Metpalli Assembly Constituency, have already been sanctioned.

(b) No, Sir.

(c) During the year 1998-99, the District S.C. Society, Karimnagar is proposing sanction of 3 self employment schemes and 15 milch animal schemes in Metpalli Village and 887 economic support schemes in Metpalli Assembly Constituency.

**DRINKING WATER PROBLEM IN DUMPET, KARIMNAGAR DISTRICT**

4-

7704-Q-Smt. Komireddy Jyothi Devi:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that there is no drinking water facility in Harijanawada in Dumpet, Kathalapur Mandal of Karimnagar District; and

(b) if so, there is any proposal for providing drinking water to the Mandal?

A-(a) There is no drinking water problem in Dumpet Harijanawada in Kathalapur Mandal. The Protected Water Supply Scheme in the village is functioning since 1994 with G.L.S.R. having capacity of 60,000 litres. Distribution lines are provided to entire village including Harijanawada and public taps also provided wherever necessary.

(b) Does not arise.

**GRAM PANCHAYAT BUILDING IN PEGGERLA VILLAGE, KARIMNAGAR DISTRICT**

5-

8056-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that there is no Gram Panchayat Building in Peggerla Village, Kathalapur Mandal, Karimnagar District; and

(b) if so, the steps taken by the Government in this regard?

A-(a) The Gram Panchayat Office is presently located in the village Chawadi.

(b) The Gram Panchayat has taken up construction of a new Panchayat Building with an estimated cost of Rs. 1,50,000/- out of the Jawahar Rozgar Yojana Funds allotted to the Gram Panchayat and the work is completed upto roof level.

**LEFT IRRIGATION SCHEMES IN GURRAMBEEDU OF NALGONDA**

6-

4083-Q- Sarvasri J. Ranga Reddy, K. Ramulu and S. Venkata Veeraiah:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether there is any proposal with the Government to provide irrigation facilities through Lift Irrigation Scheme to the Girijan lands in Gurrambeedu in Miryalaguda Constituency of Nalgonda District;

(b) if so, the steps being taken by the Government to take up the work of the said Lift Irrigation Scheme; and

(c) the time by which it will be completed?

A-(a) Yes, Sir.

(b) Government have accorded Administration Approval for Rs. 303 lakhs vide G.O.Ms.No.80, dt. 13.5.97 under RIDF-II NABARD. The work relating to site clearance, leading channel, sump well, pump house, staff quarters, Delivery Cistern, Approach Road and Ms. pressure main has been completed. Fixtures and fittings have been procured and Transformers are under procurement. The work relating to Gravity Main, 350 HP Pump sets (4) and MS pipe and specials are under progress.

(c) This scheme is programmed to commission by 12/98.

## WATER SUPPLY TO THE TAIL-END AREAS UNDER NAGARJUNASAGAR LEFT CANAL

4677-Q-Sarvasri J. Ranga Reddy, S. Venkata Veeraiah, N. Rama Mohan Rao, N. Narasimha Reddy, N. Raghava Reddy, Smt. P. Bharathi, Sarvasri Ch. Raji Reddy and D. Raja Gopal:- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) whether the Government is aware of non-availability of Irrigation water in extensive areas under the different channels of Nagarjunasagar Left Canal and if so, the details thereof; and

(b) the action already taken and proposed to be taken to ensure water supply to all the tail-end areas?

A-(a) & (b) An extent of 60,775 Ac. of Tail-end ayacut in blocks 1 to 21 of Nagarjunasagar Left Canal have been identified as suffering for want of sufficient Irrigation Water. 196 supplementations were identified in Nalgonda, Khammam and Krishna Districts for providing assured water supply to the distressed tailend areas. Out of which 135 Schemes have been completed, 24 schemes are under execution. Balance 37 schemes are proposed to be taken up under the A.I.B.P.

**ALLEGATIONS AGAINST THE SUPERINTENDENT OF HOSPITAL RUN BY BAPTIST CHURCH, NELLORE**

8-

6545-Q-Sarvasri Jakka Venkaiah and Paturu Ramaiah:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that the employees of the old hospital being run by the Baptist Church in Nellore Town, have made allegations against the Superintendent of the said hospital; and

(b) if so, the action taken thereon?

A-(a) Yes, Sir.

(b) The District Medical and Health Officer, Nellore visited the Hospital and made a detailed enquiry about the allegations made against the Superintendent of Old Hospital run by Baptist Church. There is an union consisting of 60 members and Sri N. Narasaiah is President of the Hospital Workers Union. The union has made allegations against the Superintendent of that Hospital and they have conducted relay hunger strike from 12.2.97 to 12.3.97 and on the last three days took up indefinite strike and on 22.3.97 the Superintendent of the Hospital was transferred and the union had withdrawn the strike and made agreement with the management subject to the condition that the union member is taken as a

member in the hospital administrative committee. Again Dr. Devaraj Vula was posted as Superintendent to the same hospital and joined on 22.10.97 Afternoon. At present there is no problem and there is proper understandings in between Union and the Management.

## BAN OF PROFESSIONAL BLOOD DONORS

9-

7823-Q-Sarvasri G. Demudu, P. Nageswara Rao, G. Mallesh, Ch. Rajeswara Rao, K.Subba Raju, Vanka Satyanarayana, Ch. Vittal Reddy, M. Anjaneyulu, K. Ramakrishna and G. Yadagiri Reddy:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that there is a judgement given by the Supreme Court about stoppage of donating blood by the professional donors with effect from 1st January in our State;

(b) whether it is also a fact that the said judgement has not been implemented thus endangering the lives of many patients; and

(c) if so, the steps being taken to implement the Supreme Court Judgement?

A-(a) Yes, Sir.

(b) No, Sir. Directorate of AIDS Control has issued instructions to all the Blood Banks not to collect blood from professional donors and the instructions are being scrupulously followed.

(c) In pursuance to the directions of the Hon'ble Supreme Court of India, a State Blood Transfusion Council has been constituted with the express purpose of promoting voluntary blood donations as apposed to professional blood donations.

10-

## SANCTION OF LOANS TO S.S.I. UNITS

6399-Q-Sarvasri M. Peda Rathaiah, Mukku Kasi Reddy and P. Keshav:- Will the Minister for C.M.E.Y., Small Scale Industries and Khadi Village Industries Board be pleased to state:

(a) the number of S.S.I. Units for which loans have been sanctioned in the last five years;

(b) the year-wise number of units that have been started among them;

(c) the number of units in viable conditions among the units that have been started; and

(d) the number of persons repaying the loans instalments regularly?

A-(a) 22,313 Small Scale Units have been sanctioned loans by Banks and Financial Institutions during the last five years.

(b) The year-wise number of units that have been started among them are as follows:-

| | |
|---|---|
| 1992-93 | 3,905 |
| 1993-94 | 3,338 |
| 1994-95 | 3,359 |
| 1995-96 | 4,206 |
| 1996-97 | 3,942 |
| Total: | 18,750 |

(c) The number of SSI Units in viable conditions are 16,158 among the units started.

(d) The number of persons (Promoters of the SSI units) repaying the loans instalments regularly are 11,967.

11- **PLYING OF AUTOS IN HYDERABAD - SECUNDERABAD**

7861-Q-Sri K. Venkata Rao:- Will the Minister for Transport be pleased to state:

(a) the number of Autos in the Metropolitan Cities of Hyderabad - Secunderabad;

(b) whether it is a fact that the number of Autos are in excess of need in twin cities; and

(c) if so, the steps taken by the Government to control the increase the number of Autos to ease the traffic on the roads?

A-(a) There are nearly 40,005 Auto-rickshaws plying in the metropolitan cities of Hyderabad and Secunderabad.

(b) The provisions of Motor Vehicles Act are liberalised in grant of permits i.e., whoever applied for the grant of permit for Auto-rickshaw, it should be granted. Hence the Department is granting the permits of Auto-rickshaws whenever the application is received from the public. The adequacy or otherwise cannot be assessed in view of the liberal grant of permits.

(c) Does not arise.

12- **ZONAL TRANSFERS OF DEPUTY EXECUTIVE ENGINEERS**

1413-Q-Sri Baddam Bal Reddy:- Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it is a fact that a number of Deputy Executive Engineers of other zones are working in Zone No.7, of the A.P. Public Health and Municipal Engineering Department;

(b) whether it is also a fact that due to posting of non-zonal Deputy Executive Engineers in Zone No.7, the Assistant Executive Engineers and Assistant Engineers of Zone No.7 are deprived of their promotions;

(c) whether any action has been taken to implement the judgement of A.P. Administrative Tribunal in OA.No.4536/32, dated 5.10.1994; and

(d) if not, the reasons therefor?

A-(a) No, Sir.

(b) No, Sir.

(c) In view of the A.P.Administrative Tribunal Orders in OA.No.4536/92, the Engineer-in-Chief (Public Health) issued Proceedings No. 61C/Cs./3/82, dt. 12.1.95 effecting certain transfers and postings replacing Deputy Executive Engineer of Zone VI. by Deputy Executive Engineer of Zone VII, in the Municipalities, viz., Kukatpally Malkajgiri, Uppalakalan, Municipalities are declared as Zone VII Posts.

(d) Does not arise

PAYMENT OF SCHOLARSHIPS TO B.C. STUDENTS IN METPALLI, KARIMNAGAR DISTRICT

13-

7741-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Marketting and Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that the B.C. Students in Metpalli, Karimnagar District are not paid their scholarships;

(b) whether it is also a fact that the representation for payment of scholarships to B.C. Students, pending with the Government; and

(c) if so, is there any proposal to pay their scholarships?

A-(a) No, Sir, it is not correct, that the B.C. Students in Metpally of Karimnagar District are not paid their scholarships during the year 1997-98. The renewal and fresh scholarships involving an amount of Rs.2,16,600/- have been sanctioned and paid to 130 BC Students of Junior College, Metpally.

(b) & (c) Does not arise. Since the Government have already sanctioned and paid scholarships to the B.C. Students of Metpally Junior College.

### CONSTRUCTION OF AUTONAGAR AT KAKINADA TOWN

14-

7472-Q-Sarvasri V. Nageswara Rao, Chikkala Ramachandra Rao and Mutha Gopala Krishna:- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether the Government is comtemplating to construct Autonagar at Kakinada Town;

(b) if so, the reasons for not taking up construction work so far, in the land acquired for the purpose, fifteen year ago; and

(c) the time by which the constuction of Autonagar will be completed?

A-(a) Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited has planned to develop Autonagar at Sarpavaram (V) at Kakinada.

(b) On account of difficulty in taking possession of Endowment land there was delay in execution of progress, Andhra Pradesh Industrial Infrastructure Corporation has taken possession of other than endowment lands and work is now in progress.

(c) In about one year's time.

## DEVELOPMENT OF TOURIST PARK IN MEDIPALLY VILLAGE, RANGA REDDY DISTRICT

15-

7660-Q-Sarvasri R. Chandra Sekhar Reddy, S.V. China Appala Naidu, Reddi Satyanarayana, Smt. Y. Sita Devi, Sarvasri Chinthala Ramachandra Reddy, G. Veera Siva Reddy, Seethamsetti Venkateswara Rao and P. Keshav:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) whethet it is a fact that the then Government, in October, 1989 has spent one lakh rupees to develop 680 acres as Tourist Park and introduced deer at Medipally Village, Ranga Reddy District;

(b) whether the said project was abondoned subsequently; and

(c) if so, the reasons therefor?

A-(a) Yes, Sir. It is a fact that one lakh rupees were spent for celebration of Vanya Prani Saptah. The then Hon'ble Chief Minister, who was the Chief Guest, had released deers in an enclosure 3.00 acres in extent namng it as Nandana Vanam Deer Park, Narepally which is located in Narepally Forest Block on Hyderabad to Warangal Highway.

(b) This Park is not abandoned. It is proposed to shift the existing Deers to Chilkoor National Park. The Park will continue to be protected along with the naturally occuring bio-diversity therein which is of utmost importance. When sufficient funds and staff are available the deer park can be restored.

(c) The shift of animals has been decided inview of financial constraints and lack of sufficient staff to establish

facility as in Chilkoor National Park where they can be better conserved. There, the trained staff can offer better medical facilities if required besides regular prophylactic measures.

16- SEIZURE OF 'LORIS' IN TIRUMALA FORESTS

7896-Q-Sri Chinthala Ramachandra Reddy:- Will the Minister for Forests and Environment be pleased to state:

(a) whether it is a fact that rare 'Loris' (Devanga Cat) which appears in the country of South Africa has been caught in the Tirumala Forests;

(b) whether it is also a fact that the forest officials identified and seized the 'Loris' while it was being taken away by a hunter; and

(c) the steps being taken by the Government to protect such rare wild animals?

A-(a) Yes, Sir.Slender Loris (Devanga Pilli) is a native species found in South India. In Seshachalam Hills in Chittoor, (Tirumala Hills) Nellore and Cuddapah Districts of Andhra Pradesh also Devanga Pilli (Slender loris) is available.

(b) Yes, Sir. One such animal was recovered by the Forest Officials of Wild Life Management Division, Tirupathi on 8.5.98, When it was being taken in a box, on Chittoor Kanipakam road. However the person ran away on seeing the officials leaving the box on the road. The animal was released into the Wild.

(c) The following steps have been taken to protect such rare wild animal.

1. The Government have notified the Forest areas where the Slender Loris is found, as Sri Venkateswara Wild Life

Sanctuary is an extent of 526 Sq.Kms. for Conservation and protection of this animals.

2. All the endangered animals including the Slender Loris have been included in the Schedule-I of Wild Life (Protection) Act, 1972 which are afforded the maximum protection.

3. The Government is also giving rewards to people who provides information leading to wild animals poaching and detection of Wild Life Offences etc.

4. Wide publicity has been caused through extension and mass media about the importance of such rare and endangered species.

5. The Forest Officials are keeping constant vigil, through patrolling, intelligence system to ensure proper protection to these rare animals.

**VETERINARY HOSPITALS IN ERDANDI AND RATNAPUR VILLAGES IN KARIMNAGAR DISTRICT**

17-

8060-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state:

(a) whether it is a fact that there is no Veterinary Hospital in Erdandi and Ratnapur Villages in Karimnagar District; and

(b) if so, the action taken by the Government in this regard?

A-(a) Yes, Madam.

(b) Since Erdandi Village of Ibrahimpatnam Mandal is served by nearest Rural Livestock Unit, Varshakonda and

Ratnapur Villages of Malapur Mandal is served by nearest Rural Livestock Unit, Sirpur, the question of taking any action does not arise.

### VETERINARY HOSPITAL BUILDING IN MANNEGUDEM VILLAGE, KARIMNAGAR DISTRICT

18-

8121-Q-Smt. Komireddi Jyothi Devi:- Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state:

(a) whether it is a fact that the construction of Veterinary Hospital building in Mannegudem Village of Maidpalli Mandal, Karimnagar is incomplete; and

(b) if so, whether the Government will sanction funds to complete the same?

A-(a) No, Madam - the construction of building is completed.

(b) Does not arise.

### VETERINARY HOSPITAL IN VEMPET VILLAGE, KARIMNAGAR

19-

8276-Q-Smt. Komireddy Jyothi Devi:- Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state:

(a) whether it is a fact that there is no Veterinary Hospital in Vempet Village, Metpalli Mandal of Karimnagar District; and

(b) if so, the steps taken by the Government to construct the same?

A-(a) Yes, Madam.

(b) Does not arise.

### VETERINARY HOSPITAL IN KALVAKOTA VILLAGE, KARIMNAGAR

20-

8284-Q-Smt. Komireddy Jyothi Devi:- Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state:

(a) whether it is a fact that there is no Veterinary Hospital in Kalvakota Village in Maidpally Mandal of Karimnagar District; and

(b) if so, the steps taken by the Government to construct the same?

A-(a) Yes, Madam.

(b) Does not arise.

### నియమముల సమితి తుది నివేదిక సమర్పణ మరియు ఆమోదము

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to present the Final Report of the Committee on Rules embodying the recommendations of the Committee on Ethics.

Mr. Speaker:- The Final Report presented.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That this House agrees with the recommendations contained in the Final Report of the Committee on Rules."

Mr. Speaker:- Motion moved. The question is:

"That this House agrees with the recommendations contained in the Final Report of the Committee on Rules."

(Pause)

The motion was adopted.

## జీరో అవర్

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇది యువజన సర్వీసుల శాఖమంత్రిగారికి చెందినది. మంత్రిగారు సభలో లేనట్లున్నారు. ముఖ్యమైన సబ్జెక్ట్.

మిస్టర్ స్పీకర్:- మీ పార్టీకి 3 మినిట్స్ ఉంది. ఇంపార్టెంట్ కాని ఏదయినా కానీ వేరే మంత్రిగారు నోట్ చేసుకుంటారు.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:- రాష్ట్రానికి రూ. 5 కోట్లు నష్టం జరిగింది. అందుకే ఇది చాలా ముఖ్యమైనది. ముఖ్యమంత్రి యువశక్తి పథకం అని 1996లో ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన చేసేటప్పుడు మేము చెప్పడం జరిగింది. పచ్చ చొక్కాల తమ్ముళ్ల కోసం ఈ పథకం పెడుతున్నారు కానీ రాష్ట్రంలో గల కోట్లాది మంది యువకులకు ఉపాధి కల్పించే పథకం కాదని చెప్పడం జరిగింది. ఈ రోజు 'ఈనాడు' పత్రికలో జాడలేని 576 సి.ఎం.ఇ.వై. యూనిట్స్ అని వ్రాయడం జరిగింది. ఆ రోజు సి.ఎం.గారు ఈ ప్రకటన చేసినప్పుడు చర్చలో పాల్గొంటూ మా పార్టీ తరఫున మా లీడర్ చెప్పడం జరిగింది. ఈ పథకానికి ప్లాన్‌లో డబ్బు పెడుతున్నారా, ఎట్లా ఆర్థిక వనరులు సమీకరిస్తారు అని అడగడం జరిగింది. మేము అనుకున్నట్లుగా, రాష్ట్ర ప్రజలు అనుకున్నట్లుగా అందరూ అనుకున్నట్లుగా డి.ఆర్.డి.ఎ. క్రింద కొంత భాగాన్ని, డిస్ట్రిక్ట్ ఎస్.సి. కార్పొరేషన్ క్రింద కొంత, బి.సి. కార్పొరేషన నుంచి కొంత డబ్బు పెట్టి సి.ఎం. యువశక్తి పథకం అని పెట్టి 1996-97లో 6,972 యూనిట్స్‌ని శాంక్షన్ చేశారు. నిజంగా అవి అమలు జరుగుతున్నాయా, లేదా? గ్రౌండ్ లెవెల్‌లో రియాలిటీస్ గురించి ...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- పార్టీకి 3 మినిట్స్ క్షైం.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:- ఇది చాలా ముఖ్యమైనది. రూ.5 కోట్లు దుర్వినియోగం అయింది. మంత్రిగారు డబ్బు తినేస్తుంటే ఎట్లా?

Mr. Speaker:- You come under different head. You cannot utilise zero hour for everything.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:- ఎ.పి.పి.సి కి. రూ. 1.5 లక్షలు ఇచ్చి ప్రభుత్వమే సర్వే చేయించింది. ఆ సర్వే రిపోర్ట్‌లో విచిత్రంగా తేలింది. అందులో 576 యూనిట్స్ అసలు కనిపించకుండా పోయాయని వచ్చింది. 1998-99లో అసలు యూనిట్లు ఏర్పాటు కాలేదని వచ్చింది. మంత్రిగారు మా జిల్లాకు వచ్చారు. అక్కడ ఆయన ఏం ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారో కానీ జియాలజిస్టు రామాంజనేయులుని 1998-99కి డిస్ట్రిక్ట్ యూత్ కో ఆర్డినేటర్‌గా వేశారు, కావలసిన యూనిట్స్‌ని ఎంపిక చేసినప్పుడు ప్రభుత్వ గైడ్‌లైన్స్‌ని

పూర్తిగా నిర్లక్ష్యం చేసి, అన్నీ తెలుగు తమ్ముళ్ళకే ఇచ్చారు. అందులో ఒక మండలంలో 17 యూనిట్స్ శాంక్షన్ చేస్తే ఒక్క రెవెన్యూ విలేజిలోనే 11 యూనిట్స్ ఇచ్చారు. ఇది రికార్డులో ఉంది. తెప్పించుకోమనండి. మైదుకూరులో 17 యూనిట్స్ శాంక్షన్ చేస్తే, ఒక్క రెవెన్యూ విలేజిలోనే 11 యూనిట్స్ ఇచ్చారు. అక్కడ డిస్ట్రిక్ట్ యూనిట్ ఆఫీసర్స్ ఎవరయితే ఉన్నారో వారు చెప్పారు. మంత్రిగారు యూనిట్‌కి రూ. 10 వేలు తెమ్మని అన్నారని చెప్పారు. మిగతా జిల్లాలలో కూడా – ప్రకాశం, నెల్లూర్లులలో కూడా జరిగింది. వారంతా చెబుతున్నారు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Ravindra Reddy garu, you are a senior member. This is Zero Hour. If you want to raise, you raise it. Don't make allegations without following rules.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వాస్తవాలు చెబుతన్నాము. ఎంక్వయిరీ వెయ్యండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:– సి.ఎం.వాటా ఎంతో చెప్పమనండి.

Mr. Speaker:- There are certain guidelines under which you can raise allegations also. You follow them. This is Zero Hour. I am not preventing anyone. But you follow the procedure. I will allow you.

(Interruptions)

I am following the proceedings. This is Zero Hour. Three minutes to each party. You utilise the time. If you want to discuss in detail you give notice.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– వారే అంటున్నారు. ఆ యూత్ కో ఆర్డినేటర్ ఎవరయితే గవర్నమెంట్ నియమించిందో, వారే అంటున్నారు. మంత్రిగారు యూనిట్‌కి రూ.10 వేలు తెమ్మని అన్నారని. ఈనాటికీ గ్రౌండ్ అయినట్లు లేదు. నేను, గాదె వెంకట రెడ్డిగారు కంప్లయింట్ చేశాము. నెల్లూరులో మేము కంప్లయింట్ చేస్తే కలెక్టర్ అన్నీ నిలిపివేస్తూ ఆదేశాలిచ్చారు. దాని మీద సమగ్రంగా విచారణ చేయిస్తారా? ఎవరు దోషులో తేల్చాలి. అధికారులా లేకపోతే మంత్రిగారా దోషి అనేది విచారిస్తారా?

Mr. Speaker:- Is there anything from the Government? We have to follow certain guidelines.

(Interruptions)

Yes, you are at liberty to raise any issue. You follow different pattern. There are rules under which you can raise the issues.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- గౌరవ సీనియర్ సభ్యులు చెప్పినవి నేను వివరంగా నోట్ చేసుకున్నాను. ఎగ్జామిన్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- సుబ్బరాజుగారూ,

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఏం ఎగ్జామిన్ చేస్తారు?

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- ఇది ఉన్నత విద్యాశాఖకు చెందినది.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- O.K., give it to me. I will send it to the Government. O.K., you give in the form of petitions. This in Zero Hour.

శ్రీ కె. సుబ్బరాజు:- ఈ రాష్ట్రంలో గల వేలాది మంది ...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- ఈ రోజు క్రొత్తగా మళ్ళీ సెలెక్ట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఐ డోంట్ ఎలవ్. సుబ్బరాజుగారూ చెప్పండి.

శ్రీ కె. సుబ్బరాజు:- వేలాది మంది జూనియర్, డిగ్రీ కాలేజీలలో ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నిరుద్యోగ యువకుల పేర్లు చెప్పుకుని లంచాలు మింగుతున్నారు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- మా ఆవేదన అర్థం చేసుకోండి.

Mr. Speaker:- Yes, I will forward it to the Government. This is not correct. You come in another form. I called Sri Subba Raju garu.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మంత్రిగారు నిరుద్యోగుల పేర్లతో ....

Mr. Speaker:- You come in another form. You give notice. I will admit it. Please give notice under different head. I will admit.

(Interruptions)

I am sorry, during Zero Hour you have to follow certain guide lines. I don't permit anything. He raised the issue. I permitted. If you want to discuss you give notice under different head.

12.00 మ. (At this juncture, Members from the Congress Party rushed in to the well of the House.)

This is very bad. I don't permit you. I will go according to the rules. Three minutes time to each party will be given. If you want to discuss the subject then you give notice under different head. You cannot take everything for granted. I don't allow this type of behaviour. The zero hour cannot be misutilised. Please take your seats.

(Interruptions)

O.K., you stand like that but I will not yield to you. Zero hour has to be utilised by each and every party. Let the other parties utilise their opportunity. People are observing the proceedings.

(Interruptions)

Sri P. Janardhan Reddy:- We are asking for justice.

Mr. Speaker:- Yes, you give notice under different head and I will admit the same. During zero hour I will not allow you to prolong the issue.

Sri T. Jeevan Reddy:- Please come to our rescue. We want enquiry.

Mr. Speaker:- I will come to your rescue for good things but not for bad things. if you are so particular to discuss it then give notice I will admit and bring it for discussion.

(Interruptions)

Don't stall the proceedings. If you continue to behave like this then I will have to adopt different methods to run the zero hour. I will stick to my procedure. The people are observing the proceedings.

(Interruptions)

Switch off the cameras.

(Interruptions)

I have permitted Dr. D.L. Ravindra Reddy to raise the issue during zero hour. I don't yielde to any pressures. If you allow me to run the House I will run the House.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- హౌస్ కమిటీ వేయండి సర్·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- ఇంత· పెద్ద సమస్య ఉంది సర్· కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి·

Mr. Speaker:- During zero hour no allegation should be made. There is a bulletine, go through it first.

Sri G. Muddukrishnama Naidu:- We have gone through it.

(Interruptions)

Mr. Speaker:- The cameras are under my control. You are speaking about the democratic systems but you don't follow the democratic systems. I am not denying the opportunity to you but you give notice under different head which I will admit. The Government will reply, every thing will go smoothly. Obstructing the proceedings is not correct. Let us follow the procedures.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చెబుతున్నారు సర్.

శ్రీ డి. నాగేందర్:- మేము వెళ్ళిపోతాము సర్. మీరు మా డెస్క్‌కి రండి సర్.

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి:- ఫర్దర్‌గా సెలక్షన్స్ జరుగుతున్నాయి సర్. అవి కూడా దుర్వినియోగం అవుతాయని చెబుతున్నాము.

Mr. Speaker:- O.K., you give notice under different head. I don't understand as to why you are obstructing the proceedings. During question hour you have taken one hour, in zero hour you will take one hour. Every hour you wanted to misutilise.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- కోట్ల కోట్ల రూపాయలు కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. (పేపర్ క్లిప్పింగ్ పట్టుకుని స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి) పేపర్లలో వచ్చింది. చూడండి. ఇంతకన్నా ఏం కావాలి? హౌస్ కమిటీ వేయండి.

Mr. Speaker:- You should allow other Members to raise certain issues.

(Interruptions)

I am sorry! Jeevan Reddy garu, you are an advocate. You give notice. Why do you stall the proceedings without following the procedure? Why don't you give notice and ask for the discussion?

శ్రీ. డి.ఎస్. రెడ్యానాయక్:- ఎంక్వయిరీ వేయించండి. కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. ప్రజల గురించి మేము మాట్లాడుతుంటే టి.వి.లు ఆపు చేయించారు. ఏమి న్యాయం?

Mr. Speaker:- What is this?

12.10 మ. శ్రీ టి. జీవన్‌రెడ్డి:- టెండర్స్‌లో కూడా కాజేస్తారు.

Mr. Speaker:- You cannot get mike on pressure.

(Interruptions)

What is your protest? People will laugh at us.

(Interruptions from Sri D. Nagender)

Mr. Nagender! you are not the only Member in the House. There are 294 M.L.As., and I have to justify all the Members.

Sri E. Pratap Reddy:- Please come to our rescue.

Mr. Speaker:- If you go according to the systems then I will come to your rescue. I will go according to the systems. I am not here to support the bad systems. You give notice in another form, I will make the Government to answer. But this is not the way to behave.

Sri P. Janardhan Reddy:- Give us mike, we will express our protest.

Mr. Speaker:- What is you protest? There should be some meaning to it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్‌లో మా పార్టీ తరపున రవీంద్రారెడ్డిగారు యిష్యూను రెయిజ్ చేశారు. సుమారు 576 సియంఇవి యూనిట్స్ వాడ లేకుండా వుందని వారు చెప్పారు. సుమారు రూ. 45 కోట్లు దుర్వినియోగం జరిగిందని కూడా వారు చెప్పడం జరిగింది.

Mr. Speaker:- This is also a bad habbit. I can understand the difference between the allegation and a supplementary.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అన్నీ బ్యాడ్ పాయింట్స్ అని అంటున్నారు. మంచి పాయింట్స్ ఏవో చెప్పండి. నేర్చుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు యివ్వండి. డిస్కషన్‌కు ఎలా చేస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నా సబ్మిషన్ వినండి. సంబంధిత మంత్రిగారు ఉన్నప్పుడు [illegible] పాటు దుర్వినియోగం జరిగింది. దీనికి నేరుగా సభకు చెప్పవచ్చు. మళ్ళీ ఎంక్వయిరీ చేస్తాము అనడం దొంగ చేతికి తాళం చెవి యిచ్చినట్లుగా వుంది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు)

మంత్రిగారు యిన్‌వాల్వ్ అయ్యారు. మంత్రిగారు కోఆర్డినేటర్స్ నుండి డబ్బు తెమ్మన్నట్లుగా పత్రికల్లో క్లియర్‌గా వచ్చింది.

**Mr. Speaker:- Which rule has permitted you to make allegation against the Member?** మ్యాక్ యివ్వమని అడుగుతున్నారు. ఏమిటో చెప్పండి. **Is it a parliamentary democracy? What is this? Don't speak about other things. If you follow the procedure, I will cooperate with you.**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది నిరుద్యోగులకు సంబంధించిన అంశం. ఎంతోమంది నిరుద్యోగులు ఎంతో ఆశపడి యూనిట్స్ వస్తాయనుకుంటే, అలా జరగకుండా వారి నుండి కూడా లంచాలు అడుగుతే ఈ ప్రభుత్వంలో న్యాయం ఎక్కడ జరుగుతుంది? దయచేసి ఈ అంశానికి సంబంధించి అర్ధగంట చర్చకు అనుమతించండి.

మిస్టర్ స్పీకర్:- నోటీసు యివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము నోటీసు యిస్తాము. తమరు ఎలా చేయండి.

మిస్టర్ స్పీకర్:- నోటీసు యివ్వండి. ఇంకా చర్చ ఎందుకు? సుబ్బరాజుగారూ, మాట్లాడండి.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది రాష్ట్రంలో వున్నటువంటి వేలాది ప్రైవేటు జూనియర్ కళాశాలలకు, ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు సంబంధించినటువంటి అధ్యాపకులకు సంబంధించిన అంశం. ఈ రోజు ఎ.యు.టి.ఎ. (ఔటా), జెసిఎల్ఎ అసోసియేషన్స్ వారు చలో హైదరాబాదు పేరుతో యిక్కడకు రావడం జరిగింది. వేలాదిమంది లెక్చరర్స్ నేడు హైదరాబాదుకు వచ్చారు. ఈ రాష్ట్రంలో క్రొత్తగా రాష్ట్రప్రభుత్వం జూనియర్, డిగ్రీ కళాశాలలను గవర్నమెంట్ తరపున ఏర్పాటు చేయని విషయం అందరికీ తెలుసు.

గవర్నమెంట్ అనుమతి పొంది చట్టం ప్రకారం కావలసిన అన్ని ఫెసిలిటీస్ కల్పించిన విద్యా సంస్థలకు ప్రభుత్వం గ్రాంట్ యిన ఎయిడ్ మంజూరు చేయని పరిస్థితి వుంది. 1.3.1985 తరువాత – ఇప్పటికి 14 సంవత్సరాలుగా – వేలాదిమంది లెక్చరర్స్‌గా పనిచేస్తూ చాలీచాలని జీతాలతో, నామమాత్రంగా వస్తున్న జీతాలతో తమ సర్వీసులను కొనసాగిస్తున్న పరిస్థితి వుంది. [illegible] ప్రధానాంశం. [illegible] కోసం, అన్‌ఎయిడెడ్ [illegible] జీతంలో, పనిచేసే [illegible] ఈ లెక్చరర్స్‌కు [illegible] గ్యాంగ్ కూలీలకు. మజ్దూర్లకు [illegible] యిస్తున్న దశలో, ఈ యొక్క అధ్యాపకులుగా వున్న వారికి చాలీచాలని జీతాలు యిస్తూ వెట్టిచాకిరీ చేయించుకునే దుర్మార్గమైన పరిస్థితి వున్నది. ఈ యొక్క ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలలకు గ్రాంట్ యిన్ ఎయిడ్ మంజూరు చేసి, అధ్యాపకుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వున్నది. పార్ట్‌టైమ్ లెక్చరర్ల స్థితిగతులు ఆందోళనకరంగా వున్నాయి. అనేకమంది లెక్చరర్స్ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వుంది. [illegible] ఆత్మహత్యకి సిద్ధమవుతున్న పరిస్థితి వుంది. 1985 నుండి యిప్పటివరకు ప్రభుత్వ అనుమతితో స్థాపించబడిన కళాశాలలకు (జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలకు) గ్రాంట్ యిన్ ఎయిడ్ మంజూరు చేయవలసిందిగా, లెక్చరర్స్ సర్వీసులను రెగ్యులరైజ్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (అవంతి):– అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలోని అన్ ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ ధర్నా చేస్తున్నారు. ఇవి ప్రభుత్వ అనుమతితో స్థాపించబడిన కళాశాలలు. ఈ యొక్క అన్ ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్స్ వయసుమీరిపోయి, వేరే ఉద్యోగావకాశాలు లేక అతి తక్కువ జీతాలతో బ్రతుకుతున్నారు. ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారిని రెగ్యులరైజ్ చేయాలనే జీవో వుంది. 1985 లో స్థాపించబడిన ప్రైవేటు కళాశాలలకు యింతవరకు గ్రాంట్ యిన్ ఎయిడ్ లభించకపోవడం అన్యాయం. వేలాది మంది అధ్యాపకుల జీవితాలు దుర్భరంగా వున్నాయి. వీరి సర్వీసులు రెగ్యులరైజ్ కాక, అతితక్కువ జీతాలతో వారు కార్మికులకంటే కనాకష్టంగా జీవిస్తున్నారు. ఈ ప్రభుత్వ అనుమతితో స్థాపించబడిన కళాశాలలే కనుక, ప్రభుత్వం దయతో జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలకు గ్రాంట్ యిన్ ఎయిడ్ మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. 10 ఏళ్ళ పైగా పని చేస్తున్న అధ్యాపకుల విషయంలో, వారికి వయసు మీరడం వల్ల వేరే ఉద్యోగాలు చేసే అర్హతకూడా లేనందున, కళాశాలలకు గ్రాంట్ యిన్ ఎయిడ్ మంజూరు చేసి, అధ్యాపకుల సర్వీసులను రెగ్యులరైజ్ చేసి, వారి జీవితాలను కాపాడవలసిందిగా కోరుతున్నాను. వారు – అధ్యాపకులు – సర్వీసును కోల్పోకుండా రూల్స్ ఫ్రేమ్ చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. అందువల్ల ప్రభుత్వం తక్షణమే చర్యలను చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- (ఉన్నత విద్యాశాఖా మంత్రిణి) అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కె. సుబ్బరాజు, శ్రీ డి. రాజగోపాల్ చెప్పింది నోట్ చేసుకున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం.టి. చౌహాన్ (దేవరకొండ):- నోట్ చేసుకోవడం కాదు, జవాబు చెప్పమనండి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- జీరో అవర్‌లో ఇంతకంటే ఎక్కువ ఏమి ఆన్సర్ ఎక్స్‌పెక్ట్ చేస్తారు? సమాచారం నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ బులకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ):- అధ్యక్షా, వేలాది మంది లెక్చరర్స్ వున్నారు. వారిని పిలిచి మాట్లాడమనండి.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో అంతకంటే ఆన్సర్ రాదు. అమానుల్లాఖాన్‌గారూ, మాట్లాడండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం.టి. చౌహాన్:- నోట్ చేసుకున్నామంటే ఎలా? లెక్చరర్స్ యొక్క డెలిగేషన్‌తో మాట్లాడమనండి.

(సి.పి.ఐ., సి.పి.ఐ.(యం)కు చెందిన గౌరవసభ్యులు తమ స్థానాలను వదలి ముందుకు వచ్చి లెక్చరర్స్ డెలిగేషన్‌తో మాట్లాడవలసిందిగా కోరసాగారు)

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- జీరో అవర్‌లో గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ప్రభుత్వం అప్పటికప్పుడు ఆన్సర్ యివ్వాలనే రూల్ ఏమీ లేదు. గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

మిస్టర డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారూ, వన్ వీక్‌లో రిప్లయ్ పంపించండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- ఏమి చేయాలనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. నోట్ చేసుకోవడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నోట్ చేసుకున్నామని అన్నారు కదా· దయచేసి కూర్చోండి· అమానుల్లాఖాన్‌గారూ, మాట్లాడండి·

శ్రీ డి· రాజగోపాల్:— లెక్చరర్స్ డెలిగేషన్‌తో మాట్లాడి, వారిని కాపాడమనండి·

12·20 మ· | మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— వన్ వీక్ లోపల రిప్లయ్ ఇస్తారండి·

(సి·పి·ఐ· మరియు సి·పి·ఎం· సభ్యుల నుండి అంతరాయం)

ప్లీజ్ కూర్చోండి· ప్రతిభాభారతిగారూ, డెలిగేషన్ పిలిచి డిస్కస్ చేస్తారా?

శ్రీమతి కె· ప్రతిభాభారతి:— సార్, నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చెప్పడం జరిగింది· వారు ఏదయితే ఇష్యూ రేయిజ్ చేశారో, దానిని నోట్ చేసుకోవడం జరిగింది· ప్రభుత్వం దేని కొరకు నోట్ చేసుకొంటుంది అధ్యక్షా· అన్నీ క్షుణ్ణంగా పరిశీలించడానికే కదా!

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— వన్ వీక్ లోపల రిప్లయ్ ఇవ్వండి·

(అంతరాయం)

శ్రీ డి· రాజగోపాల్:— వారిని పిలిపించి, మాట్లాడమనండి·

శ్రీ ఎం· టి· చౌహాన్:— వాళ్ళంతా ఇప్పుడు హైదరాబాద్ వచ్చారండి· పిలిపించి మాట్లాడమనండి·

శ్రీ జె· రంగారెడ్డి:— చాలా సంవత్సరాల నుండి వస్తున్న సమస్య ఇది· ఇప్పటికిప్పుడు వచ్చిన సమస్య కాదు·

శ్రీ గాదె వెంకటరెడ్డి:— నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు· ఒక విషయం మాత్రం మనవి చేయదలచుకున్నాను· జీరో అవర్‌లో సమస్యలు లేవనెత్తినప్పుడు, నోట్ చేసుకొన్నానని అధికార పక్షం వారు చెప్పడం కరెక్టు కావచ్చు· కాని ఒక మాట మనవిచేస్తున్నాను· రాష్ట్రం మొత్తం మీద జూనియర్, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ క్రింద జీతాలు చెల్లించడం లేదని, సర్వీస్ రూల్స్ అమలుచేయడం లేదని ఆందోళన చేస్తున్నారు· రాష్ట్రంలో ఇది ఒక ఉద్యమంగా వచ్చింది· ఫలో అసెంబ్లీ ర్యాలీ కూడ నిర్వహించాలనుకొంటున్నారు· వారి రిక్వెస్ట్‌ను కన్సిడర్ చేస్తున్నామని చెప్పండి· Government has got a right to examine the issue. మేము పిలుస్తాం, వర్గాలకు అహ్వానిస్తాం, సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడంలో తప్పేమిటి? I don't think that there is anything wrong. నేను మీ ద్వారా

మంత్రిగారికి మనవిచేసేదేమిటంటే మేము మిమ్మల్ని బలవంతం చేయడం లేదు. వాళ్ళ డిమాండ్లలో న్యాయమైనవి ఉంటే అంగీకరించండి, న్యాయమైనవి కాకపోతే తీసివేయండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- సార్, జీరో అవర్ అంటే ఏదైన సమస్యను సభ దృష్టికి తద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం. రెస్పాన్సిబుల్ గవర్నమెంట్‌గా ఏమి చేయాలో అది చేస్తాం. అది మీకు తెలుసు, అందరికీ తెలుసు. అయితే ఈ పట్టు దేని కోసం ఆన్సర్ కావాలంటే He could raise in another form. మనకు రూల్స్ చాల ఉన్నాయి. ఆ రూల్స్ ప్రకారం రావచ్చు. సభా సమయాన్ని వృథా చేయడం కాదు కదా!

(సి.పి.ఐ. మరియు సి.పి.ఎం. సభ్యులు తిరిగి అంతరాయం కల్గించసాగారు)

శ్రీ డి. రాజగోపాల్:- నో ... నో ... నో ... వారిని చర్చలకు పిలిపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వన్ వీక్ లోపల రిప్లయ్ ఇస్తారండి. ప్లీజ్ వినండి. బి.ఎ.సి.లో స్పీకర్‌గారు ఏమి చెప్పారు ... జీరో అవర్‌లో రేయిజ్ చేసిన ఇష్యూస్ మీద ఒక వారం లోపల ఆన్సర్స్ ఇవ్వమని చెప్పారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చంద్రాయణగుట్ట):- డెలిగేషన్ హైదరాబాద్‌కు వచ్చిందండీ. మినిస్టర్ ఛాంబర్స్‌లో వారిని పిలిపించి, మాట్లాడమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- They can seek an appointmnet with the Minister.

(అంతరాయం)

శ్రీ జె. రంగారెడ్డి:- ఇది బర్నింగ్ ఇష్యూ సార్. చర్చలకు పిలిపించండి.

శ్రీ ఎస్. వెంకటవీరయ్య:- ఇప్పుడే సమాధానం చెప్పమనడం లేదు. వాళ్ళతో మాట్లాడమంటున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (పాలేరు):- వారితో అంతా పిలిచి, డిస్కస్ చేస్తారమ్మా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, సభలో వారు రేయిజ్ చేసిన అన్ని విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. సభలో రేయిజ్ చేసినవే కాకుండా, వారు ఏదైనా రిప్రెజెంటేషన్స్ ఇచ్చినా, వాటి మీద కూడ డెలిగేట్స్‌ని పిలిచి మాట్లాడాం. ఇప్పుడు వారు ఏదయితే చెప్పారో, దాన్నిని నోట్ చేసుకోవడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, మీరు డ్వెరక్ట్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోట్ చేసుకొన్నానని అంటున్నారు కదా!

(అంతరాయం)

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, అందరికీ సమాధానం కావాలంటే బోలెడు రూల్స్ ఉన్నాయి. వాటి క్రింద అయినా నోటీసు ఇవ్వవమ్మ. Why do they waste time of the august House?

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- సార్, పాయింటాఫ్ ఆర్డర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్‌లో పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటండీ?

శ్రీ జె. రంగారెడ్డి:- చర్చలకు పిలిచి, మాట్లాడుతాం అని ఒక్క మాట చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమ్మా, ప్రతిభా భారతిగారూ, పిలిపించి మాట్లాడండి పిలిచి, సమస్య తేల్చుకోండి. తప్పు ఏమి ఉంది?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- సార్, గౌరవ సభ్యులు ఏదయితే రేయిజ్ చేశారో దానిని నోట్ చేసుకోవడం జరిగింది. వారు సభలో చెప్పిన ఇస్యూస్ మీదనే కాకుండా, విడిగా రిప్రజెంటేషన్స్ ఇచ్చినప్పుడు, పిలిపించి, చర్చించిన సందర్భాలు ఏన్నో ఉన్నాయి. ఈ ఇస్యూలో కూడ వారు రిప్రజెంటేషన్ ఇచ్చినట్లయితే, అవన్నీ కూడ పరిశీలించడం జరుగుతుంది. ఇంకా ఏమీ కావాలి సార్?

శ్రీ ఎం.టి. చౌహాన్:- వారిని పిలిపించి మాట్లాడి, సమస్య తేల్చమనండి.

12.30 మ. శ్రీ డి. రాజగోపాల్:- వాళ్లని పిలిచి మాట్లాడమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాళ్లని పిలిచి మాట్లాడతారండి. చెప్పేరు మాట్లాడతానని.

శ్రీ పి. రామస్వామి (మహరాజ్‌గంజ్):- అధ్యక్షా, ఇంతకుముందు ఈ హౌసులో ఈ విషయం చెప్పడం జరిగింది. బాధాకరమ్మైన విషయం మరొసారి చెప్పే పరిస్థితి వచ్చింది. ఇది మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మరియు పోలీసు యంత్రాంగానికి సంబంధించింది. 15-16 సంవత్సరాల నుంచి మన రాష్ట్రంలో ఎంప్లాయిమెంటు మీద బ్యాన్ వుంది. మరొపక్క ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలు నడుస్తున్నాయి. వాళ్లు అభ్యర్థులను నమోదు చేసుకుంటున్నారు. మరి ఉద్యోగాలు యివ్వనపుడు వారి పేర్లను ఎందుకు నమోదు

చేసుకుంటున్నారు? పెద్ద పెద్ద లైనుల్లో నిలబడి వాళ్ళు తమపేర్లు నమోదు చేసుకుంటున్నారు అయితే వయస్సు దాటిపోయే వరకూ వారికి ఉద్యోగాలు రావడం లేదు. ఏజ్ బార్ అయిపోయాక వాళ్ళు ఎటు పోవాలో రాష్ట్ర ప్రభుత్వం చెప్పే పరిస్థితిలో లేదు. బ్యాన్ ఉన్నపుడు వాళ్ళ పేర్లను ఎందుకు రిజిస్టర్ చేసుకుంటున్నారు? వాళ్ళు ఎక్కడకు పోవాలో మార్గం తెలియని పరిస్థితిలో ప్రభుత్వం ఏమి చేస్తోంది. టెక్నికల్ వాళ్ళయితే ఏ ఆటోనో, రిక్షానో నడుపుకుని బ్రతుకుతున్నారు. కాని చదువుకున్న వాళ్ళు ఎంప్లాయిమెంటు అర్హత ఉన్నవాళ్ళు ఉద్యోగాలు లేక రోడ్ల మీదకు వచ్చి ఏ టెలిఫోను బూత్‌నో లేక టిడ్‌క్యాప్ బూత్‌నో పెట్టుకుని స్వయం ఉపాధితో రన్ చేసుకుంటూవుంటే పోలీసు వాళ్ళు, మునిసిపల్ కార్పొరేషను వాళ్ళు బూత్‌లు పెట్టడానికి వీలులేదని అడ్డుకుంటున్నారు. ఉద్యోగాలు ప్రభుత్వం యివ్వలేని పరిస్థితిలో వారు ఏవిధంగా బ్రతకాలి? ఈ రాష్ట్రంలో, దేశంలో పుట్టిన వారికి మరి హక్కులేదా? వాళ్ళు తమ యిష్టారాజ్యంగా ఎమ్మెల్యే చెప్పినప్పటికీ వినకుండా బీదవారిని హెరాస్ చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. దీనికి పరిష్కారం ఏమిటో చెప్పమని మీ ద్వారా కార్పొరేషను వారిని, పోలీసు యంత్రాంగాన్ని అడుగుతున్నాను వాళ్ళు బ్రతకాలా వద్దా? మరి బీదవాళ్లను బాగు చేస్తామని చెబుతూ ఈ విధంగా చేయడం ఏం పద్ధతి? ఇది మోసం, దగా, అబద్ధం. వారు వేరే రాష్ట్రాలకు పోవాలా? నేపాల్, ఒరిస్సాలనుంచి వచ్చి టెంపరరీగా చలికాలంలో జీవనార్థం కోసం ఉలెన్ బట్టలు అమ్ముకునే వారికి మార్గం చూపిస్తున్నాము. కాని మన రాష్ట్రంలోను, సిటీలోనూ పుట్టిన వారికి లేకపోతే వారు ఎలా బ్రతుకుతారు?

రెండవది, ఇంతకుముందు హైకోర్టులో ఒక కేసు వేశారు. కేసు నడిచింది. హైకోర్టు వారు రూ. 20 వేలు కట్టాలని తీర్పు యిచ్చారు. మునిసిపల్ కార్పొరేషన్‌లో ఈ విధంగా లైవ్‌లీహుడ్ కోసం రూ. 20 వేలు జమ చేయాలని చెబితే, చాలామంది కట్టడం జరిగింది. వారికి పరిష్కార మార్గం చూపించలేదు. ఫుట్‌పాత్‌లపై ఎన్‌క్రోచ్‌మెంట్సు ఉండ కూడదన్నారు. మరి వారు ఎక్కడకు పోతారు? వాళ్ళు బ్రతకాలా వద్దా? దీనికి ప్రభుత్వం ఏ పరిష్కారమార్గం ఆలోచిస్తుంది?

ఇకపోతే, నా నియోజకవర్గంలో చాలా మంది ఫుట్‌పాత్‌ల మీద వున్నారు. సుల్తాన్ బజారులో కొంత స్థలం వుంది. దానిని వారికి ఎలాట్ చేస్తే దానిని వారు గరీబ్ మార్కెట్‌గా కట్టుకుని వ్యాపారం చేసుకుంటారు. వారికి ఆ విధంగా వ్యాపారం చేసుకునే హక్కు వుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వారికి ఈ సహాయం చేయాలని, పోలీసు వారు హెరాస్ చేయకుండా చూడాలని మీ ద్వారా హోం మినిస్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, నేను నోట్ చేసుకున్నాను. అధికారులతో మాట్లాడతాను.

శ్రీ పి. రామస్వామి:- నోట్ చేసుకుంటాను. ఆలోచిస్తాను. పరిశీలిస్తాను అంటూ పాత డైలాగ్సు చెబితే ఎట్లా? సూటిగా చెప్పాలి. పేదవాళ్లను హెరాస్ చేస్తున్నారు. వాళ్ళు

బ్రతకాలా వద్దా? వాళ్ళు వచ్చి మా మీద పడుతున్నారు· ప్రభుత్వానికి బాధ్యత లేదా? They are all citizens of Andhra Pradesh. They have got a right to their livelihood. You are forgetting it. It is our duty to look after their welfare.

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, జీరో అవర్లో యిష్యూ రెయిజ్ చేశారు· నేను విషయం ఏమిటో తెలుసుకోవాల్సి వుంటుంది· రాసుకున్నాను· ఇంతకన్నా ఏం చెబుతాను?

శ్రీ పి· రామస్వామి:– ఇంతకుముందు హౌసులో చెప్పాము· చాలా స్పష్టంగా·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టరుగారు మీతో మాట్లాడతారు· మిమ్మల్ని పిలిచి మాట్లాడతారు·

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– సార్· ఇది మునిసిపల్ అడ్మినిస్ట్రేషనుకు సంబంధించింది· సిటీ అంతా రోడ్ వైడెనింగ్ అయ్యింది· ఫ్లైఓవర్ బ్రిడ్జిలు వస్తున్నాయి· చాలా మంచిగా న్యూ సిటీ అవుతోంది· కాని ఓల్డ్ సిటీలో 1986 నుంచి రోడ్డు వైడెనింగు కాలేదు· దారుషాపి, మీరాలం వరకు రోడ్డు వైడెనింగు చేస్తారని న్యూస్ పేపర్లలో వచ్చింది· కాని స్క్వేర్‌యార్డుకి రూ· 187 చొప్పున కాంపెన్సేషన్ యిస్తే ఆ విధంగా ల్యాండ్ ఆ రేటుకు ఎక్కడైనా దొరుకుతుందా? దాని వాల్యూ యివ్వాలి· ఎలక్షన్స్ వస్తాయని ఓల్డ్ సిటీలో చేయడానికి వస్తున్నారు· ఓనర్సు స్టే తెచ్చుకుంటున్నారు·

12·40 మ· రోడ్డు వైడెనింగ్ చేయవలసిందే· రోడ్డు వైడెనింగ్‌లో నివాసాలు కోల్పోయిన వారు ఆల్టర్నేట్ జాగా చూపవలసిందిగా లేదా మార్కెట్ వ్యాల్యూ లేదా గవర్నమెంట్ రిజిస్ట్రేషన్ వ్యాల్యూ యివ్వవలసిందిగా కోరినా యివ్వడం లేదు· సిటీలో రోడ్స్ వైడెన్ చేసే విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా అని అడుగుతున్నాను· చార్మినార్ నుండి షాలిబండ వరకు చేయవలసిన రోడ్ వైడెనింగ్ ఆగిపోయింది· కారణం డబ్బు లేదని అంటున్నారు· కులీకుతుబ్‌షా బోర్డుకు డబ్బు లేదని అంటున్నారు· రూ· 25 లక్షలు కులీకుతుబ్‌షా బోర్డులోని ఎంప్లాయీస్ యొక్క జీతభత్యాలకు ఖర్చు చేస్తున్నారు· ఎంప్లాయీస్‌ను వూరికే కూర్చోబెడుతున్నారు· కులీకుతుబ్‌షా బోర్డ్‌కు రూ· 10 కోట్లు కేటాయించవలసిందిగాను, ఓల్డ్ సిటీలోని రోడ్లను వైడెన్ చేయడం కోసం ఫండ్స్ కేటాయించవలసిందిగాను కోరుతున్నాను·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, గౌరవసభ్యులు అమానుల్లాఖాన్‌గారు చెప్పింది వ్రాసుకున్నాను· అధికారులతో చర్చిస్తాను·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, ఒక సూచన·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆఫీసర్స్‌ను పిలిపించి మాట్లాడతామని మంత్రిగారు అన్నారు· మంత్రిగారికి సూచనలు అర్థమైనాయి· మరలా చెప్పనక్కరలేదు·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- మంత్రిగారికి అంతా జ్ఞాపకమే· సిటీ ఎం·ఎల్·ఎలతో మీటింగ్ ఏర్పాటుచేయమనండి· మేము మా సూచనలు చెబుతాము·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, వ్రాసుకున్నాను· డిస్కస్ చేస్తానని చెప్పాను·

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Deputy Speaker Sir, the issue is pertaining to Quli Qutub Sha Urdu Residential School. This School was working earlier in Lad Bazar and now it is shifted to Barkas area and this School is also running a Junior College. There are two more Urdu Residential Schools i.e. one is at Ibrahimpatnam and another one is at Nalgonda. Recently, I have paid a visit to these three Schools and upon my observation, it was found that there are no teachers and the students are living under pathetic conditions and there is no proper financial management in these Schools and one Warden is looking after two Schools. These Schools are established for the purpose of promotion of Urdu in eight districts of Andhra Pradesh and Hyderabad and Nalgonda districts are among these eight districts. Therefore, through you Sir, I request the Minister for Primary Education to visit these three schools, personally, and make sure that the finances being given by the Government are spend in a proper manner and also make sure that all the basic facilities to the students are provided and whatever vacant posts are there they must be filled-in immediately. I once again, hope that the Government will look into the matter. Thank you.

శ్రీ డి· వెంకటరమణ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది· తప్పకుండా పరిశీలిస్తాము·

శ్రీమతి కె· ప్రతిభా భారతి:- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది·

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఇది టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన అంశం. ఈ ప్రభుత్వం ఈ మధ్య హైటెక్ సిటీ, బిజినెస్ స్కూల్ మొదలైనవి ప్రారంభించి కంప్యూటర్స్ గురించి పదే పదే ప్రచారం చేయడం వల్ల యువతలో అనేక ఆశలు మొలకెత్తాయి. కంప్యూటర్ కోర్సెస్ నేర్చుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలనే ఆశ లక్షలాది యువకుల్లో ఏర్పడడం జరిగింది. ఆశపోతులకు ప్రభుత్వం ఎక్కువ అవకాశం యిచ్చినట్లయింది. ఈ ప్రభుత్వం కంప్యూటర్స్ గురించి చేస్తున్న ప్రచారం వల్ల, ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి, క్రింద తరగతి వారు ఎక్కువ నష్టపోతున్నారు. క్రింది తరగతి వారు తాము సంపాదించే కూలి డబ్బుతో ఫీజులు కట్టి చదివించి తమ పిల్లవాడు కంప్యూటర్ కోర్స్ పూర్తి చేస్తే రూ. 10 వేలు సంపాదించే వుద్యోగం వస్తుందని, విదేశాలకు కూడా వెళ్ళగలుగుతాడని ఎంతో ఆశతో కంప్యూటర్ కోర్సులు నేర్పడం జరుగుతోంది. అనేక కుటుంబాలు నష్టపోవడం జరుగుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలేజెస్‌లో, ప్రభుత్వ సంస్థల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ కోర్సులు కాకుండా, ప్రైవేట్‌గా మూడు వేల కంప్యూటర్ సంస్థలు వున్నట్లు ఒక సర్వే ప్రకారం తేలింది. అదే విధంగా దాదాపు రెండు లక్షల మంది యువకులు రూ. 5 వేల నుండి రూ. 50 వేల వరకు ఫీజు చెల్లించి కంప్యూటర్ శిక్షణ పొందడం జరుగుతోంది. కంప్యూటర్ సంస్థలు ఎటువంటి పబ్లిసిటీ యిస్తున్నాయంటే వారు తమ సంస్థలో శిక్షణ పొందుతే, తమ మెయిన్ సంస్థలు పూనా, బొంబేలలో వున్నందున అక్కడకు పంపించి రూ.15 వేల జీతంలో ట్రైనింగ్ యిప్పించడం జరుగుతుందని, తదుపరి అమెరికాకు కూడా పంపడం జరుగుతుందని, సంవత్సరానికి రూ. 6 లక్షల దాకా తమ సంస్థలు సంవత్సరానికి పే : చేయడం జరుగుతుందని ప్రచారం చేయడం జరుగుతోంది. కంప్యూటర్ సంస్థలు యిటువంటి బోగస్ ప్రచారం చేయడంవల్ల అనేక కుటుంబాలు కోట్లాది రూపాయల ఫీజు చెల్లించి తమ పిల్లలను చేర్పడం జరుగుతోంది. కానీ కొన్ని కంప్యూటర్ సంస్థలు రాత్రికి రాత్రి తమ బోర్డులను ఎత్తివేయడం జరుగుతోంది. ఇటువంటి బోగస్ సంస్థలు గుంటూరు, విజయవాడ, జంటనగరాల్లో వున్నాయి. అనేక కుటుంబాలు ఈ బోగస్ సంస్థల ద్వారా నష్ట పోతున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోవడంలేదు. పోలీసు వారికి రిపోర్టు చేస్తే సాఫ్ట్ వేర్ క్రైం క్రింద నమోదు చేస్తున్నారే తప్ప యాక్షన్ తీసుకోవడం లేదు. ప్రభుత్వం వారికి ఏ రకంగా పర్మిషన్స్ యిస్తోందో తెలియదు. వారు కంప్యూటర్స్, సాఫ్ట్‌వేర్, ఫర్నిచర్, ఆఫీస్ అన్నీ అద్దెకు తీసుకోవచ్చు. అందువల్ల తెల్లారే సరికల్లా బోర్డులు పెడుతున్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ విద్యకు సంబంధించిన శిక్షణ సరిగా లేకపోవడంవల్ల, ప్రైవేటు సంస్థల ద్వారా ఉత్తమ శిక్షణ పొందాలనే ఆశతో తమ పిల్లలను చేర్పించడం ద్వారా అనేక కుటుంబాలు నష్టపోతున్నాయి. అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితులను నేను చూశాను. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుందో చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

డా. డి. శివరాం (కందుకూరు):- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం వ్యవసాయ శాఖామంత్రిగారికి సంబంధించిన అంశం. ముఖ్యమంత్రిగారు కూడా వినవలసిన అంశం. ఈ అంశం అనాదిగా దోపిడీకి గురి అవుతున్న రైతులకు సంబంధించిన అంశం. మా ఒంగోలు జిల్లా, నెల్లూరు జిల్లా వెనుకబడిన ప్రాంతాలు. ఈ ప్రాంతంలోని పొగాకు రైతులు మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా, పొగాకు వ్యాపారస్థుల ద్వారా ప్రతి సంవత్సరం దెబ్బతింటున్నారు. గత సంవత్సరం టొబాకో ప్రొడక్షన్ బాగా ఎక్కువగా వున్నదని సరియగు రేటు యివ్వలేదు. కిలో పొగాకు ధర రూ. 70 వుండగా దాన్ని రూ. 30, రూ.20 దాకా తెచ్చారు. ఈ సంవత్సరం వాతావరణం ప్రతికూలంగా వుండడం వల్ల పొగాకు దిగుబడి సగానికి సగం తగ్గిపోయింది. రేట్ యేవరేజీన రూ. 40 నుండి రూ. 45 వరకు వుంది. గత సంవత్సరం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి జోక్యంతో, వ్యవసాయ శాఖామంత్రిగారిని పంపించి, వ్యాపారస్థులతో చర్చలు జరిపించి కొంతవరకు సర్దుబాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం క్వాంటిటీ 40 నుండి 45 శాతం వరకు తగ్గింది. అయినప్పటికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో యింటర్‌ఫియర్ కాకపోవడం వల్ల రైతులకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడింది సరియగు రేటు లేకపోవడం వల్ల. సర్, ఇంకొక

12.50 విషయం కూడా మిమ్మల్ని కోరుతున్నాను. ఎ.పి. టొబాకో గ్రోయర్స్
మ. అసోసియేషన్ అనే ఒక యూనియన్ మొత్తం ఆంధ్ర రాష్ట్రం అంతటికీ సంబంధించిన యూనియన్ ఒంగోలు హెడ్‌క్వార్టర్సుగా వుంది. అవసరమైతే దానికి కొన్ని ఫండ్స్ ఇచ్చి, మార్కెట్‌లో ఇంటర్‌ఫియర్ అయి రైతులను ఆదుకోగలిగినట్లయితే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారిని అగ్రికల్చర్ మినిస్టర్‌గారిని నేను వెంటనే తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Noted for necessary action.

శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు):- స్పీకర్ సర్, నేను ప్రస్తావించబోయేది మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యుల వారికి సంబంధించింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో రెండవ పంటలు వేసిన పంటపొలాలు ఎండిపోతున్నాయి. గోదావరి డెల్టా సిస్టమ్‌లోని టెయిల్ - ఎండ్‌లో దారుణమైన పరిస్థితి ఏర్పడింది. గత 2 సంవత్సరాలుగా వర్షాలు తుఫానులవల్ల పంటలు నష్టపోయిన రైతాంగం వున్నారు. ఈ సంవత్సరం పంటలు చాలా బాగున్నాయి. ఈ పంటలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది కాబట్టి, ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. గోదావరిలో వాటర్ ఫ్లో తక్కువగా వుందని అంటున్నారు. వాటర్ ఫ్లో తక్కువగా వుందో లేక ఇరిగేషన్ శాఖలో అధికారుల వైఫల్యమే వుందో అనేది విచారణ చేయించి రైతుల పంటలను రక్షించేందుకు తగు చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా ఒకవేళ గోదావరిలో వాటర్ తక్కువగా వుంటే సీలేరు నుండి కాని, శ్రీరాంసాగర్ నుండి కాని, పోచంపాడు నుండి కాని, లేక ఏ ఇతర నదులనుండి, ఇతర రాష్ట్రమైన మహారాష్ట్రనుంచి కాని, ఒరిస్సా నుంచి కాని వాటర్ తీసుకుని రైతాంగం యొక్క పంటలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది కాబట్టి ఆ వైపు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గమైన తాళ్లరేవులోని గాజులేరు, కరప మండలాలలో పంటలు ఎండిపోతున్నాయి కాబట్టి

ప్రభుత్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- The Hon'ble Member has raised certain issues, I will bring them to the notice of the concerned Minister for necessary action.

శ్రీ పి· కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):- అధ్యక్షా, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని నిడమర్రు మండలంలో వర్షాకాలంలో వర్షాలు ఎక్కువ కురుస్తున్నందువల్ల తుఫాను వస్తున్నందువల్ల వరదలకు ఎక్కువ గురవుతున్నది· గతంలో కొల్లేరు ఏరియా అంతా చెరువులు లేక సమతలంగా వుండేది· ఫిఫ్త్ కంటూర్‌లో త్రవ్వ కూడదని నిబంధనలు వున్నాయి· కొల్లేరులో ఛానలైజేషన్ చేయకపోతే కొన్ని నియోజక వర్గాలు ముంపునకు గురవుతున్నాయి· అలాగే తాడేపల్లిలోని పెంటపాడు మండలం, నిడమర్రు మండలం ప్రాంతాలలో ఎక్కువ వర్షాలు వచ్చినప్పుడు వరదలు వచ్చి పంటలు నాశనం అవుతున్నాయి· ఫిఫ్త్ కంటూర్‌లో త్రవ్వకూడదన్న నిబంధనలను సడలిస్తేనే కాని, కొల్లేరు లేక్ ఛానలైజ్ చేస్తేనే కాని ఈ ముంపు ప్రమాదం తప్పదు· అందుచేత ఈ శాసన సభా సమావేశాలలోనే ఫిఫ్త్ కంటూర్‌లో త్రవ్వకూడదనే నిబంధనలను సడలిస్తూ ఆర్డర్సు పాస్ చేస్తే తప్ప అక్కడ త్రవ్వడానికి లేదు· కృష్ణా జిల్లాలోని ఫిఫ్త్ కంటూర్‌లో త్రవ్వుతున్నారు· వెస్టు గోదావరిలో కూడా త్రవ్వేందుకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను·

Sri P. Ashok Gajapathi Raju:- I have noted down and I will look into them.

## అర్జీల సమర్పణ

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- అధ్యక్షా, పిటిషన్ సమర్పించేందుకు నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను· స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ, వైరా, ఖమ్మం జిల్లా వారు – ఎక్కడైతే కాలేజీలు లేవో అటువంటి మండలాలలో ప్రైవేటు కాలేజీల స్థాపనకు ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ఇవ్వగా – దానిని పురస్కరించుకుని వారు దరఖాస్తు పెట్టుకుంటే, దానిని ప్రభుత్వం రిజక్టు చేసింది· దానిని దయచేసి కన్సిడర్ చేయవలసిందిగా కోరుతూ ఈ పిటిషన్‌ను మీకు పంపుతున్నాను·

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ డి· చినమల్లయ్య:- అధ్యక్షా, ప్రభుత్వాదాయానికి గండి కొట్టి, వ్యాపారస్తుల నోట్లో మట్టి కొట్టి అక్రమంగా కోటి రూపాయలు వసూలు చేస్తున్న రామగుండం, గోదావరి ఖని డెప్యూటీ కమీషనర్, కమర్షియల్ టాక్సెస్ యొక్క పుట్టుపూర్వోత్తరాలు, ఎవరి దగ్గర ఎంతెంత, ఏ విధంగా లంచాలు తీసుకున్నారు, ఏ విధంగా ఇబ్బందులు పెట్టారు

అనేది వివరిస్తూ 50 మంది సంతకాలతో సమర్పించిన అప్లికేషన్‌ను తమకు పంపిస్తున్నాను. ఇది ఇంతకు ముందు కమర్షియల్ టాక్సెస్ మినిస్టర్‌గారికి, ముఖ్యమంత్రిగారికి ఇవ్వడం జరిగింది. విచారణ మాత్రం ఇంకా పెండింగ్‌లో వుంది. కోటి రూపాయలు వసూలు చేసి ప్రభుత్వాదాయానికి గండి కొట్టిన సంఘటన ఇది. పిటిషన్స్ కమిటీకి మీరే ఛైర్మన్ కాబట్టి తప్పకుండా విచారణ జరిపించి ఆ నేరస్తులకు తగిన శిక్షణ విధించవలసిందిగా కోరుతున్నాను

(పిటిషన్‌కు గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది విజయనగరం, కృష్ణా జిల్లాలలో వున్న వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు సంబంధించిన సమస్యపై ఇచ్చిన పిటిషన్. బి.సి. విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు, దాదాపు గత 5, 6 సంవత్సరాల నుండి లేక పోవడం వలన ఆందోళన చెందుతున్నారు. అనేక రూపాలలో యూజిటేషన్స్ చేస్తున్నారు. బి.సి. విద్యార్థులకు బకాయిలతో సహా స్కాలర్‌షిప్పులు చెల్లించాల్సిందిగా కోరుతూ వారు ఇచ్చిన పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందచేశారు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, రాష్ట్రంలోనే ఎక్కువ వికలాంగులున్న జిల్లా నల్గొండ జిల్లా. వారికి సరియైన విద్యావకాశాలు లేకుండా వున్నాయి. వారు సమర్పించిన పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ ఉపసభాపతికి అందజేశారు)

Mr. Deputy Speaker:- Now, I request Sri R. Chandrasekhar Reddy to move the Motion on Address by the Governor.

## గవర్నర్‌గారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదన

Sri R. Chandrashekar Reddy:- Sir, I beg to move:

"That an address be presented to the Governor as follows:

"That the Members of the Tenth Andhra Pradesh Legislative Assembly assembled in this Sexteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 16-2-1999."

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ తీర్మానాన్ని బలపరచవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఈనాడు శాసనసభలో రాజ్యాంగబద్ధంగా చేసిన ప్రసంగం యాంత్రికంగా, సమర్పించడం కాకుండా మనసుపెట్టి ఈవాళ జరుగుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ విధానాలు, ఈనాడు ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు, వాటి ఫలితంగా జరిగే మేలును ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మనది ప్రజాస్వామ్య దేశం. 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత ఈనాడు దేశంలో ఉన్న పరిస్థితికి ఒకసారి ఆలోచన చేస్తే, ప్రజాస్వామ్య ప్రక్రియ నుంచి ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు కంటిన్యూ చేస్తున్నారా?

Sri P. Ashok Gajapathi Raju:- The Governer's address is very clear. It is to be proposed and seconded.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మరి సెకండ్ చెయ్యాలి కదా? ఆ ప్రొపోజల్‌ను నేను అనౌన్స్ చెయ్యాలి గదా?

Sri P. Ashok Gajapathi Raju:- The proposer has started and the seconder will go through it.

## ప్రకటనలు

### 1. గవర్నరుగారి ప్రసంగపు ప్రతిని సభాసమక్షములో ఉంచుట గురించి

Mr. Deputy Speaker:- I am to announce to the House that The copies of the Governor's address to the Members of the Andhr Pradesh Legislative Assembly at 11.00 a.m. on Tuesday, the 16th Febrauary, 1999 are laid on the table of the House.

### (2) గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనకు సవరణలను ప్రతిపాదించుట గురించి

Mr. Deputy Speaker:- I am also to announce to the House that the amendments to the Motion of thanks to the Governor's address will be received by the Special Secretary, Legislature Secretariat, upto 2.00 p.m. on 18th February, 1999.

## గవర్నరుగారి ప్రసంగం పట్ల కృతజ్ఞతా ప్రతిపాదనపై చర్చ

1.00 మ.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు, తీర్మానాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఈనాటి రాజకీయ వ్యవస్థలోని విధానాలను చూసినట్లయితే 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత, మనం ఆనాడు చెప్పిన మాటలు వాటిని చూసినట్లయితే, ఆచరణలో సరయిన ఫలితాలను సాధించలేదనేది స్పష్టంగా కనబడుతుంది. వాస్తవానికి ప్రజాస్వామ్య సిద్ధాంతకర్తలయిన అరిస్టాటిల్, ప్లాటో, బెంతాం, హెగల్, మొదలగు రాజకీయ నీతిజ్ఞులు ఇతర పెద్దలు ప్రజాస్వామ్యానికి మూల సూత్రాలు, మౌలికమయిన విధానాల గురించి ఆనాడు చెప్పిన దానిని మనం ఆచరణలో పెట్టడం లేదు. ఈ ప్రజాస్వామ్యంలో అధికారం కోసం ఆరాటపడడం జరుగుతోంది. అధికారం లేకుంటే తెచ్చుకోవడానికి ఆరాటం, అధికారం ఉంటే నిలుపుకోవడానికి, అధికారాన్ని కొనసాగించడానికి ఆరాటపడడం ఈనాటి రాజకీయ ప్రక్రియ. అది మనం చూస్తున్నాము.

వాస్తవానికి ఎక్కడయినా, ఏ వ్యవస్థను తీసుకున్నా తాత్కాలిక అరేంజ్‌మెంట్‌తో అడ్‌హాక్ అరేంజ్‌మెంట్‌తో వ్యవస్థని కొనసాగిస్తున్నాము. ఈనాడు భారతదేశంలో సగటు రాజకీయ నాయకుడి ఆలోచనా విధానాలు చూస్తే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నట్లు ఉంది. వచ్చే తరాన్ని దృష్టిలో పెట్టుకుని చూడడం లేదు. చాలా సంవత్సరాల నుండి ఈ విధానాన్ని చూసినట్లయితే పాలనలో ఉన్న ప్రభుత్వాలకు దూరదృష్టి లోపం ఉందనిపిస్తుంది. ఎన్నో రకాల అనివార్యాలు ఉన్నాయి. ఈనాడు సమాజంలో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో చదువుకొన్నవారు 46 శాతం మాత్రమే ఉన్నారు. 50 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం 50 శాతం ప్రజానీకం కూడా చదువులేని వ్యవస్థలో ఉన్నాము. ఇది అత్యంత బాధాకరమయిన విషయం. రాజకీయ నాయకుల మొదటి ప్రయారిటీ దేశం, ఆ తరువాత ప్రజల సంక్షేమం ఉండాలి. వాస్తవానికి ప్రయారిటీ మారింది. ఈనాడు రాబోయే ఎన్నికల్లో గెలవడానికి ఏమి చేయాలనేది దృష్టిలో పెట్టుకోవడంవల్ల ఇలాంటి పరిస్థితి ఉంది.

రాబోయే తరానికి ఏమీ మిగల్చలేని స్థితిలో ఉండడంవల్ల సమాజంలో చాలా చెడు ఫలితాలను చవిచూడవలసి వస్తుంది. ఇది రాబోయే తరానికి వారసత్వంగా ఇచ్చే ప్రక్రియ. ఇది ఇంతకాలం కొనసాగుతుంది. ఈనాడు ప్రజాస్వామ్యానికి కొత్తరూపం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఉంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజల కొరకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం. ప్రజల చేత ప్రజలే ఎన్నుకోబడి పరిపాలన సాగింపచేయడం. ఇది ఆచరణలో సాధ్యం కావడం లేదు. ఈనాడు ఈ ప్రక్రియ గాడి తప్పిందని ఈ సందర్భంగా చెప్పకతప్పదు. నిజమయిన ప్రజాస్వామ్యానికి ప్రతిరూపంగా ఈనాడు ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను తీసుకున్నట్లయితే తెలుస్తుంది. ప్రజల భాగస్వామ్యం లేకుండా, ప్రజల ఆలోచనలకు, వారి విధానాలకు రూపం ఇవ్వకుండా, వారి కోర్కెలను, ఆశలను ఏ ప్రభుత్వాలు గతంలో పట్టించుకోలేదు. నేల విడిచి సాము చేసిన పరిస్థితులు ప్రభుత్వంలో నడిచాయి.

ఈనాడు చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రత్యేకించి ప్రభుత్వం అంటే అధికారం చెలాయించడం కాదు. ప్రజా సౌకర్యాలు కొనసాగించడం, ప్రజల ఆలోచనా విధానాలకు ఒక కార్యరూపం ఇచ్చే ప్రక్రియ అని ఈనాడు వచ్చింది. బాపూజీ కలలుకన్న నిజమయిన గ్రామ స్వరాజ్యాన్ని రూపుదిద్దే ప్రక్రియ ఈ జన్మభూమి, మొదలగు వినూత్న కార్యక్రమాలతో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతున్న విధానాలను తమ దృష్టికి తేసుకు వస్తున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు ఉన్నారు. రాజరికాలు పోయినా, మంత్రివర్గాలు ఉన్నాయి. మంత్రివర్గాలున్నా రాజు ఒకరు ఉండాలి. ఆ రాజు ఈనాడు ఒక ఓటరు. ప్రజలే ఈనాడు రాజులు. వారిని విస్మరించి వారి ప్రమేయం లేకుండా వారి ఆలోచనలకు విలువనివ్వకుండా, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకోకుండా ఇంతకుముందు ప్రభుత్వాలు కొనసాగడంవల్ల నిజమయిన ప్రజాస్వామ్యాన్ని కాలరాసినట్లయింది.

ప్రజల కొరకు, ప్రజల చేత ఎన్నుకొన్న ప్రజా పరిపాలన చేయడం పేరుకు మాత్రమే ననేది ఇంతకుముందు ప్రభుత్వాలు రుజువు చేయడం జరిగింది. ప్రజల అవసరాలను తీర్చడంలో గత ప్రభుత్వాలు సరయిన రీతిలో పయనించలేదు. అందుకే ఫలితాలు కూడా సరిగ్గా రాలేదని చెబుతున్నాను. ఈనాడు 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత సమీక్ష చేసినట్లయితే తెలుస్తుంది. ఎక్కడ చూసినా అసంతృప్తి, ఎక్కడ ఎవరిని ముట్టుకున్నా ఏదో రకమయిన నిర్లిప్తత. గత ప్రభుత్వాల పని తీరు సమాజంలోని దుష్ఫలితాలు చెబుతాయి. అందుకుగాను బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. వాస్తవానికి ప్రజాస్వామ్య మూల సూత్రాలయిన ప్రజల భాగస్వామ్యం, మెజారిటీ ప్రజల అభిప్రాయం మొదలయినవి గౌరవించాలి. ప్రజాస్వామ్యం అంటే అధికారాన్ని చెలాయించడం, అధికారం నిలుపుకోవడం కాదు. ఉన్న బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించే ప్రయత్నం చేయాలి. ప్రజాస్వామ్యానికి ఇవి ముఖ్యమయిన సూత్రాలు. వాటిని విడనాడడంవల్ల ఈనాడు ఎన్నో రకాల దుష్ఫలితాలను చవి చూస్తున్నాము.

1982లో ఈ రాష్ట్రంలో ఒక రాజకీయ విప్లవం వచ్చింది. ఎన్.టి. రామారావు తెలుగుదేశం అనే రాజకీయపార్టీని పెట్టిన తరువాత ఈ రాష్ట్రంలో ప్రజలకు మొట్టమొదటి సారిగా వారి సమస్యలను చెప్పుకునే వేదిక ఏర్పాటు అయింది. ఆనాటి ప్రభుత్వంలో తహశీల్దార్ వ్యవస్థకి బదులు మాండలిక వ్యవస్థ మొదలయినవి ఏర్పాటు చేయడం జరిగింది. అధికార వికేంద్రీకరణ పేరుతో మాండలిక వ్యవస్థని ఏర్పాటు చేస్తే, ఈనాడు అదే బాటలో ముఖ్యమంత్రిగారు పయనిస్తున్నారు. మూడు నెలలకొకసారి మండలంలో ఉండే అధికారు లందరిని గ్రామ గ్రామానికి పంపించే ప్రక్రియ నిజమయిన ప్రజాస్వామ్యానికి నిర్వచనం. ఆనాడు వికేంద్రీకరణమీద మండలాలను తీసుకొనివస్తే కొన్ని రాజకీయపార్టీల వ్యంగ్యాస్త్రాలు పత్రికలలో రావడం జరిగింది. తరువాత వారు అధికారంలో ఉన్నపుడు దానిని ముట్టుకోవడానికి జంకిన పరిస్థితులను కూడా గుర్తు చేస్తున్నాను. అప్పుడు మాండలిక వ్యవస్థను ఎన్.టి. రామారావుగారు రూపకల్పన చేస్తే, ఈనాడు మాండలిక

వ్యవస్థలో ప్రజాస్వామ్యానికి మరింత మెరుగయిన సౌకర్యాలు రావాలని, వారి బాటలో కొనసాగుతూ చేసినవే ఈ జన్మభూమి, ప్రజలవద్దకు పాలన మొదలగు కార్యక్రమాలని ఈ సందర్భంగా చెప్పుకతప్పదు.

స్వాతంత్ర్యం లభించిన రోజుల్లో పూజ్య బాపూజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యానికి ఈనాడు నిజమయిన నిర్వచనం ఈ జన్మభూమి, ప్రజల వద్దకు పాలన మాత్రమేనని, వీటివల్ల ఇది సాధ్యమయిందని ఈనాడు సామాన్యుడు అనుకుంటున్నాడు. బాపూజీ బాటలో ప్రభుత్వం నడుస్తోంది. బాపూజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా జన్మభూమి కార్యక్రమం ఉందని ఈనాడు ప్రతి పల్లెల్లో అంటున్నారు. మా ఆర్తనాదాలను, ఆవేదనలను వినేవారు ఉన్నారు, ప్రభుత్వం ఉంది, ఒక వేదిక ఉందని అంటున్నారు. తమ కన్నీరు తుడవడానికి ప్రభుత్వం ఉందని వారంతా అంటున్నారు. అయితే ప్రజల వద్దకు పాలన కార్యక్రమాన్ని అవహేళన చేసే రాజకీయ నాయకులు నగరంలోనే పరిమితమయి, నగరంలోనే కూర్చొని ఈ కార్యక్రమం బాగాలేదు, వద్దు, రద్దు చేయమని రకరకాల వ్యాఖ్యానాలు చేస్తూ ఉన్నారు. వారు ఈనాడు ప్రజల మధ్యకు వెళితే ప్రజలు చాలా స్పష్టంగా చెబుతున్నారు. జన్మభూమి, ప్రజల వద్దకు పాలన ఈ కార్యక్రమాలు వచ్చిన తరువాతనే మా వేదనలను, ఆవేదనలను తెలుపుకోవడానికి వేదిక వచ్చిందని అంటూ సమావేశాలకు హాజరవుతున్నామని అంటున్నారు.

మేము అధికారంలోకి వస్తే జన్మభూమి కార్యక్రమాన్ని రద్దు చేస్తామని పగటి కలలు కనే పార్టీవారిని ప్రజలు క్షమించరు అని ఈ వేదిక ద్వారా చెబుతున్నాను. ప్రజాస్వామ్యంలో ఈనాడు ప్రజల భాగస్వామ్యాన్ని చూసి ఓర్వలేనివారు ఉన్నారు. ప్రజలకు అధికారాలను ఇస్తే చెల్లుచీటీ వస్తుందని ప్రజలకు అధికారాన్ని ఇవ్వడాన్ని హర్షించలేనివారు ఒక బూర్జువ విధానంతో కరుడుకట్టిన నియంతృత్వ విధానంలో జన్మభూమి అభివృద్ధి కార్యక్రమాన్ని రద్దు చేస్తామని పగటికలలు కంటున్నారు. కలలో స్వైతం పేదప్రజలకు మంచి చేయడం ఇష్టంలేని కరుడుకట్టిన రాజకీయవ్యవస్థకి అవశేషాలుగా మిగిలిపోయిన ఈ నాయకులు మరొక్కసారి పునఃసమీక్ష చేసుకోవాలి. ఈనాడు నిజంగా సామాన్యుడు కొన్నిసమస్యలను చెప్పుకుంటున్నాడు, ప్రభుత్వం స్పందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన వేలాది సమస్యలను తీర్చడం జరుగుతోంది. వారిచ్చే పిటీషన్స్ స్వీకరించి న్యాయం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. సమస్యల పరిష్కారాల కోసం నడుం బిగించిన ప్రభుత్వం ఇది, సమస్యలు చూసి భయపడడం లేదు. సమస్యలను వెదుకుతూ ప్రజల వద్దకు వెళ్ళి మేము ఉన్నాము, ప్రభుత్వం మీది, మీ భాగస్వామ్యంతో మీ ఆలోచనలను ప్రతిరూపంగా ఉన్నామని చెప్పే ప్రభుత్వం ఇది. ఈనాడు ప్రభుత్వ ఆలోచనా విధానాల ఫలితంగా జన్మభూమిలో వేలాది సమస్యలకు పరిష్కారం లభించింది. లక్షల, కోట్లాది రూపాయల పనులు మారుమూల పల్లెల్లో చేసుకుంటున్నారు. ఒక పెద్దాయన దీనికి విరాళాలు ఎవరు ఇస్తున్నారని అన్నారు. దానికి శ్రమదానమే. పనిచేసే గ్రూప్ లీడర్ అధ్వర్యంలో శ్రమదానంతో గ్రామస్థుల ఐక్యమత్యంతో సహకారంతో, సమన్వయంతో పనులన్నీ

జరుగుతున్నాయి. ఈనాడు మారుమూల పల్లెల్లో ఎవరిని ఎక్కడ కూర్చున్న వారిని అడిగినా ఇదే చెబుతారు. జన్మభూమి కార్యక్రమం వచ్చిన తరువాత మా ఊరికి రోడ్డు వచ్చిందని
1.10 మ. అంటున్నారు. జన్మభూమి కార్యక్రమంలో పాఠశాల భవన నిర్మాణాలు, కాంపౌన్డ్ వాల్స్, పశువులకు వైద్యం తదితరములు చేయడం జరిగింది. ప్రజలు తమకు ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు కట్టించి ఇచ్చారనే, తమ సమస్యలను అధికారులు వింటున్నారని హర్షిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇళ్ళు జన్మభూమి కార్యక్రమంలో కట్టించి ఇచ్చారా?

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- జన్మభూమి కార్యక్రమ మీటింగ్స్‌కి హాజరై ఉంటే అక్కడ ఏమేమి చర్చకు వచ్చి అమలుచేయడం జరుగుతోందో మీకు తెలిసేది. విమర్శల పేర మీరు హైదరాబాద్‌లో కూర్చోవడంవల్ల జన్మభూమిలో ఏమేమి మాట్లాడుకోవడం జరుగుతోందో తెలియడం లేదు. మీకు ఆ రకమైన ఆలోచన రావడం సబబే. నేను ఏమీ అనుకోవడం లేదు. గ్రామ సభలకు వెళితే తెలుస్తుంది. జన్మభూమి కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, ఇళ్ళు లేని వారు, పేదవారు పెన్షన్స్ నిమిత్తం వచ్చే వారు రావడం జరుగుతోంది. అక్కడ వారికి న్యాయం జరుగుతోంది. జన్మభూమి, గ్రామసభల పేరుతో స్థానిక సంస్థల అజమాయిషీలో ఈ రోజు అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. పేద ప్రజలు అర్థం చేసుకొంటున్నారు. అర్థం చేసుకోలేని వారు హైదరాబాద్‌లో కూర్చొని కబుర్లు చెప్పుకొంటూ, ఫోర్టుఫోలియోలు పంచుకొంటున్నారు. రాజకీయ రంగుల కలల్లో భ్రమల్లో ముందుకు వెళుతున్నారు. నిన్న, మొన్న మీరు (కాంగ్రెస్) జరిపిన ధర్నాలకు ఏ మేర ప్రజలు వచ్చారన్నది ఒక ఉదాహరణగా తీసుకోండి. మీ ధర్నాలంటే ప్రజలు పారిపోతున్నారు. ప్రజలు చాలా క్లియర్‌గా ఉన్నారు. అయ్యే పనులను వీరు చెడకొడుతున్నారని వీరి వైపు పోకూడదని ప్రజలు ధర్నాలకు రావడం లేదు. ఎవరైనా నాయకుడు ప్రజలకు మాయమాటలు చెప్పి తీసుకువచ్చినప్పటికీ అరగంట తిరగక ముందే మీకు అడ్రెస్ ఇవ్వకుండా వారి వారి ఊళ్ళకు వెళ్ళిపోతున్నారు. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పేదప్రజానీకం అంటే ఇష్టం లేని వారు, మనసు లేని వారు ఈ జన్మభూమి కార్యక్రమాన్ని రద్దు చేస్తామని రంకెలు వేస్తున్నారు. రద్దు చేస్తామనే ఆలోచన ప్రక్రియ ఉన్న రాజకీయపార్టీని ప్రజలే రద్దు చేశారు. మీరు అధికారంలోకి రారు. పగటి కలలు కనవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడున్న కొంతమంది నాయకులు చాలా సందర్భాలలో బయట మీ ముఖ్యమంత్రి బాగా పనిచేస్తున్నారని అంటూ, మాకు పవర్ కావాలి కదా అందుకనే విమర్శిస్తున్నామని అంటున్నారు. మీ ముఖ్యమంత్రి కష్టపడుతున్నారు, ఇంకో 20 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఎవరికీ ఏ పని మిగల్చడు. అన్ని కార్యక్రమాలు జరిగిపోతాయి అని అన్నారు. ప్రయివేటుగా ఒక సంభాషణ, రాజకీయ వేదికలపై ఒక సంభాషణ చేస్తున్నారు. భ్రష్టు పట్టిన రాజకీయ వ్యవస్థ నుండి ఈ రోజు ప్రజలను

బయటకు తీసుకురావడం జరుగుతోంది. శ్రీ ఎన్.టి. రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ మౌలిక సిద్ధాంతాలను విడనాడకుండా పేద ప్రజల సంక్షేమం అనే మౌలిక సిద్ధాంతంతో 'ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం' అన్న మౌలిక సిద్ధాంతంతో పనిచేస్తున్నది. ఈనాటి మాండలిక వ్యవస్థలో అధికారులే ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకోవాలనే నూతన ప్రక్రియను తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వకుండా రూ. 3.50 పైసలకు ఇస్తున్నారని విమర్శించారు. పెరిగిన రేట్లను దృష్టిలో పెట్టుకోకుండా మాట్లాడుతున్నారు. 9 సంవత్సరాల క్రితం రేటుకే ఇస్తే సబ్సిడీ భారం అప్పుడు 60 కోట్ల రూపాయలు ఉండగా నేడు రూ. 3.50కి ఇస్తుంటే దాదాపు 8 వందల నుండి వెయ్యి కోట్ల రూపాయల సబ్సిడీతో పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆ పథకాన్ని కొనసాగిస్తోందని తెలియజేస్తున్నాను. శ్రీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన క్రొత్తలో ప్రభుత్వం జీతాలు కూడా ఇవ్వలేదనే, చేతులెత్తేస్తుందని కొంత మంది నాయకులు అన్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం మారుమూల పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. దీనిని చూసి ఓర్వలేని వారు విమర్శిస్తున్నారు. మీరు (కాంగ్రెస్) అధికారంలో ఉన్నప్పుడు ఒక్క క్రొత్త పథకాన్నైనా ప్రారంభించలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో గవర్నర్ చేసిన ప్రసంగాలను చూస్తే ముగ్గురు ముఖ్య మంత్రులు మారితే మూడు విధానాలు మారాయి. ఒకేపార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్రంలో సంవత్సరానికో విధానాన్ని ప్రవేశపెట్టి దేశాన్ని, రాష్ట్రాన్ని అయోమయంలో పడేశారు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా ఆలోచనా విధానం మారింది. ఇష్టం వచ్చినట్లు ధరలను రాత్రికి రాత్రి పెంచేశారు. ఈ రోజు మేము అన్ని స్థాయిలోనూ ప్రజలతో చర్చించి పరిస్థితులను ప్రజలకు అర్థమయ్యేల వివరించి కార్యక్రమాలు తీసుకొని చేయడం జరుగు తోంది. వంద సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకొనే వారు ఇతరుల తప్పు ఒప్పులతో అధికారంలోకి వస్తామనే భ్రమల్లోంచి బయటపడాలని కోరుతున్నాను. ప్రజలు మోస పోవడానికి సిద్ధంగా లేరు. ప్రజలు సందర్భం వచ్చిన ప్రతిసారీ మీకు (కాంగ్రెస్) వాతలు పెడుతున్నారు. చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో మాకు సామాజిక న్యాయం జరుగు తోందని పేద వారు చెపుతున్నారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కల్పించిన మీరు ఇంకా నియంతృత్వ విధానాలతో ఇంకా పరిపాలన కొనసాగిస్తామనే ఆలోచనను విరమించండి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే న్యాయనిర్ణేతలు. వారి ఆలోచనా విధానాలకు రూపకల్పన చేయడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకోవాలి. దీనికనుగుణంగా ప్రభుత్వం ఈ రోజు నడుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కో ముఖ్యమంత్రి మారితే ఒక్కో వర్గం లాభపడు తోంది. ఈ రాష్ట్రంలో ఒక సి.ఎం. వచ్చినప్పుడు చాలా మంది ప్రయివేటు కళాశాలల వారు వారి వ్యాపారం చేసుకొంటూ మాకు సరిపోయిన ముఖ్యమంత్రి వచ్చాడని సంబరాలు చేసుకొన్నారు. మరో ముఖ్యమంత్రి వచ్చినప్పుడు కరుడు కట్టిన భూస్వామ్య వర్గాలకు ప్రతీకగా ఈయన వచ్చాడని భూస్వామ్యవర్గాలు పండుగలు చేసుకొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సామాన్య ప్రజలు సంతోషపడుతున్నారు బలహీనవర్గాల వారు ఆనందపడుతున్నారు. మారుమూల గ్రామంలో ఉన్న ఒక వికలాంగుడు నాకు నడవడానికి చేతికర్ర, ప్రయాణించడానికి మూడు చక్రాల సైకిలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకొన్నాడని

ఆనందపడ్డాడు. ప్రజలు చేయూత నిచ్చిన ప్రభుత్వానికి చేతులెత్తి నమస్కరిస్తున్నారు.

'ఆపద్బంధు' లాంటి పథకం ఆలోచన మీకెప్పుడైనా వచ్చిందా అని అడుగుతున్నాను. ఆపద్బంధు అంటే అర్థం తెలియని వారు దీనిని విమర్శిస్తున్నారు. ఈ పథకం వల్ల ఏదైనా యాక్సిడెంట్‌లో కానీ, నీట మునిగిపోవడం వల్ల కానీ, కరెంటు షాకు వల్ల కానీ చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు లక్ష రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి అందిస్తోంది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు కాంగ్రెస్ నాయకులు కన్నీరు కార్చేరే తప్ప ఒక్క రాగి పైసా కూడా రాల్చలేదని తెలియజేస్తున్నాను. చంద్రబాబునాయుడు మదిలో మెదిలిన ఆలోచన ద్వారా రాష్ట్రం మొత్తం మీద ఈ పథకం అమలౌతోందని తెలియజేస్తున్నాను. బడుగువర్గాల సంక్షేమం కోసం ఆపద్బంధులాంటి విన్నూత పథకం తీసుకురావడం జరిగింది. నీటి వినియోగదారుల సంఘం ద్వారా ప్రజలను భాగస్వాములను చేయాలనే ఆలోచన ఇంతకు ముందెవరికీ తట్టలేదు. స్వాతంత్ర్యానికి పూర్వం నిజాం కాలం నాటి చెరువులకు తట్టెడు మట్టి వేసిన పరిస్థితి గతంలో లేదు.

నీటి వినియోగదారుల సంఘం పేర రాష్ట్రంలో 10,292 సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. చెరువుల అజమాయిషీ ప్రజలకు రైతులకు అప్పగించడం జరిగింది. చెరువుల బాధ్యత రైతు సంఘాలకు అప్పగించి ప్రభుత్వం బాధ్యతల నుండి తప్పించుకొంటోందనే అపవాదు ప్రభుత్వం పైన వేశారు. ఆనాడు ముఖ్యమంత్రిగారు నీటి వినియోగ దారుల సంఘంకి ఎన్నికలు ఏకగ్రీవంగా జరుపుకొంటే 50 వేల రూపాయలు ఇస్తామనీ, విధిలేని పక్షంలో ఎన్నికలు జరిగితే 30 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. ఆనాడు ఎవరూ నమ్మలేదు. ఎన్నికలు జరిగిన పిదప బ్యాంకు అకౌంటులో ఆ డబ్బుని జమ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. నిర్వహణ నిమిత్తం ఎకరానికి వంద రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చెరువు క్రింద ఎవరైతే నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయో వారి ద్వారా ఈ పనులు చేయిస్తున్నారని తెలియజేస్తున్నాను. చిన్నచిన్న మరమ్మత్తుల నిమిత్తం అధికారుల దగ్గరకు వెళ్ళకుండా, ఈ రోజు రైతులేకే అధికారం అప్పగించి రైతులకే నిర్వహణ బాధ్యతను ఇవ్వడమన్నది విప్లవాత్మకమైన చర్యగా చెప్పాలి. బయట రాష్ట్రాల వారు చూసి నేర్చుకొంటున్నారు. ఈ కార్యక్రమాలవల్ల చంద్రబాబునాయుడుకి పేరొస్తోందని వీరు విమర్శిస్తున్నారు నీటి వినియోగదారుల సంఘాలు విజయవంతమైన తీరుని అధ్యయనం మీరంతాచేయాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున వనాలు ఉండేవి. 50 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాత ఆ అడవులు అన్నీ అంతరించిపోయాయి నేడు వీటి పరిరక్షణ నిమిత్తం రాష్ట్రములో 6500 వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది.

1.20 మ. వన సంరక్షణ కమిటీల ద్వారా ప్రజానీకానికి కొన్నిసదుపాయాలు కల్పించడం జరిగింది. ప్రజానీకానికి దగ్గరగా వున్నటువంటి అడవులను ఆయా ప్రాంతాల ప్రజలకే అప్పగించి, దానిని వారిని సంరక్షించుకోమనీ, దాని నుండి వచ్చిన ఫలసాయాన్ని

వారినే అనుభవించమనీ, వాటి నిర్వహణ నిమిత్తం ఏటా కొంత అమౌంటును వారికి యివ్వడం వంటి చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటున్నది. ఇందుమూలంగా వనాలు సంరక్షించబడడమే కాకుండా వాతావరణ సమతుల్యం ఏర్పడటమూ, వర్షాలు సక్రమంగా కురవడమూ, పేదలకు కొంత జీవనాధారం కల్పించబడటం జరుగుతోంది. ఈ విషయమై ఒక మారు మూల గ్రామంలో నివశిస్తున్న తాండాలోని ఒక వ్యక్తి ఏమి చెప్పాడంటే, ఇదివరలో ఎన్నడూ మేము ఎరుగని రీతిలో, నేడు మేము ఈ వన సంరక్షణ కమిటీల ద్వారా, వాటిని మేము సంరక్షించినందుకుగాను కొంత ఫలం అనుభవించగలుగుతున్నాము. ఇది సంతోషదాయకం అన్నాడు. ఇటువంటి సందర్భాలు ఎన్నో వున్నాయి. ఈనాడు ఈ కమిటీల ద్వారా భృతిని పొందిన వ్యక్తులు, మారుమూల గ్రామాలలో మా పట్ల ఎంతో ఆప్యాయతను, ఆదరణను కురిపిస్తున్నారంటే, అదంతా మన గౌరవ ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడుగారి ఆలోచనేననీ, దానికి మనమంతా గర్వించాలని తెలుపుతున్నాను.

అలాగే గ్రామీణ విద్యా కమిటీలన్నవి కూడా నేడు వున్నాయి. ఇది నిజంగా ఒక చరిత్రాత్మకమైన చట్టం. దీనిని గూర్చి శాసనసభలో సభ్యులు రాజేశ్వరరావుగారు ఒక అనుభవాన్ని తెలిపారు. ప్రయివేటు స్కూల్సుకు, ప్రభుత్వ స్కూల్సుకు వున్న తారతమ్యాన్ని నిజంగా మనం మరచిపోయే విధంగా ఈనాడు ఈ విద్యా కమిటీలు చక్కటి పాత్ర వహిస్తున్నాయి. ఈ కమిటీల ద్వారా బడుగు, బలహీన వర్గాల పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్నారు. అయితే నేడు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చదువుపై అజమాయిషీ, హాజరుపై ఆరా వుంచడమే కాకుండా చక్కటి విద్యాబోధన జరిగేలా ఈ కమిటీలు చూడటంతో గ్రామీణ, ప్రభుత్వ పాఠశాలలో చక్కటి ఫలితాలు వస్తున్నాయి. అది అభినందించ తగ్గ విషయం. ఈ కమిటీలు వుండటం ద్వారా నేడు మండల, కేంద్ర జిల్లా స్థాయిలో ప్రభుత్వ స్కూల్సులో చక్కటి సదుపాయాలు కలుగజేయబడుతున్నాయి. తల్లి తండ్రులు కూడా తమ సంతోషాన్ని తెలుపుతున్నారు.

మంచినీటి సదుపాయం గూర్చి, మొక్కలు పెంచడం గూర్చి, పరిసర ప్రాంతాల పరిశుభ్రత గూర్చి ఆయా విద్యా సంస్థల ప్రక్కన గల విద్యార్థుల తల్లితండ్రులపై బాధ్యత పెట్టకుండా విద్యా కమిటీలే తగు చర్యలు తీసుకుంటున్నాయి. పేదలు, బలహీనవర్గాలకు చెందిన వారే ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేవారు. ధనికులు, ఇతరులు తమ తమ పిల్లలను కాన్వెంటు స్కూల్సుకు పంపడం జరిగేది. ప్రభుత్వ పాఠశాలలో నేడు ఈ విద్యా కమిటీల పుణ్యమాని ఆ పరిస్థితి మారింది. నేడు 20 వేల విద్యా కమిటీలు రాష్ట్రంలో వున్నాయి. ఇది ఒక చరిత్రాత్మక చట్టం. ఈ చట్టాన్ని చేసేప్పుడు చాలా మంది అనేక అనుమానాలను ప్రకటించారు. అయితే ఈ డి.పి.ఇ.పి. ఈ విద్యా కమిటీల ద్వారా పరిణామాలు కలుగుతున్నాయి. డ్రాప్ ఔట్లు కూడా చాలా వరకు తగ్గుతున్నాయి. మళ్లీ బడికి కార్యక్రమం కూడా చాలా ప్రాముఖ్యతను పొందింది. నిజానికి 6 సంవత్సరాల నుంచి 11 సంవత్సరాలలోపు పిల్లలను తిరిగి బడికి పిలిపించి చదువు చెప్పించే పథకం కూడా చక్కటి పథకం. దీని మూలంగా లక్షలాది పిల్లలు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేరి తమ విద్య

కొనసాగిస్తున్నారు. ఈ ఏర్పాటు మూలంగా పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలు చాలా లాభం పొందుతున్నారు.

అలాగే మహిళల విషయానికి వచ్చినట్లయితే, రాజకీయాధికార రంగంలోనూ, తదితర అన్ని రంగాలలోను మహిళలకు 33 శాతం రిజర్వేషను కల్పించాలన్నదానిని మొట్టమొదటి సారిగా శ్రీ చంద్రబాబునాయుడుగారు తాను అధికారంలోకి వచ్చిన పిదప ప్రవేశపెట్టడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను. మహిళలకు సామాజిక, రాజకీయ ఆర్థిక రంగాలలో చక్కటి అవకాశం ఈ రిజర్వేషన్ విధానం ద్వారా అమలయ్యే అవకాశాలు ఎక్కువయినాయి. అలాగే వారిలో స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఒక లక్షా 50 వేల డ్వాక్రా గ్రూపులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రూప్స్‌లో దాదాపు 20 లక్షల మంది గ్రామీణ మహిళలు వున్నారు. వారంతా 300 కోట్ల రూపాయలను పొదుపు చేయడం జరిగింది. రాబోయే మూడు సంవత్సరాలలో 1000 కోట్ల రూపాయలు పొదుపు చేయగలరన్న నమ్మకమూ, అవకాశమూ వుందని నేను తెలియజేస్తున్నాను.

సమాజంలో నిరాశా నిస్పృహలతో నిర్వీర్యులవుతున్న యువతను, నిరుద్యోగంతో చెడు మార్గాలపడుతున్న యువతను కాపాడేందుకు కూడా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది. గత ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరిట యువతను ఒక భ్రమలో పడవేయడం జరిగింది. రాజకీయనాయకులు రకరకాలుగా కార్యక్రమాలను పెట్టి, తాము లబ్ధిని పొందడం కోసం యువతను ఉపయోగించుకున్నారు. అలాంటి విధానాల నుండి నేడు వారిని సక్రమ మార్గంలోకి మళ్లించడమే కాకుండా స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి వారిని అభివృద్ధి పంథాలో నడిపించడమే కాకుండా, వెల్ఫేర్ గ్రూప్స్‌గానూ, సి.ఎం.ఇ.వై. క్రింద 25 వేల గ్రూపులను ఏర్పాటు చేయడమే కాకుండా, 5 నుంచి 15 మంది గల గ్రూప్‌కు 25 వేల రూపాయలను ప్రభుత్వ సహాయం యివ్వడం జరిగింది. 60 వేల గ్రూపులను తయారు చేయబోతున్నాము.

ఈ విషయాలన్నీ గవర్నరుగారి ప్రసంగంలో చాలా స్పష్టంగా వున్నాయి. ఉద్యోగావకాశాలు లేక నిరాశానిస్పృహలతో జీవితాలను చెడుమార్గాలలోకి మళ్లించుకోవడమో, జీవితాలను అంతం చేసుకోవడమే చేయబోయే యువతను కాపాడి, ఆప్యాయతా, అనురాగాలతో, ఆదరణ పేరిట ఈ ప్రభుత్వం చక్కటి అవకాశం కల్పిస్తున్నది. అందుకు తోడుగా సి.ఎం.ఇ.వై. పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం చేపట్టింది. అలాగే ఆదరణ కార్యక్రమం క్రింద 250 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చుపెట్టడానికి సిద్ధంగా వుంది. అలాగే జీవనాధారమైన కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి మొదలైన వృత్తిపనుల నిమిత్తం కూడా యువతకు ప్రభుత్వం సహాయం అందజేయడం జరుగుతున్నది. విభజించి పాలించే విధానం ద్వారా గతంలో ప్రభుత్వం కుల వ్యవస్థను అడ్డు పెట్టుకుని ఓట్లను సంపాదించుకుని, ఎన్నికలు అయిపోయిన తరువాత వారి వంక చూసేదికాదు. కానీ నేడు ఆదరణ పేరిట అందరినీ ఆదుకోవడమే కాకుండా ఈ ప్రభుత్వం అందుకుగాను [illegible]0 కోట్ల రూపాయలను కేటాయించింది. అలాగే 250 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 10 లక్షల

కుటుంబాలకు చేతి వృత్తులకు సహాయం అందజేయడం జరిగింది. శారీరక శ్రమ పడటం ద్వారా 60 సంవత్సరాల జీవితాన్ని 40 సంవత్సరాలకు తెచ్చుకున్న ఈ వృత్తి పని వారికి ఈ ప్రభుత్వం సహాయం చేయడం పట్ల నేను మన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఆదరణ కార్యక్రమం క్రింద సహాయం చేయడమే కాకుండా, విద్యా విషయకంగా అధిక ప్రాధాన్యాన్ని కల్పిస్తూ ఈ ప్రభుత్వం ఈనాడు 50 రెసిడెన్షియల్ పాఠశాలలను హాస్టల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే హాస్టల్ చార్జీస్‌ను 210 రూపాయలకు పెంచడం జరిగిందని కూడా తెలుపుతున్నాను.

ఈ సమాజంలో మైనారిటీ యంత్రాంగం వుంది. వాళ్ళ ఈ సమాజంలో సర్వ సంపదలను పెంచడంలో తమ వంతు కృషిని చేస్తూనే వున్నారు. అలాటప్పుడు సామాన్య మానవుడిగా అతను కూడా ఈ సమాజంలో సర్వ హక్కులను పొందాలనీ, ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలను అనుభవించే హక్కు కలిగి వున్నాడనీ మొట్టమొదటి సారిగా శ్రీ ఎన్.టి. రామారావుగారు చెపుతూ, వారిని కూడా ఈ సమాజంలో సమాన భాగస్వాములను చేయడం జరిగింది.

1.30 మ. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత మైనారిటీ వర్గాల కొరకు తీసుకొన్న వినూతన కార్యక్రమాలు ఉన్నాయి. వారి మత భావాలను గౌరవించడం వారు కోరిన విధంగా మసీదుల నిర్మాణం కాని దర్గాలను ఏర్పాటు చేయడం కాని కబ్రిస్థాన్‌లలో కాంపౌండ్ వాల్సు నిర్మాణం చేయడం కాని పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం వల్ల వాళ్ళు చాలా ఆనందంతో ఉన్నారు. గతంలో తాము మోసపోయామని ఓటు తీసుకొన్న తరువాత ప్రభుత్వం పట్టించుకోలేదని వారు అర్థం చేసుకొన్నారు. మైనారిటీస్ ఇప్పుడు చాలా క్లియర్‌గా వున్నారు.

(అంతరాయం)

మైనారిటీస్ సంక్షేమం ప్రభుత్వం పట్టించుకొన్నది కనుకనే వాళ్ళ సహజీవనం కొనసాగిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడా కమ్యూనల్ రిమిట్స్ లేవు. చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఈ రోజు మైనారిటీస్‌కు సరైన రక్షణ వుంది. నిజమైన సెక్యులర్ భావాలతో పనిచేస్తున్న ప్రభుత్వం పట్ల చాలా ఆనందంగా వున్నారు. అర్థం కాని వాళ్ళు, వాళ్ళ ఓట్లు పోతాయనే అయోమయంలో ఉన్నారు. వాళ్ళకి మాత్రమే బాధ కలుగుతుంది.

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, లక్ష్మీపార్వతిగారు, శాసనసభ్యురాలు, వారి సమస్యలను చెబుతున్నారు. వినడం కూడా తప్పేనా అండీ. శాసనసభ్యురాలిగా చెబుతున్నారు మంత్రిగా వినడం నా బాధ్యత. జనార్ధన్‌రెడ్డిగారికి ఎందుకండీ బాధ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, లక్ష్మీపార్వతిగారు మాట్లాడితే నేను తప్పు అనడంలేదు. శ్రీ ఎన్.టి. రామారావుగారు ఉన్నపుడు చాలా మాట్లాడినారు. ఈ మధ్యలో మాటలు లేవు. ఇప్పుడు మాట్లాడుతున్నారు. మాట్లాడనీయండి. చంద్రశేఖర్‌రెడ్డి చీఫ్‌విప్, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ హౌస్ ఆర్డర్లో లేదు. ఆర్డర్లోకి తీసుకొని రమ్మనమని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఏకాగ్రతలేని వల్లనే దేశం చాలా నష్టపోయింది. 40 సంవత్సరాలలో ఏ అంశం మీద ఏకాగ్రత పెట్టకుండా ఏ అంశం మీద పూర్తిగా స్పష్టత పెట్టకుండా అయోమయంగా ఉండడంవల్లనే ఈ రకమైన అనర్థాలు వచ్చాయి. మైనారిటీలు మిమ్మలను నమ్మరు. ఈ విషయం మీద ఏమీ అనుమానాలు లేవు. సమాజంలో అన్నివర్గాల వారు మమ్మలను ఆదరిస్తున్నారు. ఈ రోజు కొంతమంది అధికారంలోకి వస్తామని భ్రమలో ఒక వ్యక్తిని కేంద్రీకరించి, దృష్టిలో పెట్టుకొని విమర్శిస్తూ కాలయాపనచేస్తూ రాజకీయ లబ్ధిపొందాలని కలలు కంటున్నారు. వాళ్ల కలలు కలలుగానే మిగిలిపోతాయి అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పంచాయితీలకు, మండలాలకు, జిల్లా పరిషత్తులకు సింగిల్ విండోస్‌కు, నీటి వినియోగదారుల సంఘాలకు, విద్యా కమిటీలకు ఎన్నికలు నిర్వహించింది. 1979-84లో కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డిదారిన సహకార సంఘాలను హస్తగతం చేసుకోవాలని నామినేషన్ విధానానికి పాలుపడితే ఈ ప్రభుత్వం అన్నీ స్థాయిలలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించాము. ఇవాళ స్థానిక సంస్థలకు పరిపుష్టి కలిగించే ప్రక్రియలో ముందడుగువేస్తూ ఏరకమైన అనుమానాలకు, అపోహలకు తావు లేకుండా పని చేస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గత 40 సంవత్సరాలలో ఈ రాష్ట్రాన్ని దేశాన్ని పరిపాలించి సంక్షేమం పేరుతో షుష్క వాగ్దానాలు చేసి ప్రజలను మభ్య పెట్టి ఓట్లు వేయించుకొని అధికారం చెలాయించారు. ఆ చలాయించిన అధికారాన్ని నిలబెట్టు కోడానికి కొత్తగా కార్యక్రమాలు ప్రకటను చేసి కాగితాలకే పరిమితం చేశారు. వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని సంవత్సరంలో కోటి ఉద్యోగాలు ఇస్తామని, ఊరికి ఒక రైల్వే స్టేషన్ పెడతామని, మండలానికి ఒక ఓడరేవు కడతామని, వాళ్ళు వాగ్దానాలు చేశారు. నినాదాల హోరులో ప్రజలు అధికారాన్ని కట్టపెడతారని భ్రమల్లో, పేద ప్రజలచే ఇవాళ్ల భంగపడినారు. తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొన్న సంక్షేమ కార్యక్రమాల్లో 5 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఇదే శాసనసభలో పోయిన సమావేశంలో చెబితే చాలామంది అపనమ్మకంగా నిజంగా ఇది సాధ్యం అవుతుందా? 5 లక్షల కుటుంబాలకు ఇళ్ళ స్థలాల పట్టాలు ఎట్లా ఇస్తారు అని ప్రశ్నించారు. దాదాపు 3 లక్షల మైచిలుకు ఇళ్ళ స్థలాల పట్టాలు అందచేయడం జరిగింది. రేపు మార్చి లోపల ఈ వేగంతో పని చేస్తే 5 పలక్షల నుండి 10 లోల ఇళ్ళ స్థలాలకు పట్టాలు ఇచ్చినా ఆశ్చర్యపోవలసిన పనిలేదు. ఈ ప్రభుత్వం పనితీరుకు ఇది నిదర్శనం. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇళ్ళ నిర్మాణ వ్యయాన్ని 17,500/- రూపాయలకు పెంచి లక్షలాది ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. చాలా సంవత్సరాలుగా అధికారానికి అలవాటు పడ్డాము. గ్రామస్థాయిలో సర్పంచులు, ఎం.పి.టి.సి. సభ్యులు, జడ్.పి.టి.సి. సభ్యులు

ఎం.ఎల్.ఎల. అధికారాలు, మంత్రుల అధికారాలు, ఇవాళ అధికారం కావాలని ఆలోచన తోటి కాలం వెళ్లబుచ్చుతున్నారు. నిజమైన అధికారం ప్రజలదే అన్న విధానాన్ని తెలుగు దేశం ప్రభుత్వం అమలుచేస్తున్నది. విచక్షణాధికారాలను చాలా సందర్భాలలో ఉన్న వాటిని తెలుగుదేశం ప్రభుత్వం వదులుకొన్నది. ట్రాన్స్‌ఫర్సు విషయంలో కౌన్సిలింగ్ సిస్టమ్, లబ్ధిదారుల ఎంపికలో గ్రామ సభలో కౌన్సిలింగ్ సిస్టమ్, పెన్షన్ ఇచ్చి కౌన్సిలింగ్ పెడుతున్నాము. రెండు లక్షల మందికి పెన్షన్‌లు ఎక్కడ ఇచ్చారని ఒక సభ్యుడు వేసిన ప్రశ్న పత్రికల్లో వచ్చింది. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజానీకానికి ఆల్‌రెడీ పెన్షన్ అందజేశాము. రాబోయే జన్మభూమిలో మరింత పెద్దసంఖ్యలో కొత్తగా పెన్షన్సు ఇవ్వవలసిన అవసరం వుందని చెప్పి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో 4 లక్షల 30 వేల మందికి పెన్షన్సు ఇచ్చారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రెండు లక్షలకు పైగా పెన్షన్సు ఇవ్వడం జరిగింది. పేద ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంకా గణనీయంగా పెంచవలసిన అవసరం ఉంది. దీనిని సానుభూతితో పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో జన్మభూమిలో కమ్యూనిటీ వర్క్స్ పేరుతో 95,719 పనులు తీసుకోవడం జరిగింది. అందులో 95.607 పనులు మంజూరు చేయడం, 87,356 పనులు గ్రౌండు అయినాయి. వాటిలో 64,360 పనులు పూర్తి చేసుకోవడం జరిగింది. 522 కోట్ల రూపాయలు పేమెంటు చేయడం జరిగింది. మొత్తం 1348 కోట్ల రూపాయలు జన్మభూమి కార్యక్రమంలో సామాజిక అవసరాలు తీర్చడం కోసం తీసుకోవడం జరిగింది. హెల్త్ క్యాంపు ఆర్గనైజ్ చేస్తే 29 వేల మంది ఉపయోగించుకొన్నారు. అదేవిధంగా 85 లక్షల 68 వేల మందికి పెన్షను ప్రయోజనం కల్గింది. వెటర్నరీ క్యాంపు పెడితే రెండు లక్షల కుటుంబాల వారు పశుసంపదను తీసుకొని వెళ్లి వైద్యం చేయించుకొన్నారు.

1.40 మ. తొమ్మిదవ విడత జన్మభూమి సందర్భంగా సుమారు రూ. 5,72,000 మొత్తం డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య లోపం ఉన్నది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పథకం క్రింద వ్యక్తికి రూ. 2,000 ప్రభుత్వ పరంగా మంజూరు చేసి గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యాన్ని కాపాడటానికి ప్రయత్నం చేస్తున్నాము. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యానికి గతంలో ఎవరూ సరైన ప్రాధాన్యం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన విషయాన్ని గమనించిన ప్రభుత్వం వారి సౌకర్యార్థం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రత్యేకించి గుర్తుచేస్తున్నాను. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పనులను హేబిటేషన్ కమిటీలు ఫామ్ చేసి వాటి ద్వారా చేపిస్తున్నాము ఎవరికైనా అపోహలు ఉంటే ఆ గ్రామసభలలో జరుగుతున్న పనుల తీరుతెన్నుల గురించి సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఇవ్వాలి. ఏదైనా సమావేశం పెడితే సమావేశానికి రాకుండా, సలహాలు, సూచనలు ఇవ్వకుండా, విమర్శించడమే ఏకైక సిద్ధాంతంగా, అధికారమే లక్ష్యంగా రాజకీయపార్టీలు పనిచేసే విధానం సరైన విధానం కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ప్రత్యేకించి జన్మభూమి కార్యక్రమంలో సాధించిన విజయాలను, రైతులను ఆదుకున్న తీరును పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులు శరద్ పవార్ అప్రిషియేట్ చేస్తే ఇక్కడ ఉన్నవారికి కడుపుమండింది. మంచిని మంచిగా చెప్పాలి. ఒక రాజకీయ పార్టీకి చెందిన ఆర్థిక సంఘాల సెల్‌లో ఉండే జె. రమేష్ అనే ఒకాయన పత్రికలలో చెప్పారు. భారతదేశం అంతటా ఆంక్షలు పెట్టినా ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడుగారి విధానలవల్ల

బయటనుండి డబ్బు వచ్చిందని రికార్డెడ్‌గా అప్రీషియేట్ చేస్తే ఇక్కడ ఉన్నవారు అది డైజెస్టు చేసుకోలేకపోతున్నారు. ఇటీవల కాలంలో జరిగిన విషయాలు కూడా మీకు తెలుసు. కాంగ్రెస్‌పార్టీకి చెందిన దిగ్విజయ్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధ్యయనం చేసి ఎక్స్‌పరిమెంటల్‌గా తన రాష్ట్రంలో అమలుచేయాలనే ఒక మంచి ఆలోచనతో ఇక్కడకు రావటానికి ప్రయత్నిస్తే అక్కడ కూడా మెకాలొడ్డి దయచేసి రావద్దు, వస్తే చూస్తారు, చూస్తే అప్రీషియేట్ చేస్తారు, మా వాదన పసలేదు, అయినా మా వాదన కొనసాగించాలి కాబట్టి రావొద్దని కాళ్ళా వేళ్ళా పడ్డ సంగతి పత్రికలలో చదివాము, చాలా బాధాకరము. ఎవరైనా ఏదైనా మంచి పద్ధతిలో పోతే అనుసరించాలి. అనుకరించాలి ప్రజలకు ప్రయోజనం జరిగితే దానిని బాధగా తీసుకోకూడదు. బయట రాష్ట్రాలలో చేసే పనులే ఈ రాష్ట్రంలో చేస్తే మెచ్చుకోవటానికి, ఒప్పుకోవటానికి సిద్ధంగా లేరు. మీటింగ్స్ పెట్టి విమర్శిస్తున్నారు.

విద్యుచ్ఛక్తి సంస్కరణలు ఒరిస్సాలో చేస్తే విప్లవాత్మకం, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు చేస్తే అప్రజాస్వామికం. తరువాత సోనియాగారు ఒక మీటింగ్ పెట్టి ప్రత్యేకంగా ఒరిస్సా విధానాన్ని మిగిలిన చోట్ల కూడా కొనసాగిస్తామని చెప్పారు. ఢిల్లీ కాంగ్రెస్‌కు ఒక నీతి, గత కాంగ్రెస్‌కు ఒక నీతి చెబుతున్నారు. జాతీయ పార్టీ, ప్రాంతీయ పార్టీ, ప్రాంతాలలో ముఠాలు ఉన్న పార్టీ. తమ ఆలోచన ఏమిటో జాతీయ కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా చెప్పింది. ఒరిస్సాలో జరుగుతున్న సంస్కరణలు దేశం అంతటా చేస్తామని అంటున్నారు. అయితే ఇక్కడ మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న విద్యుచ్ఛక్తి సంస్కరణలకు మీరు మోకాలు అడ్డుతున్నారు. మీరు దుర్బుద్ధితో విమర్శలు చేస్తున్నారు. రాబోయే రోజులలో వెలుతురు ఉండాలా, ఉండకూడదా? మీరు సమ్మెలు, రాస్తారోకోలు మొదలుపెడితే ఒక్కరు స్వైతం రావటంలేదు. ప్రజలకు కావలసినది క్వాలిటీ పవర్, అన్‌ఇంటరప్టెడ్ పవర్ మీ ఇన్నాళ్ళ దుష్పరిపాలన కారణంగా రాష్ట్రంలో చీకటి అలుముకుని ఉంది, దానిని సరిదిద్ది రాష్ట్ర ప్రజానీకానికి అంధకారం నుండి వెలుతురు ప్రసరించేందుకు సంస్కరణలు తెచ్చాము. చంద్రుని చల్లని వెలుగులో ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని సాధించి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దుకుంటుందని ఈ సందర్భంగా మనవిచేసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఋణాంధ్రప్రదేశ్, స్వాహా ఆంధ్రప్రదేశ్‌గా మారుతుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విషయానికి వస్తే రాజీవ్‌గాంధీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చెస్తే 21వ శతాబ్దంలోకి మనం పోతున్నామని గొప్పలు చెప్పుకున్నారు. ఢిల్లీలో నాయకత్వంలో ఉన్నవారు అదే కుటుంబం నుండి వచ్చినవారు, త్యాగాలు చేసిన కుటుంబంవారిని చెప్పుకుంటున్నారు. అదే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో నేడు గణనీయమైన అభివృద్ధి సాధిస్తే మీరు జీర్ణం చేసుకోలేకపోతున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఎక్కువగా మాట్లాడబాకు తమ్ముడూ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మనవి పబ్లిసిటీ ఎక్కువ, పెర్ఫార్మెన్స్ తక్కువ. మిగిలిన రాష్ట్రాలైన కర్నాటక, మద్రాసు, మహారాష్ట్ర వెస్ట్ బెంగాల్‌తో పోలిస్తే ఆయా రాష్ట్రాలు మనకంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఎంతో ముందంజలో ఉన్నాయి. ఆ విషయం మరచిపోకూడదు. మన సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్ మొత్తం కలిపితే సుమారు రూ. 250 కోట్లు కాగా ఒక్క కర్నాటకనే సుమారు రూ.2500 కోట్లు విలువచేసే సాఫ్ట్‌వేర్ ఎగుమతి చేస్తుందని మనవిచేస్తున్నాను. మీ గవర్నమెంట్ విషయంలో పబ్లిసిటీ పెర్ఫార్మెన్స్ కంటే ఎక్కువగా ఉంది, ఎడ్వర్టైజ్‌మెంట్ ఎఛీవ్‌మెంట్ కంటే ఎక్కువగా ఉంది. మీ ముఖ్యమంత్రి ఎక్కువ చెబుతాడు, తక్కువ చెస్తాడు. మీ గవర్నమెంట్ యాటిట్యూడ్ ఇది, మీ గవర్నమెంట్ పెర్ఫార్మెన్స్ ఇది.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- మీరు డైజస్ట్ చేసుకోలేని పరిస్థితిలో ఉంటే మేము జాలిపడటం తప్ప ఏమీ చేయలేము. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల దూరదృష్టివల్ల ....

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- రైతులు అందుకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- ప్రపంచంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో లీడర్స్‌గా చెప్ప బడేవారు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అదే మేము అనేది, మీ విధానాలు కోటీశ్వరుల కోరిక.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రాష్ట్రంలో ప్రజల అవసరాలు తీర్చటానికి. పేద ప్రజల అవసరాలు, సమస్యలు తీర్చటానికి ఇది ఉపయోగిస్తున్నాం. రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో దీనిని ప్రవేశపెట్టడంవల్ల పేద వర్గాలకు సత్వర న్యాయం జరుగుతుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని నేడు ప్రభుత్వం ఉపయోగించుకుంటున్న తీరు అందరూ హర్షిస్తున్నారు మొన్నటికిమొన్న నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ డీరైల్ అయినది. అందులో ప్రయాణిస్తున్న మాజీ ఛీఫ్ విప్‌గారు అర్థరాత్రి ఆ సమయాన సెల్ ఫోన్ చేసి సమాచారాన్ని ఇచ్చిన విషయాన్ని పత్రికలలో గొప్పగా వచ్చిన విషయాన్ని మనం చదువుకున్నాము అది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వల్లనే సాధ్యమైనది. మారుమూల పల్లెల్లో కూడా ప్రజలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీవల్ల జరుగుతున్న విషయాలు తెలుసుకోగలుగుతున్నారు. మీరు చేస్తే బ్రహ్మాండం, అదే మేము మరింత పకడ్బందీగా, ప్రయోజనకరంగా, ఉపయోగకరంగా ఇంప్లిమెంట్ చేసి పెద్దపెద్ద కంపెనీలు ఈ రాష్ట్రానికి తీసుకువస్తే మీకు కడుపుమండుతున్నది ఇన్ఫర్మేషన్ అనేది మీ చెప్పుచేతలలో ఉండాలని మీరు కోరుకుంటున్నారు. సామాన్యుల గురించి ఆలోచించి వారికి అవగాహన ఇస్తున్న ప్రభుత్వం భారతదేశంలో ఈ ప్రభుత్వం మాత్రమే. మిగిలిన ఎవరూ దీనిపై పెద్దయెత్తున చర్యలు తీసుకోలేదు. ఇన్ఫర్మేషన్ ఈజ్ పవర్. ఇన్ఫర్మేషన్ ఉన్నవారు ఇన్ఫర్మేషన్ లేని వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఆ ఎక్స్‌ప్లాయిటేషన్ పోవాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పెట్టుబడిన నామమాత్రంగా పెట్టి

విజయాలను సాధిస్తున్న ఒక ముఖ్యమంత్రి పనితీరును, ఆయను ఆలోచనా విధానాన్ని అందరూ ఈ రోజు హర్షించి రాష్ట్రానికి వస్తున్నారు. రూ. 50 లక్షల పనిలో కూడా కోట్ల రూపాయలు తిన్నారనే సంస్కృతి కొందరిది. ప్రతి దానికి ఏవేవో ఎట్రిబ్యూట్ చేసి షార్ట్‌కట్ మెథడ్‌లో అధికారంలోకి రావాలనే దుర్బుద్ధితో చేసే పనులను ప్రజలు హర్షించరు. అభివృద్ధి అనేది ఒక్కసారి జరగదు, ఒక్కసారిగా ఆగిపోదు. చంద్రబాబునాయుడుగారు రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నారు. "స్మార్ట్" అనే పద్ధతిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని చూస్తున్నారు. జనార్ధన్‌రెడ్డిగారూ, 'స్మార్ట్' అంటే మీరు అనుకునే స్మార్ట్.కాదు. 'స్మార్ట్' అంటే సింపుల్, మోరల్, ఎకౌంటబుల్, రెస్పాన్సివ్, ట్రాన్స్‌పరెంట్ అని అర్థం. ఆ విధంగా ప్రభుత్వం ఆలోచించి అందుకు అనుగుణంగా పనిచేస్తోంది.

1.50 మ. ఈరోజు ప్రజలకు జవాబుదారీతనంతో ప్రభుత్వం పనిచేస్తున్నది. అర్థం చేసుకోలేనివారు దానిని సరియైనరీతిలో ప్రజానీకానికి విడమరచి చెప్పే ప్రక్రియలో ప్రభుత్వానికి అన్నిరకాలుగా అడ్డంకులు కల్పించి రాజకీయం చేస్తున్నారు. రాజకీయం అంటే ప్రజలకు మేలు చేయడం. అభివృద్ధి అంటే ప్రజల అవసరాలను తీర్చడం, ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటిని పరిష్కరించడం. రాజకీయం అభివృద్ధి ప్రక్రియలో ప్రధాన అంశంగా ఉండాలి కాని రాజకీయం అంటే ఎదుటి వ్యక్తులపైన బురద చల్లడం ఒక విధానంగా, ఒక వ్యసనంగా మారింది. ఇది ఒక దుర్విధానమని ఈ సందర్భంగా మీకు మనవిచేస్తున్నాను. ఈ రోజు జాతీయస్థాయిలో చర్చ జరగవలసిన అవసరముంది. రకరకాల కార్యక్రమాల పేరు మీద, సబ్సిడీల పేరు మీద ఎంతమేరకు మనం ప్రభుత్వాలను నడప గలుగుతాం? ఈ రోజు సబ్సిడీలు ఏ మేరకు ఉండాలి, ఏ సెక్షన్స్‌కు ఉండాలి, ఎవరి ప్రయోజనాలకు ఉండాలి, అవి ఎంతకాలం కొనసాగించాలనే దాని మీద చర్చ జరగవలసిన అవసరముంది. ఈ సందర్భంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను విస్మరించకుండా అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతుల్యం చేసే ప్రక్రియలో ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. ప్రతిదానిని విమర్శించడమే ధ్యేయంగా, పనిగా పెట్టుకున్న రాజకీయ పార్టీలు ఈ రోజు అన్ని స్థాయిలో కూడా ఒక విష సంస్కృతిని, ఒక ముఠా సంస్కృతిని ఈ రాష్ట్రంలో ప్రోత్సహించే ప్రక్రియను మాత్రం ప్రజలు హర్షించరు, ఆమోదించరు. మనం ఈ శాసన సభలో చాలాసార్లు చర్చించుకున్నాం. చాల సందర్భాలలో మాట్లాడుకున్నాం. హింస తగ్గాలని, నేరాలు తగ్గాలని, నేర ప్రవృత్తి రాజకీయాల నుండి పోవాలంటే ఈ రోజు ముఠా నాయకుల చేతుల్లో రాజకీయపార్టీలను పెడితే ఏమైపోతుందన్న రీతిలో ఈ రోజు సామాన్యుడు బాధపడుతున్నాడు, మథనపడుతున్నాడు. చంద్రబాబునాయుడుగారు కష్టపడు తున్నాడు, ఈయనకు అవరోధాలు కల్పిస్తున్నారు, ఇది సరియైన విధానం కాదని చెప్పి ఈ రోజు సామాన్యుడు మారుమూల పల్లెల్లో, ఆవేదనతో, బాధతో ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పుడు, ఎవరు అడ్డుకున్నా కొనసాగించడానికి ప్రజల అండదండలే కారణమని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమందికి ఎవరు ఏమి చెప్పారో అర్థం కాదు. ఈ సందర్భంగా నాకు ఒకాయన చెప్పిన విషయం గుర్తుకొస్తున్నది. ఆయన తన కొడుకును ఒక స్కూలులో చేర్పించాడు. ఆ తండ్రి వెళ్లి టీచర్‌ను మా పిల్లవాడు ఎలా

చదువుతున్నాడని అడుగుతాడు. బాగానే చదువుతున్నాడు కాని, ఏదైనా పదం పలకమంటే సరిగా పలకడు. సిటీ అనమంటే కిటీ అంటాడు. సింప్లిసిటీ అనమంటే కింప్లికిటీ అంటాడు అని ఆ టీచర్ చెబితే వాడి కెపాకిటీ అంత అని అన్నాడని ఆ తండ్రి. అంటే మీ ఆలోచనా విధానం, మీ పార్టీ ఆలోచనా విధానం అది. ఈ రోజు మీరు కూడా అదేరకంగా పోతున్నారు. అందుకే ప్రజలు మీకు సానుభూతి తెలుపుతున్నారు. రాజకీయాల్లో కూడా ఒక స్వచ్ఛత ఉండాలి. రాజకీయాల్లో ఒక విధానం ఉండాలి. ఒరిస్సాలో ఒక విధానం, ఆంధ్రప్రదేశ్‌లో ఒక విధానం. దేశవ్యాప్తంగా ఒక విధానం. చంద్రబాబునాయుడుగారి విధానాలు ప్రజలకు అనుగుణంగా, ప్రజల ఆలోచనలకు రూపమిచ్చే రీతిలో పనిచేస్తున్న సందర్భంలో మీరు మాత్రం ప్రజలను అయోమయంలో పడేసే ఏకైక కార్యక్రమాన్ని పెట్టుకున్నారు. ఇది ప్రజలు హర్షించరు. ఆమోదించరని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- బీహార్ గవర్నమెంటును రద్దు చేశారు కదా.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- ఎవరికీ కన్‌ఫ్యూజన్ లేదు. ఆర్టికల్ 356 మీద, దేని మీదా కన్‌ఫ్యూజన్ లేదు మీరు హైదరాబాదులో ఒక మాట, రాయలసీమలో ఒక మాట, ఆంధ్రాలో ఒక మాట మూడు కాంగ్రెస్, నాలుగు ముఠాలు. మీరు వాటిలో సతమతమవుతున్నారు గాని మాకెవరికీ కన్‌ఫ్యూజన్ లేదు. ఈ ప్రభుత్వానికి గాని, ఈ పార్టీకి గానీ స్పష్టమైన ఆలోచన ఉంది, స్పష్టమైన విధానం ఉంది. ఈ రోజు ప్రజల భాగస్వామ్యం తోనే పనులు చేయగలుగుతాం. ఈ రాష్ట్రంలో ఒక మంచి వ్యక్తి, ఒక గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త గవర్నర్‌గా ఉన్నారు. నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానానికి రూపకల్పన చేసి, ఆచరణలో సాధ్యమయ్యే పనులు చేసే మంత్రివర్గముంది. కష్టపడి పనిచేసే శాసనసభ్యులున్నారు. ఈనాడు ప్రజానీకానికి మంచి జరుగుతోంది. ఏ మారుమూల పల్లె తీసుకున్నా మీరు ఎక్కడికి పోయి చూసినా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి. చిన్న చిన్న గ్రామాల్లో సైతం నీళ్ల ట్యాంకుల నిర్మాణం గాని, రోడ్ల ఏర్పాటు గానీ, స్కూలు భవనాల నిర్మాణం గాని, వేలాది టీచర్ల నియామకం పేరుతో ఈ రోజు విద్యారంగానికి ఇచ్చిన ప్రోత్సాహం గాని, ప్రత్యేకించి నేను ఈ సందర్భంగా మనవిచేసేది ఏమంటే ఐదు సంవత్సరాల కాలంలో 1989 నుంచి 1994 మధ్యకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క టీచర్‌ను కూడా ఈ రాష్ట్రంలో నియమించలేదు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఇప్పటికే ఒక లక్షా పదివేల మంది టీచర్లను నియామకం చేసిన విషయాన్ని ప్రజలు హర్షిస్తున్నారు. ప్రజల ప్రయోజనాలు కాపాడడానికి, పల్లెసీమల్లో ఉన్న పేద ప్రజానీకానికి సరియైన విద్యావిధానం కల్పించడానికి ఈ రోజు కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది. ఆడబిడ్డల సంరక్షణ పథకం తీసుకున్నా, ఏ కార్యక్రమం తీసుకున్నా ప్రజల ఆమోదంతో, వారి సహకారంతో ఈ కార్యక్రమాలు అమలవుతున్నాయి. నిరంతరం శ్రమించే ఈ ప్రభుత్వానికి చేయూతనివ్వవలసిన అవసరముంది. ఈ వేదిక ద్వారా ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ శతాబ్దంలో ప్రత్యేకించి జరుగుతున్న చివరి బడ్జెట్ సమావేశంగా ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్‌గారు చేసిన ప్రసంగం ఈ రోజు

వాస్తవంగా ప్రభుత్వ పాలసీ డాక్యుమెంట్‌గా మనం తీసుకున్నట్లయితే ప్రభుత్వ పాలసీలు చాల క్లియర్‌గా ఉన్నాయి. సమాజంలో అట్టడుగునవున్న పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం, అట్టడుగునవున్న అణగారిన ప్రజానీకానికి చేయూతనిచ్చే కార్యక్రమాల పేరు మీద కృషి చేస్తున్న ఈ ప్రభుత్వ ధ్యేయం ఒక్కటే. ఈ ప్రభుత్వ ఆలోచన ఒకటే. మేము నడిచే బాట బాపూజీ బాట అని చెప్పి ఈ రోజు గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చే నిజమైన రాజకీయ వ్యవస్థ ఈ రాష్ట్రంలో ఉందని మనవిచేస్తున్నాను. ప్రజల్లో గ్లోబల్ తరహా ప్రచారాన్ని చేస్తే మేము అధికారంలోకి వస్తామని మీరు ఒకవైపు ఉన్నారు. ఈ రోజు అభివృద్ధికాముకులుగా మేము మరోవైపు ఉన్నాము. ఈ రాష్ట్రంలో అ రాచకానికి అభివృద్ధికి మధ్య ఒక యుద్ధం జరుగుతున్నది. అరాచకానికి, అభివృద్ధికి మధ్య ఒక పోటీ జరుగుతున్నది. ఇందులో ప్రజలే న్యాయనిర్ణేతలుగా ఉంటారు. అభివృద్ధి కాముకులైన ఈ రాష్ట్ర ప్రజానీకం మీరు అధికారంలో ఉన్నపుడు అన్ని రంగాలలో మోస పోయామని, సరియైన రీతిలో స్పందిస్తారని చెప్పి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఈ రాష్ట్రం అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, స్వర్ణాంధ్రప్రదేశ్‌ను సాధించి తీరుతామని నా ప్రగాఢ విశ్వాసాన్ని నమ్మకాన్ని వ్యక్త పరుస్తూ మీరు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. జై జన్మభూమి.

సార్, ఇనీషియల్‌గా తీర్మానం ప్రతిపాదించాము. you put it to vote. Mr Brahmanaiah will second it.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బ్రహ్మణయ్యగారు హౌస్‌లో లేరు కదండీ. రేపు చూద్దాం The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, the 18th February, 1999.

(The House then adjourned at 1.57 to meet again at 9.00 a.m. on Thursday, the 18th February, 1999.)

## అనుబంధము

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి మహాశయా, గౌరవనీయ శాసనసభ్యులారా!**

ఈ సహస్రాబ్ది చివరి సంవత్సరమున 1999లో జరుగుతున్న తొలి సమావేశంలో మిమ్మల్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా వుంది. ఈ దృష్ట్యా, ఈ సమావేశం చారిత్రాత్మకంగా ప్రధానమైనది. మనం గతంలో సాధించిన విజయాలను విమర్శ నాత్మకంగా సమీక్షించుకుని, నిర్మాణాత్మకదృష్టితో భవిష్యత్ కృషికి సన్నద్ధమయ్యేందుకు ఇదొక మంచి అవకాశం. ఆత్మావలోకనానికి సునిశితమైన కార్యాచరణకు సరైన సమయం ఇది. మన రాష్ట్ర శీఘ్రగతిన అభ్యున్నతిని సాధించేందుకు మన ప్రజానీకమంతా స్వేచ్ఛగా

సృజనాత్మక శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగే వికాస పథంఇదే. మనకు అపారమైన సహజవనరులు, పుష్కలంగా మానవ వనరులు ఉన్నాయి. ఎన్నో శతాబ్దాల వైభవోపేతమైన మహోజ్జ్వల సంప్రదాయం మనకు వారసత్వంగా సంక్రమించింది. రాష్ట్రం మరింత సమున్నత శిఖరాలనధిరోహించేందుకు యీనాడు మనకు ఎంతో అవశ్యకమైనవి భవిష్యత్ దార్శనికత, చిత్తశుద్ధి, కఠోరశ్రమ, దృఢదీక్ష.

భవిష్యత్ ప్రణాళికారచనకై గతాన్ని యథాతథంగా అనుసరిస్తూ పోరాదన్నది మన అభివృద్ధి వ్యూహానికి మూలాధారం. వివిధ సందర్భాల అభివృద్ధి ఘట్టాలకు, ఎదురయ్యే, సవాళ్ళకు వినూత్న నిర్వచనాలతో ప్రపంచమంతటా పలుమార్పులు చోటు చేసుకుంటున్నాయి ఒకవైపు ప్రపంచీకరణము, మరోవైపు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆవిర్భావం శక్తివంతంగా ఉత్తేజకరమైన అభివృద్ధి అవకాశాలను కల్పిస్తున్నాయి. తద్వారా అంతరాలు, సమయం అదుపవుతున్నాయి. సాహసోపేతమైన నూతన ప్రపంచపు సవాళ్ళను ఎదుర్కొనడానికి సమగ్ర మానవ వికాసాన్ని సాధించేందుకు సరికొత్త పరికరాలను, సాంకేతిక పద్ధతులను రూపొందించుకోవలసి వుంటుంది. మానవాళి అభ్యున్నతినే కీలక లక్ష్యంగా పరిగణించి జీవితాన్ని ఒక పవిత్రమైన దృక్పథంతో అవలోకనంచేసుకోవాలి. అభివృద్ధిలో అందరూ భాగస్వాములై సామాజిక బాధ్యత స్వీకరించినపుడే ఆర్థిక సంస్కరణలు సార్థకమై, పరిపూర్ణతను సంతరించుకుంటాయి. పేదరికం నుండి, కొరత నుండి విముక్తమయ్యే హక్కు ప్రతి వ్యక్తికీ వుంది. ఇందుకోసం అభివృద్ధికి అవకాశాలను కల్పిస్తూ, సామాజిక న్యాయాన్ని పెంపొందించడమనేది ఏకకాలంలో జరగాలి. సంపత్తిని పెంచుకుంటూనే, ఉపేక్షిత ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలి, ప్రాకృతికంగా వెనుకబడివున్న ప్రాంతాలనూ అభివృద్ధిపరచాలి. ఆర్థిక వికాసంతో అభ్యున్నతిలో చలనం వచ్చి, ఉపాధి అవకాశాలు కల్గుతాయి. ప్రభుత్వానికి అదనపు వనరులు సమకూరుతాయి. అట్టడుగు నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా పేదరికం నిర్మూలనకు, ప్రాథమిక విద్యాభివృద్ధికి, ఆరోగ్య సేవలకు ఇతరత్రా మౌలిక సదుపాయాల కల్పనకు ఈ వనరులను తిరిగి వినియోగించాలి.

మానవ వనరుల వికాసం, ప్రాకృతిక వనరుల సక్రమ నిర్వహణ, పునరుత్పాదకత, ఉపాధికల్పన ప్రజలందరి సంపూర్ణ భాగస్వామ్యంతో నెరవేరాలనేది మన అభివృద్ధి వ్యూహం. నా ప్రభుత్వ పని తీరులో యీ యథార్థం ప్రతిబింబిస్తుంది. గత 3 సంవత్సరాలుగా చేపట్టిన చర్యలు సమాజంలో పేద, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిర్దిష్టమైనట్లు స్పష్టమౌతుంది.

దూరదృష్టిగల నాయకత్వం లేకపోవడం వల్లనే అభివృద్ధికి తరచుగా ఆటంకం ఏర్పడిందని ప్రపంచ అనుభవం వల్ల వెల్లడవుతోంది. మానవ కృషితో ఏదైనా సాధ్యమే. శీఘ్రగతిన పురోగమిస్తున్న పెక్కు ఆర్థిక వ్యవస్థల విజయాలే ఇందులకు నిదర్శనాలు. ప్రవాస భారతీయులు ఈ విషయాన్ని విభిన్న జీవన రంగాలలో నిరూపించారు. అందుచేత మన ప్రజల దృక్పథాన్ని మనం స్పష్టంగా తెలుసుకోగలిగితే, ఈనాడు సంపన్న దేశాలలో మనం చూస్తున్న విధంగా సొంత రాష్ట్రంలో మనం ఉన్నత జీవన ప్రమాణాలను ఎందుకు

సాధించలేక పోతున్నామనే దానికి కారణమేదీకనపడదు. ఈ దిశలో 'విజన్ 2020' ముసాయిదా ఒక మైలురాయి. అట్టడుగు స్థాయిలో భాగస్వాములయిన వారివద్ద నుండి వినూత్న కార్యక్రమాల గురించి పొందే సమాచారం, వారి భవిష్యత్ ఆశలు, ఆకాంక్షలు, మన పాలనా యంత్రాంగపు సమిష్టి విజ్ఞానం, ఉత్తమ అంతర్జాతీయ పద్ధతుల అనుభవం, రాజకీయ నాయకత్వంలోని క్రియాశీలక దృక్పథం వీటన్నిటితోనే విజన్ 2020 పత్రానికి రూపకల్పన చేయడం జరిగింది. అది మన ప్రజల ముందుచూపును తెలియజేస్తుంది. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి ఈ పత్రంలో నిహితమయివున్న సిద్ధాంతాన్ని, ఇది సూచించిన విధానాన్ని గురించి చదవాలి, ఆకళింపుకోవాలి, అర్థం చేసుకోవాలి. ప్రజాహితానికి శ్రమకోర్చి రూపొందించిన యీ పత్రాన్ని మీదిగానే పరిగణించి, మీరు ప్రాతినిధ్యం వహించే ప్రజలతో దీన్ని గురించి చర్చించి, ఈ పత్రాన్ని మరింత పరిపుష్టం చేయడానికిగాను నిర్మాణాత్మక సూచనలు చేయగలరని ఆశిస్తున్నాను. దీన్ని వాస్తవికం చేయడానికి కలసికట్టుగా కృషి చేయవలసిందిగా ఈ సభలోని గౌరవనీయ సభ్యులందరిని ఈ సందర్భంగా కోరుతున్నాను.

కేవలం భవిష్యత్ ప్రగతి వ్యూహానికంటే యీ విజన్ మరెంతో ఉన్నతమైనది. ప్రభుత్వాశయాలకు, ప్రజల ఆకాంక్షలకు ఇది ఒక రూపకల్పన మన ప్రజానీకపు పరిపూర్ణ శ్రేయస్సుకు పునాదిగానిలిచేది, ప్రభుత్వ ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగం ప్రసాదించే ప్రాథమిక హక్కులు, మౌళిక నిధుల సమిష్టిఫలితమేనని యీ విజన్ వక్కాణిస్తుంది.

ఈ సూత్రాలను విలువలను దృష్టిలో వుంచుకుని, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్రం చేపట్టిన ప్రథమ భారీ ప్రయత్నంగా జన్మభూమి కార్యక్రమం రూపొందించ బడింది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని, స్వచ్ఛందసేవ ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం అనే సూత్రాలను ఇందులో పొందు పరచడమయింది. జన్మభూమికి సంబంధించిన ఆలోచనలు, చర్చలు ప్రతివిడతలో స్థిరంగా పురోభివృద్ధిని సాధిస్తున్నాయి. అసాధ్య మనుకొన్నవన్నీ జన్మభూమి ద్వారా సుసాధ్యమౌ తున్నాయి. ప్రజల హృదయాలలో స్పందనతీసుకువచ్చి ప్రభుత్వం బాధ్యతాయుతంగా మార్పుకు దోహదపడగలదనే అంశానికి ఇది ఒక ఉదాహరణ. ఇప్పటివరకు 87,000 కు మించి సామాజిక పనులను ప్రారంభించడమయింది. వీటి విలువ రూ. 1200 కోట్ల కంటె ఎక్కువగా వుంటుంది. ఇందులో ప్రభుత్వ వాటా రూ. 863 కోట్లు. ఆర్థికేతర సామాజిక అవసరాలు, వ్యక్తిగత కుటుంబ అవసరాలలో దాదాపుగా 90 శాతం వరకు తీర్చడం జరిగింది.

స్వయం సహాయం పట్ల, విధులు, బాధ్యతల పట్ల అవగాహన పెంపొందిస్తూ, ఆరోగ్య శిబిరాలు, పశుసంవర్ధన శిబిరాలు, పారిశుద్ధ్య కార్యక్రమం, చెట్లు నాటే కార్యక్రమం, పాఠశాలలలో విద్యార్థులను చేర్చే కార్యక్రమం, కాలుష్యనివారణకు ఉద్యమించడం వంటి వివిధ కార్యక్రమాలలో పురుషులు, మహిళలు, పిల్లలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం జరుగుతున్నది. అంటరానితనం, వరకట్న వ్యవస్థ, బాలకార్మికులు మున్నగువంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజలను జాగృతపరచి, మొత్తం మీద

చైతన్యాన్ని తీసుకువచ్చింది. నానాటికీ పెరిగే ప్రజాదరణే జన్మభూమి విజయానికి సాక్షి భూతంగావుంటోంది. వ్యక్తిగత వికాసానికి, సమాజవికాసానికి సాటిలేని సాధనంగా నిలిచింది.

ఏదైన అభివృద్ధి కార్యక్రమం విజయవంతం కావలంటే దాని రూపకల్పనలో, అమలులో లబ్ధిదార్ల పాలుపంచుకోవడం చాలా ముఖ్యం ప్రణాళిక విధానంలో, పథకాల నిర్వహణలో వినియోగదారులకు అర్థవంతమైన ప్రమేయం కల్పించకపోవడం వల్ల గడచిన అయిదు దశాబ్దాలలో అభివృద్ధి అసమానంగా బాగా తక్కువస్థాయిలో ఉండిపోయింది. ప్రకృతి వనరులు, మానవవనరుల అభివృద్ధి, నిర్వహణ, పునరుత్పత్తి, ఉపాధికల్పనా రంగాలలో మన రాష్ట్రంలోని స్వయం సహాయ గ్రూపులు సాధించిన విజయాలు దేశ, విదేశాల ప్రశంసలను అందుకున్నాయి. నీటి వినియోగదారుల సంఘాలు, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కమిటీలు, వన సంరక్షణ సమితులు, కీలక ప్రకృతి వనరుల నిర్వహణ, పునరుత్పత్తిపై గొప్ప ప్రభావాన్ని చూపించాయి. రికార్డుస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులను సాధించడం ద్వారా అద్భుత ఫలితాలను పొందడం జరుగుతున్నది. ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ప్రాంతాలలో ఆరోగ్య సంస్థల సలహాసంఘాలు, విద్యాకమిటీలు, మాతృసంఘాలు సమాజంలో మౌలిక సేవలను మెరుగుపరుస్తూ, తద్వారా మానవవనరుల వికాస కృషిలో తమ ఉనికినిచాటుతున్నాయి. డ్వాక్రా, సిఎంఇవై, ఆదరణ కార్యక్రమాల వంటి సాటిలేని ప్రయోగాలతో గ్రామీణ ఉపాధికల్పనలో పురోగతి సుసాధ్యమయినది. పరిశుభ్రం – పచ్చదనం కార్యక్రమం పట్ల ప్రజాదరణపెరిగి అందరు కలిసి పనిచేయటం, శ్రమగౌరవాన్ని పెంపొందించటం సాధ్యపడింది.

చట్టరీత్యా రూపొందించబడిన నీటి వినియోగదారుల సంఘాలకు తగినన్ని నిధులు సమకూర్చటంవల్ల ప్రస్తుత పంటకాలంలో కాల్వచివరి భూములకు అదనంగా 5.12 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావటం జరిగింది. ఇది అపూర్వ సంఘటన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆదర్శాన్ని ఈ విషయంలో అనుసరించాలని ఇతర రాష్ట్రాలు కోరుకుంటున్నాయి. 12 లక్షల మంది గ్రామీణ ప్రజలతో 6,000 లకు పైగా వనసంరక్షణ సమితులు అటవీ ప్రాంతంలోని దాదాపు 145 లక్షల హెక్టార్ల భూమిని ఇప్పుడు పునరుద్ధరిస్తున్నాయి వన సంరక్షణ సమితుల ద్వారా క్షీణించిన అడవులను పరిరక్షించి, అభివృద్ధి చేయడంలో సమిష్టి అటవీ యాజమాన్య కార్యక్రమం సాధించిన విజయం ప్రజలు ప్రభుత్వం కలిసికట్టుగా కృషి చేస్తే ఎంతఘనకార్యం సాధించగలరో సూచిస్తున్నది. రాష్ట్రంలోని 4,000కు పైగా వాటరుషెడ్ ప్రాంతాలలో భూసారపరిరక్షణలో, నేలతేమను సంరక్షించడంలో వాటర్‌షెడ్ అభివృద్ధి కమిటీలు అదేమాదిరి విజయాన్ని సాధించాయి. తత్ఫలితంగా, భూసార ఉత్పాదకతలో మెరుగుదల మాత్రమే కాకుండా భూగర్భజలాల స్తోమతను రీఛార్జింగ్ చేయడానికి వీలు కలిగింది. వాటర్‌హార్వెస్టింగ్ నిర్మాణాల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపడమయింది. ఇది ముఖ్యంగా అనావృష్టి పీడిత ప్రాంతాలలో మంచినీటి సదుపాయాన్ని ఇప్పటికే మెరుగుపరచాయి

మరొక ప్రధాన సంస్కరణగా చట్టరీత్యా రూపొందించిన పాఠశాల కమిటీలకు వనరులను బదిలీ చేయటం జరిగింది. ఈ చట్టం మెరుగైన విద్యా ప్రణాళికను రూపొందించి, నిర్వహించి, అభివృద్ధిపరచేందుకు ఆ కమిటీలకు అధికారమిస్తున్నది ఇప్పటివరకు 60,00 లకుపైగా పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. సమగ్ర విద్య ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం, నిధుల సక్రమవినియోగం ఉండేలా చూస్తాయి. అదేవిధంగా, దాదాపు 12,000 ఆరోగ్య సంస్థలకు చెందిన సలహాసంఘాలు, మెరుగైన ఆరోగ్య సర్వీసుల కొరకు సామాజిక భాగస్వామ్యం వుండేలా చూస్తాయి. రాష్ట్రంలోని 31 బోధనా ఆసుపత్రులకు, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీలను ఏర్పాటుచేయడమయింది. వాటిపాత్రను, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించటం జరిగింది. ఐసిడిఎస్ కార్యక్రమం క్రింద సర్వీసుల నాణ్యతను మెరుగుపరచటం కొరకు ఒక్కొక్క దానిలో 15-20 సభ్యులతో దాదాపుగా, 6,000 మాతల సంఘాలను ఏర్పాటు చేయడమయింది. అంగనవాడి వర్కర్లను నియమించటానికి, నిర్మాణాలను, అంగనవాడి కేంద్రాల పనివిధానాన్ని పర్యవేక్షించటానికి, విద్య, పౌష్టికాహారం, మౌలిక ఆరోగ్య తనిఖీలను పర్యవేక్షించటానికి వారికి అధికారమివ్వడం జరిగింది.

దేశంలోని డ్వాక్రా గ్రూపులలోకల్లా 1/3 వంతు కంటే మించివున్న మన రాష్ట్రంలో డ్వాక్రా కార్యక్రమాల విజయం అందరికీ తెలిసిన విషయమే. దారిద్ర్యరేఖకు దిగువన వున్న 20 లక్షలకు పైగా మహిళలు డ్వాక్రాగ్రూపులు/స్వయం సహాయగ్రూపులలో చేరారు. వీటిద్వారా గడచిన కొద్ది సంవత్సరాలలో రూ. 250 కోట్ల కంటే ఎక్కువ మొత్తాన్ని పొదుపు చేసినట్లు అంచనా. ఈ విషయాన్ని గుర్తించి, అట్టి గ్రూపులకు సహాయం అందజేసేందుకు రూ. 44 కోట్ల మొత్తాన్ని విడుదలచేయడం జరిగింది. దీనితోపాటు గ్రూపు కార్యకలాపాల నిమిత్తం ఐ.ఆర్.డి.పి.కి 50 శాతం సబ్సిడీని ప్రత్యేకించడమయింది. పట్టణ ప్రాంతాలలోని మహిళలు, పిల్లల వికాస పథకం క్రింద మురికివాడల ప్రాంతాలలోని పేదమహిళలు పొదుపు గ్రూపులను నిర్వహించుకుంటున్నారు. ఈ సంవత్సరం రూ. 21 కోట్లకు పైగా పొదుపు చేయాలనేది నిర్దిష్ట లక్ష్యం. వెనుకబడిన తరగతుల చేతి వృత్తుల వారు తమ ఆదాయం, ఉత్పాదనను పెంపొందించుకునేందుకు రూ. 250 కోట్ల వ్యయంతో "ఆదరణ" ప్రాజెక్టును ప్రారంభించడం జరిగింది. రెండు సంవత్సరాలలో దాదాపు పది లక్షల మంది చేతి వృత్తుల వారికి సహాయం అందుతోంది. యువజనులకు (18-35 సంవత్సరాల వయోవర్గము) ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన వేరొక అద్వితీయ కార్యక్రమం సిఎంఇవై. రాష్ట్రానికి సుస్పష్టమైన యువజన విధానాన్ని నిర్దేశించడమయింది. ఈ కార్యక్రమం 20,000 గ్రూపులకు సహాయం అందిస్తుంది. ఇందునిమిత్తం రూ.120 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. ఈ స్వయం సహాయ గ్రూపులు అభివృద్ధి సాధనలో ఆదర్శవంతమైన పాత్ర వహిస్తాయి. ప్రజల అవసరాలను, ప్రజాసర్వీసులను ఏవిధంగా మెరుగు పరచాలో వీటివల్ల విదితమవుతుంది. అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర వహించేందుకు విస్తృతంగా పంచాయితీరాజ్ సంస్థలు, ఇతర స్థానిక సంస్థలు కృషిచేస్తున్నాయి. స్థానికంగానే అత్యుత్తమంగా ఏమేమి చేయగలమో వాటిని స్థానికంగానే చేయటానికి అనుమతించాలి. ఆర్థిక, పరిపాలనా అధికారాలను, బాధ్యతలను స్థానిక సంస్థలకు వికేంద్రీకరించటానికి

ఉద్దేశించిన 73వ రాజ్యాంగ సవరణను అమలుచేయడమే మా ప్రాథమిక బాధ్యత. రాష్ట్ర ఆర్థిక సంఘం చేసిన 40 సిఫారసులను ఆమోదించడమయింది. పంచాయితీరాజ్ సంస్థల అవసరాలను తీర్చడం కొరకు ప్రభుత్వంచే తగిన నిధులను విడుదల చేయడమవుతున్నది. నిధులను అప్పగించి మరిన్ని అధికారాలను సంక్రమింపచేసి, వికేంద్రీకరించడంవల్ల, పంచాయితీ రాజ్ సంస్థలు ప్రజల అవసరాలను ఆశయాలను మరింత సమర్థవంతంగా తీర్చ గలుగుతాయని, నేను విశ్వసిస్తున్నాను. రెండవ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటుచేయడ మయింది. ఈ విషయంలో సంపూర్ణ మద్దతునివ్వడానికి నా ప్రభుత్వం కట్టుబడి వుంది.

స్థానిక స్వపరిపాలన సంస్థలు, స్వయం సహాయ బృందాలు సామాన్య ప్రజల అభ్యున్నతిని, సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు కీలక పాత్ర వహిస్తాయి. వ్యవసాయం, సాగునీరు, గ్రామీణాభివృద్ధి, తత్సంబంధమైన రంగాలలో కార్యకలాపాలను ముమ్మరం చేస్తూనే, గ్రామీణ పేద ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే వున్నది. ఈ సంవత్సరం పంట దిగుబడులు మునుపెన్నడూ లేనంత అధికంగా ఉండగలవని ఆశిస్తున్నాము.

ఈ ఖరీఫ్ కాలంలో సుమారు 84 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి. రబీ కాలంలో కూడా అత్యధిక దిగుబడిని ఆశిస్తున్నాం. రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, అన్ని చర్యలను తీసుకోవడమైనది. వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరుగుతున్న దశలో అభివృద్ధి ప్రయోజనాలు ఉత్పత్తిదారునికి అందేలా చూడటానికి వినూత్న చర్యలు గైకొనడమైనది. రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అమ్ముకోవడానికి సౌకర్యాలను కల్పిస్తూ రైతుబజారులను ప్రారంభించి నూతన శకానికి నాంది పలకడమైనది. పంట రుణాలను సత్వరమే చెల్లించడానికి ఉద్దేశించిన ప్రోత్సాహక పథకం కోసం రూ. 70 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమైనది. ఇది ఉత్పత్తిదారులకు ఒక పెద్ద వరం. డ్రిప్ ఇరిగేషనును ప్రోత్సహించడం, పొలాల్లో విస్తరణ సేవలు, సబ్సిడీరేట్లపై ఉల్లివిత్తనాల పంపిణీ, రైతుల కోసం ముమ్మర శిక్షణా కార్యక్రమాలు, మండలస్థాయి సమాచార, మార్గదర్శక కేంద్రాలను ఏర్పాటుచేయడం, ప్రతిగ్రామం విత్తనాల విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి సీడ్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం వంటివి ఉత్పాదకతను మెరుగుపరచడానికి, ఉత్పత్తిదారుల రాబడిని పెంచడానికి చేపట్టిన వివిధ చర్యలలో ముఖ్యమైనవి.

వ్యవసాయ ఉత్పాదకతలో సాగునీరు కీలక పాత్రవహిస్తున్నందున, ప్రస్తుత నీటి పారుదల ప్రాంతాలలోని కాల్వ చివరి భూముల్లో 10.80 లక్షల ఎకరాల విస్తీర్ణాన్ని కొత్తగా సాగులోనికి తీసుకురావడానికి, 11.8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించ డానికి, కొనసాగుతున్న పథకాలన్నిటిని పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. మెట్టప్రాంతాలలో, చిన్న తరహా సాగునీటి పథకాలు, ఎత్తిపోతల పథకాలను ప్రోత్సహిస్తున్నది. కృష్ణానది విషయంలో అనావృష్టిపీడిత, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం వరదనీటిని వినియోగించుకోవడానికి విస్తృతచర్యలు తీసుకోవడ మవుతున్నది. తెలంగాణా ప్రాంతాలలో విస్తారంగా వున్న మెట్ట భూములకు సాగునీరు

అందించడానికి ఇచ్ఛంపల్లి, పోలవరం ప్రాజెక్టుల విషయంలో ఉత్పన్నమైన అంతర్ రాష్ట్ర సమస్యలను పరిష్కరించటానికి, గోదావరి జలాల వినియోగం కోసం తీవ్రంగా ప్రయత్నాలను చేయటం జరుగుతున్నది· వంశధార, జంఝావతి, బహూదా, తెండి, పెన్‌గంగా పథకాలకు సంబంధించిన అంతర్ రాష్ట్ర సమస్యలను పరిష్కరించడమవుతున్నది· అంతర్‌రాష్ట్ర నదీజలాల విషయంలో, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పరిరక్షించడానికి గాను, ప్రభుత్వం తమ సముచిత వాటాను పొందేలా చూడడానికి సమర్థవంతంగా రాజకీయపరమైన, చట్టపరమైన చర్యలను గైకొన్నది· వరదలు, తుఫానుల మూలంగా డెల్టాప్రాంతాలలోని రైతులకు నిరంతరం కలిగే నష్టాలను తగ్గించడానికి, పెద్ద నదుల వరద గట్లను పటిష్టపరచి యావత్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి పనులను చేపట్టడమైనది· భూసారాన్ని, తేమను సంరక్షించడంలోనూ, సాగునీటి సౌకర్యాలను విస్తరింపచేసి, నీటివినియోగ సమర్థతను మెరుగుపరచడంలోనూ, రైతుల సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంలోనూ తీసుకున్న సమగ్ర చర్యల ఫలితంగా, రాష్ట్రంలోని వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది·

భారీవర్షాలు, తుఫానుల మూలంగా రాష్ట్రానికి అపారనష్టం జరిగిన సందర్భాలలో, ప్రభుత్వం తక్షణమే ముందు జాగ్రత్త చర్యలు, సహాయక చర్యలు చేపట్టింది· కృష్ణానది వరదల సందర్భంగా పదిగంటల స్వల్ప కాలంలో ఒక లక్షమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం మున్నెన్నడూ జరగనటువంటి అద్భుత చర్య సహాయ, పునరుద్ధరణ పనుల కోసం వివిధ శాఖలకు రూ· 300 కోట్లకు మించిన మొత్తాన్ని విడుదల చేయడమైనది· బాధిత ప్రజల ప్రయోజనాలను నిరంతరం దృష్టిలో ఉంచుకొని, "ఆపద్బంధు" అనే ఒక నూతన హామీ పథకాన్ని ప్రవేశపెట్టడమైనది· ఈ పథకం క్రింద, మృతి చెందిన ప్రతి వ్యక్తి కుటుంబానికి ఒక లక్షరూపాయల ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని విడుదల చేయడమైనది·

రాష్ట్రంలో పేదరికం, ఆకలి, అలక్ష్యతకు వ్యతిరేకంగా ప్రభుత్వకృషిని అనేక పేదరిక నిర్మూలన కార్యక్రమాల ద్వారా ముమ్మరపరచడమయింది· రూ· 400·00 కోట్ల కంటె అధికంగా విలువ చేసే ప్రజా వినియోగ పనులను వివిధ కార్యక్రమాల క్రింద అమలు చేయడం జరుగుతున్నది· దారిద్ర్య రేఖకు దిగువనవున్న సుమారు 1·66 లక్షల గ్రామీణ ప్రజలకు సహాయాన్ని అందించడానికి ఐ·ఆర్·డి·పి·, ట్రైసమ్ వంటి స్వయంఉపాధి కార్యక్రమాలను అమలుపరచడమవుతున్నది· గ్రామీణ నీటిసరఫరాకు రూ· 292 కోట్లు, నీటిలోని ఫ్లోరైడు, క్షారం సమస్యను నివారించే పథకాల కోసం రూ· 613 కోట్లు, 6·4 లక్షల వ్యక్తిగత గ్రామీణ పారిశుద్ధ్య యూనిట్ల నిర్మాణం కోసం రూ· 126 కోట్లు, గ్రామాలను కలిపే రోడ్లను మెరుగుపరచడానికి, ప్రస్తుత రోడ్లను నిర్వహించడానికి రూ· 476 కోట్లను కేటాయించడం గ్రామీణాభివృద్ధి రంగంలో చేపట్టిన ప్రధాన పెట్టుబడులు·

గ్రామీణ ప్రాంతాలలో అదనపు వనరులను సమీకరించుకునేందుకు పశువుల పెంపకం ముఖ్యమైన వృత్తి· ప్రస్తుత సంవత్సర కాలంలో రాష్ట్రంలో 494 క్రొత్త పశువైద్యశాలలను మంజూరు చేయడమైనది· గత 20 సంవత్సరాలలో ఒకే సంవత్సరంలోనే అత్యధిక సంఖ్యలో ఇన్ని కొత్త ఆసుపత్రులను మంజూరు చేసిన సంవత్సరమిదే· జన్మభూమి 6 నుండి

8వ విడతవరకు గల కార్యక్రమాలలో 1.38 లక్షలకు పైగా పశువైద్యశిభిరాలను నిర్వహించడమయింది. 602.55 లక్షల పశువులకు చికిత్స చేయడం జరిగింది.

పట్టణ ప్రాంతాలకు సంబంధించినంత వరకు ముమ్మరంగా మౌలిక సదుపాయాలను, అభివృద్ధిపరచి, ప్రాథమిక కనీస పదుపాయాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోవడ మయింది. మార్చినాటికి 1.62 లక్షలు, డిసెంబరు నాటికి 4.09 లక్షల వ్యక్తిగత పారిశుద్ధ్య యూనిట్లను నిర్మించాలని సంకల్పించడం జరిగింది. అన్ని మునిసిపాలిటీలలోను నీటి సరఫరా, మురుగు పారుదల పథకాల అభివృద్ధి పనులను చేపట్టడమయింది. రూ.508 కోట్ల వ్యయంతో 59 పథకాలను అమలుపరచడమవుతున్నది. హుస్సేన్‌సాగర్ చుట్టూ వున్న ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలలో వినోద కేంద్రంగా అభివృద్ధిపరచడం జరుగు తున్నది.

సాంఘిక సంక్షేమ శాఖలో బడ్జెటు కేటాయింపును పెంచి, తద్వారా షెడ్యూలు కులాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. దళితుల పిల్లలకు సంబంధించిన మళ్ళీ బడికి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. 52,215 మంది పిల్లలను హాస్టళ్ళలోను, 91,384 మంది పిల్లలను పాఠశాలల్లోను చేర్చుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో ఎస్.ఎస్.సి. ఫలితాలు 37 శాతం నుండి 49.5 శాతం వరకు పెరగడం ఒక విశేషం. ఆంధ్రప్రదేశ్ స్టడీసర్కిల్ నుండి సివిల్ సర్వీసులకు 24 మంది అభ్యర్థులు హాజరుకాగా రికార్డుస్థాయిలో 13 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. బహుశా దేశంలోకల్లా ఈ విధమైన శిక్షణా సంస్థ నుండి మరెక్కడా ఇంతమంది అభ్యర్థులు ఎంపికయివుండకపోవచ్చు. వర్తమాన సంవత్సరంలో, 38 కొత్త పాఠశాలల్లో 5 బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ కళాశాలలను మంజూరు చేయడం జరిగింది. ఈ సంవత్సరం బలహీనవర్గాలకు 5 లక్షల ఇళ్ళస్థలాలను సమకూర్చాలని సంకల్పించడం, రూ. 6.32 కోట్ల వ్యయంతో 2,550 మంది నిరుద్యోగ ఎస్.సి. గ్రాడ్యుయేట్లకు వర్తించే విధంగా ముమ్మర కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టడం, వృత్తిపరమయిన కోర్సులలో చేరే 2500 మంది అభ్యర్థులకు సిల్వర్ జూబ్లీ స్కాలర్‌షిప్పులను ఇవ్వడం రూ. 168 కోట్ల పెట్టుబడితో సుమారుగా 1.99 లక్షల మంది లబ్దిదారులకు వర్తించే విధంగా ఎ.పి.ఎస్.సి.సి.ఎఫ్.సి. కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం వంటి ఆశయాలతో సాంఘిక సంక్షేమ రంగం ప్రశంసనీయంగా లక్ష్యాలను సాధిస్తున్నది.

ఇదేవిధంగా, గిరిజనుల స్థితిగతులను మెరుగుపరచడానికిగాను, అనేక కొత్త కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఇందులో మరో 5 నివాశిత పాఠశాలలను, ఒక నివాశిత కళాశాలను ప్రారంభించడం, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ నివాశిత విద్యా సంస్థ సొసైటీని ఏర్పాటు చేయడం, 2175 సామాజిక ఆరోగ్య కార్యకర్తల పోస్టులను మంజూరు చేయడం మున్నగునవి చేరివున్నాయి.

వెనుకబడిన తరగతుల సంక్షేమానికి నా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. మళ్ళీ బడికి తదితర కార్యక్రమాల క్రింద బి.సి. హాస్టళ్ళకు 7874 అదనపు సీట్లను

మంజూరు చేసింది. పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు కోచింగ్కై వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం కరీంనగర్లో ఒక స్టడీ సర్కిల్ను కూడా నా ప్రభుత్వం మంజూరు చేసింది. మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించడానికై ప్రభుత్వం మత్స్య కారులకు ఈ ఏడాదిలో 25,000 ఇళ్లను మంజూరు చేసింది. 10,000 ఇళ్లను అదనంగా మంజూరు చేయాలని కూడ ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

నేత పనివారల సంక్షేమానికి, చేనేత రంగం అభివృద్ధికి ముమ్మర సహాయాన్ని అందించడమవుతున్నది. వాటా మూలధనం క్రింద రూ. 15 కోట్లను, తగ్గింపు ధరలకు విక్రయాల కోసం రూ. 10 కోట్లను ఆప్కోవారికి విడుదల చేయడం జరిగింది. చేనేత పనివారల కోసం మార్కెటు పటిష్టతకై సహాయం, ఆరోగ్య భీమా, గృహనిర్మాణం పథకాలను అమలుపరచడమవుతున్నది.

మహిళలు, పిల్లలు, వికలాంగుల సంక్షేమం నా ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యంగా వుంది. ఈ సంవత్సరం 42 క్రొత్త ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులను అమలుపరచడమవు తున్నది. అంగన్వాడి కేంద్రాలు, సి.డి.పి.ఓ. కార్యాలయం మరియు వాటి గోదాముల నిర్మాణానికి రూ. 134 కోట్లను కేటాయించడమయింది. చిన్న కుటుంబం ప్రమాణాలను అవలంభించే పద్ధతిని మెరుగుపరచేందుకు, పేద కుటుంబాలలోని బాలికలకు ప్రయోజనం చేకూర్చేందుకు కూడ బాలికల సంరక్షణ పథకాన్ని విజయవంతంగా అమలుపరచడం జరుగుతున్నది.

దేశంలోనే మొదటిసారిగా, జన్మభూమిలో భాగంగా వికలాంగుల కోసం ఉద్దేశించిన "చేయూత" అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రవేశపెట్టడం జరిగింది. సర్జికల్ కార్య క్రమాలను నిర్వహించడంతో బాటుగా సాధనాలు, పరికరాల సరఫరా, స్కాలర్షిప్పులు, ఆర్థిక పునరావాస పథకం మున్నగువాటి క్రింద రూ. 13.73 కోట్ల విలువగల సంపత్తిని పంపిణీ చేయడమయింది. వికలాంగులకు రూ. 21 కోట్లకు పైగా వ్యయంతో లక్షకు పైగా ఉచితముగాను, రాయితీలతోను బస్పాస్లను ఇవ్వడం జరిగింది.

ఇదే విధంగా, మైనారిటీల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించా లని ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. తదనుసారంగా వివిధ పథకాలను అమలు పరచడ మవుతున్నది. ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాలను అమలు చేయడాన్ని పర్యవేక్షించేందుకు గాను అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, మరమ్మతులు, నిర్వహణ, నిర్మాణాల కోసం అవసరమయిన కేటాయింపు లను చేయడమయింది. జిల్లా ప్రధాన కార్యస్థానాలలోను మండల స్థాయిలోను అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రయోజనం చేకూర్చడానికై ఉర్దూ భవనాలు, సామాజిక కేంద్రాలు (షాదీఖానాలు) నిర్మించడమవుతున్నది. ఉర్దూ వికాసానికి, అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం, ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కమీషనుకు ప్రత్యేక హోదా కూడా ఈ సంక్షేమ చర్యలలో ముఖ్యమైనవి.

బాల కార్మిక విధానం నిర్మూలనకై ప్రభుత్వం తీవ్రంగా కృషిచేస్తోంది. బాలికా విద్య విషయంలో సమాజ వైఖరికి సంబంధించి మార్పును తీసుకురావడానికై ఏకీకృతంగా, శ్రామిక బాలికల పునరావాసం కోసమై పథకాన్ని ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రారంభించింది.

పారిశ్రామిక, పారిశ్రామికేతర కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి నెలకొనేందుకు వివిధ కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు పరచడమవుతున్నది. అర్హులైన కార్మిక బాలలకు స్కాలర్ షిప్పులను మంజూరు చేయడం, మరణించిన కార్మికుల వారసులకు వైద్య సహాయాన్ని ఆర్థిక సహాయాన్ని అందించడం లాంటి కార్మిక సంక్షేమ మండలి పనులను మెరుగుపరచడమైనది. కనీసవేతనాల చట్టాన్ని చురుకుగా అమలుపరచడం జరుగుతున్నది. ప్రభుత్వ కార్యాలయాలలో సరియైన పనిచేసే వాతావరణం కల్పిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కూడ తగిన ప్రాముఖ్యతను ఇవ్వడమయింది.

పేదలకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసి, గృహాలను నిర్మించడమనేది ప్రభుత్వ సంక్షేమ కార్యకలాపాలలో కీలకమయిన అంశం. ఈ మార్చినాటికి బలహీనవర్గాలకు ఐదు లక్షల ఇళ్ళస్థలాలను కేటాయించడమవుతుంది. వర్తమాన సంవత్సరంలో మొత్తం రూ. 797 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మూడు లక్షల గ్రామీణ కుటుంబాలకు, లక్ష పట్టణ కుటుంబాలకు గృహాలను మంజూరు చేయడమయింది. దీనికి తోడు, ఇందిరా ఆవాస్ యోజనా కార్యక్రమం క్రింద రూ. 109 కోట్ల వ్యయంతో సుమారుగా 60,000 గృహాలను మంజూరు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాలకు వర్తించేటట్లు ప్రసూతి ప్రయోజన పథకం, కుటుంబ ప్రయోజన పథకం, వృద్ధాప్య పింఛనులు వంటి వివిధ సామాజిక భద్రతా చర్యలను చురుగ్గా అమలుపరచడమవుతున్నది.

ఇప్పటి వరకు రూపొందించిన అభివృద్ధి, సంక్షేమ చర్యలు పేద, అలక్ష్యానికి గురైన ప్రజల జీవన స్థితి గతులను గణనీయంగా మెరుగుపరుస్తాయి. అయితే, వారి పరిపూర్ణ వికాసం కోసం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు అందరికి అందుబాటులో వుండేటట్లు చేసేందుకుగాను, ప్రభుత్వం కీలకమైన పాత్ర వహించవలసి వుంటుంది. ప్రొఫెసర్ అమర్త్యసేన్ తదితర ప్రఖ్యాత మేధావులు గత కొన్ని దశాబ్దాలుగా చెపుతున్నట్లుగా ప్రజా ప్రయోజనాలను తీర్చే విషయాలలో అట్టి అవకాశాలు ప్రాథమిక విద్య, మౌలిక ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలపై ప్రధానంగా ఆధారపడి వుండాలి. విద్య పొందే హక్కును ప్రాథమిక హక్కుగా చేర్చాలని ప్రొఫెసరుసేన్ వాదించారు. నేటి సంఘటిత ప్రపంచంలో సార్వత్రిక విద్య ఎంతో ఆవశ్యకతను సంతరించుకొన్నదని కూడా ఆయన ఉద్ఘాటిస్తుండే వారు.

అక్షరాస్యత విషయంలో, మన రాష్ట్రం దేశంలో చిట్టచివరి రాష్ట్రాలలో వుండడం దురదృష్టకరం. రాబోయే కొద్ది సంవత్సరాలలో మన రాష్ట్రాన్ని సంపూర్ణ అక్షరాస్యత స్థాయికి తీసుకెళ్ళాలంటే వెనుకబడిన ప్రాంతాలకు చెందిన అట్టడుగు వర్గాలకు శ్రద్ధాసక్తులతో కల్పించడంపట్ల దృష్టి కేంద్రీకరించవలసి వుంటుంది. కీలకంగా జోక్యం చేసుకుని

ప్రాథమిక విద్యావ్యాప్తికి సార్వత్రిక కృషి చేయటానికి, భాగస్వామ్య యాజమాన్యంతో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయటానికి నా ప్రభుత్వం దృఢంగా నిశ్చయించింది· గ్రామీణ జనావాసాలలోని 97 శాతం జనావాసాలలో ఒక కిలోమీటరు కాలి నడక దూరం మించకుండా ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది· 6–11 సంవత్సరాల మధ్య వయస్సుగల 83 శాతం మంది పిల్లలను పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది· విద్యా పరిస్థితిని సంపూర్ణంగా మార్చు వేసేందుకుగాను, పాఠశాలల్లో మునుపెన్నడూ లేని స్థాయిలో తరగతి గదుల నిర్మాణం, 40,000 ఖాళీలను భర్తీ చేసేందుకు చాలా పెద్ద ఎత్తున చేపట్టిన ఉపాధ్యాయుల నియామకాలు, 52,000 విద్యావాలంటీర్ల చేర్చుకొనేందుకు పాఠశాల కమిటీలకు సహాయ మందివ్వడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది· మొత్తం విద్యా విధానాన్నే సంస్కరించడం జరిగింది· దేశంలో మన రాష్ట్రాన్ని ప్రప్రథమ స్థానంలోకి తీసుకువచ్చేందుకోసం, ఈ రంగంలో రూ· 1500 కోట్లకు పైబడిన మొత్తాన్ని ఖర్చు చేయాలని భావించడమయింది· ప్రతివ్యక్తి సాధికారితలో విద్య యొక్క పాత్రను, ఆధునిక, మార్కెటు ఆధారిత ఆర్థిక విధానాన్ని రూపొందించడంలో అదివహించే కీలకపాత్రను గుర్తించి, ఈ రంగం అభివృద్ధికి నా ప్రభుత్వం మరింత ముమ్మరంగా కృషి చేస్తున్నది· ఇక్కడ కూడా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు, అల్ప సంఖ్యాక వర్గాలు, బాలికలు పిల్లలకు ప్రత్యేక విద్యావసరాలతో విద్యను సమకూర్చడంపై ప్రత్యేక దృష్టిని సారించడమవుతుంది· అల్ప సంఖ్యాక విద్యాసంస్థలకు ప్రత్యేక సదుపాయాలను సమకూర్చడమవుతుంది· వీటి కోసం నిర్దిష్ట చర్యలు ఇదివరకే చేపట్టడం జరిగింది·

అదే సమయంలో, అత్యున్నత అర్హతలు, నైపుణ్యం గల సిబ్బందిని విస్తరించే ఉద్దేశ్యంతో, సాంకేతిక విద్యా సౌకర్యాలను గణనీయంగా పెంచవలసివున్నది· ఇందుకై ప్రయివేటు రంగం పాత్రను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది· అదేసమయంలో ప్రతిభావంతులైన, పేద విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడం జరుగుతున్నది· సాంకేతిక విద్యా సౌకర్యాల పెరుగుదల గణనీయంగా వున్నది· ముప్పయి రెండు ఇంజనీరింగు కళాశాలలు, ముప్పయి ఒకటి ప్రయివేటు ఎం·బి·ఎ·/ఎం·సి·ఎ· కళాశాలలు, ప్రత్యేకంగా హాస్పిటలు మేనేజ్‌మెంటు కోసం ఒక ఎం·బి·ఎ·కళాశాల మూడు పాలిటెక్నిక్కులను ఈ సంవత్సరం ప్రయివేటు రంగంలో ఏర్పాటు చేయడం జరిగింది· ఈనాడు అన్ని రెవిన్యూ డివిజన్లలో మనకు ఇంజనీరింగు కళాశాలలు ఉన్నాయి· వీటితో పాటు, అల్పసంఖ్యాక వర్గాలకోసం మూడు ప్రభుత్వ పాలిటెక్నిక్కులను ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగింది· ప్రత్యేకంగా బాలికల కోసం ఒక పాలిటెక్నిక్కు వుంది· కొత్త శతాబ్దంలో విభిన్న సాంఘిక, అంతర్జాతీయ స్థాయి అవసరాలను తీర్చేందుకుగాను, ఉన్నత విద్యా సంస్థలలో పాఠ్యాంశాలను పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టడమయింది·

మానవ శక్తిని రాష్ట్రంలో జాతీయ సంపద ఆరోగ్య భద్రతావ్యవస్థయొక్క కీలకాంశంగా గుర్తిస్తూ, దానిని పటిష్ఠంగా సంస్కరించడమౌతున్నది· మెరుగైన ప్రాథమిక ఆరోగ్య భద్రత పట్ల సార్వత్రిక అవగాహన కలిగించేందుకుగాను ప్రాథమిక ఆరోగ్య రంగంలో రూ· 322 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేసి 626 కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల

నిర్మాణం చేపట్టడమవుతున్నది. సెకండరీ స్థాయి ఆరోగ్య రంగంలో రూ. 608 కోట్ల ప్రాజెక్టు పెట్టుబడి వ్యయంతో ఆసుపత్రులను అప్‌గ్రేడేషన్ చేసేందుకు ఒక భారీ ప్రాజెక్టు చేపట్టడంలో మన రాష్ట్రం మొట్టమొదటిది. దీని క్రింద 200 ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయడమవుతున్నది. ఈ సంవత్సరాంతం నాటికి మరో 5,000 పడకలను పెంచవలసి వుంటుంది. ప్రాదేశిక ఆరోగ్య రంగానికి తగినంత కేటాయింపులు చేయడమైనది. ఔషధాల బడ్జెటును రూ. 30 కోట్ల నుండి రూ. 60 కోట్లకు రెట్టింపు చేయడం జరిగింది. పారామెడికల్ స్థాయిలో కూడా వైద్య విద్యకుగల సదుపాయాలను విస్తరించేందుకుగాను, వైద్య కళాశాలల్లో 120 అదనపు సీట్లు ఏర్పాటు చేయడమయింది. అయిదు కొత్త వైద్య కళాశాలలను, అయిదు దంత వైద్య కళాశాలలను ప్రయివేటు రంగంలో ప్రతిపాదించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని ఒక వైద్య/దంత కళాశాల వుండాలని మేము భావిస్తున్నాం. రాష్ట్ర చరిత్రలోనే ప్రప్రథమంగా నూతన జనాభా విధానాన్ని రూపొందించడం జరిగింది. దానిని అమలుపరచడమవుతున్నది. గత సంవత్సరం 6.3 లక్షల స్టెరిలైజేషన్‌లు నిర్వహించడం జరిగింది. మన ఈ లక్ష్యసాధన దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ సంఖ్య ఇంకా పెరిగి, 7.5 లక్షలకు చేరవచ్చని భావించడమయింది. వచ్చే సంవత్సరం నాటికి మొత్తం మీద సంతానోత్పత్తి రేటు 2.1 కి 2020 సంవత్సరంకల్లా 1.5కి కుదించాలన్నది మన లక్ష్యం. ఎయిడ్స్‌పై అవగాహన నివారణ, నియంత్రణ కార్యక్రమాలను ముమ్మరం చేయడమయింది. టెలిఫోనిక్ కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది. జన్మభూమి ఉద్యమం ద్వారా ప్రజారోగ్య శిబిరాలను కూడా నెలకొల్పడమయింది. పోలియో నివారణకు మనం జరిపిన ఉద్యమం కూడా గొప్ప విజయం సాధించింది.

సామాన్య ప్రజలు భరించదగిన ధరకు ఆహారం లభ్యంకావడం ప్రజా సంక్షేమానికి కీలకమైనట్టిది. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సమాజంలోని నిరుపేద వర్గాల వారికి ఆహార భద్రత సమకూర్చడంతోపాటు, ద్రవ్యోల్బణ నిరోధకంగా, ధరల స్థిరీకరణ సాధనగా కూడా పనిచేస్తున్నది. 164 లక్షల పైగా కార్డులు గల కుటుంబాలకు ప్రతినెలా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 1.92 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు, 28,000కు పైబడిన, మెట్రిక్ టన్నుల చక్కెర, 7,000 మెట్రిక్‌టన్నుల పామోలిన్ ఆయిలు, 72 కిలో లీటర్లకు పైబడిన కిరోసిన్‌లను పంపిణీ చేయడమవుతున్నది. మన ప్రజాపంపిణీ వ్యవస్థ దేశంలోనే అత్యుత్తమమైనదిగా వుంది. ధరల పర్యవేక్షణా విభాగము ద్వారా ధరల నియంత్రణ యంత్రాంగం పనిచేస్తోంది. ఇందులో మన రాష్ట్ర పాత్ర విస్తృత ప్రశంసలందుకొన్నది. బియ్యం, కందిపప్పు, ఎండుమిర్చి, చింతపండు, వంటనూనె, ఉల్లిపాయల విషయంలో ప్రభుత్వం మార్కెటుతో జోక్యం కలుగచేసుకున్నది. ఉల్లిపాయలు, ఎండుమిర్చిలకు సంబంధించి, ప్రభుత్వం ఈ సంవత్సరం సుమారు రూ. 2 కోట్ల సబ్సిడీని చెల్లించింది. దేశంలో పలు ఇతర ప్రాంతాలలో కొన్ని రకాల సరుకులు ధరలు పూర్తిగా అదుపుతప్పి వున్నపుడు ఇక్కడ యీ విధంగా జోక్యం కల్పించుకుని తీసుకున్న చర్యలన్నీ నిత్యావసర వస్తువుల ధరలను స్థిరంగా వుంచాయి.

ఇప్పటివరకు చేపట్టిన చర్యలు వాస్తవంగా అవసరంగలవారికే ప్రభుత్వం పెట్టుబడి అందించాల్సిన కీలక రంగాలకు ఉద్దేశించినవే. అయితే, ఇంకా అధికంగా నిరంతరాభివృద్ధిని

సాధించేందుకై భౌతికమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి, విస్తరణకు కూడా ప్రభుత్వం ఇదే విధంగా కీలక పాత్ర వహించవలసి వుంటుంది. మౌలిక సదుపాయాలు లేకపోవడమనేది ప్రగతికి తరచు అడ్డంకిగా వుంటున్నది. పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి, సర్వీసుల రంగం ఏర్పాటుకై దోహదపడే వాతావరణాన్ని రాష్ట్రం కల్పించాలి.

విద్యుత్ రంగంలో ఈ సంవత్సరం ముఖ్య సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగింది. 1998 ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టాన్ని అమలుపర్చడం జరిగింది. విద్యుత్ వినియోగాన్ని సరళీకరించి కార్పొరేటైజేషన్ చేయడంతో పాటు విద్యుత్, రెగ్యులేటరీ కమీషన్‌ను నియమించడం వల్ల విద్యుత్ రంగంలో పెరుగుతున్న అవసరాలను తీర్చుకునేందుకు సరిపడునన్ని నిధులు అందగలవని భావించడమయింది. 1000 మెగావాట్ల సామర్థ్యంతో ఎన్.టి.పి.సి. సింహాద్రి విద్యుత్ ప్రాజెక్టువంటి మెగా ప్రాజెక్టులు 2000 సంవత్సరం నాటికి పని చేయగలవని భావిస్తుండగా, రాబోవు 5 సంవత్సరాలలో 8000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సామర్థ్యం పెరిగేలా ప్రణాళిక రూపొందించడమయింది. రైతులకు రోజుకు 9 గంటలు పాటు విద్యుత్ సరఫరా అయ్యేటట్లు చూడడం, రాష్ట్రంలో విద్యుత్ కోతను ఎత్తివేయడం అనేవి అత్యంత గణనీయమైన విజయాలు, విద్యుత్ పరిస్థితి మెరుగుపడడం కొనసాగుతుందని భావించడమయింది. పరిశ్రమలు, వ్యవసాయం రెండు రంగాలకు సంతృప్తికరమైన సరఫరా స్థాయి రాబోయే సంవత్సరంలో కూడా కొనసాగగలదని. భావించడమయింది. విద్యుత్ సరఫరా పరిస్థితిని అత్యున్నత స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతున్నది. విద్యుత్ నాణ్యతలోను, ఉత్పాదకతలోను సాధించిన అభివృద్ధి ప్రశంసార్హమైనది.

5,406 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధిపర్చడం కోసం కేపిటల్ మార్కెటు నుండి రూ. 408 కోట్లకు పైబడిన నిధులను ఆంధ్రప్రదేశ్ రోడ్డు అభివృద్ధి సంస్థ సేకరించింది. మౌలిక సదుపాయాల కల్పనలో అంకిత భావానికి ఇది ఒక నిదర్శనం. ప్రపంచ బ్యాంకు, నాబార్డుల ఆర్థిక సహాయంతో రోడ్లు, వంతెనలు వంటివాటిని అభివృద్ధిపర్చేందుకు చాలా క్రొత్త ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. సమీప భవిష్యత్తులో రోడ్ల నెట్‌వర్క్‌ను అభివృద్ధిపర్చేందుకు రూ. 4000 కోట్లకు పెట్టుబడులను పెట్టాలని ప్రతిపాదించడమయింది. ట్రాఫిక్ ఫ్లో సజావుగా జరిగేందు కోసం రోడ్ల విస్తరణ పనిని ఉత్సాహంతో చేపట్టడం జరిగింది. రాష్ట్రాన్ని పర్యాటక, వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకుగాను హైదరాబాదు సమీపంలో ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడమయింది. విశాఖ పట్టణంలోకూడా ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఉద్దేశించడమయింది. ప్రయివేటు భాగస్వామ్యం ద్వారా కృష్ణపట్నం, కాకినాడ డీప్‌వాటర్ పోర్టు, వాడరేవు, గంగవరం, మచిలీపట్నం ఓడరేవులను అభివృద్ధిపరచాలని నిర్ణయించడమయింది. ప్రయివేటీకరణ, పెట్టుబడులను ప్రోత్సహించడమే కాకుండా షిప్పింగు, సరకులను ఎత్తడం, దించడం వంటి కార్యకలాపాలను అభివృద్ధిపరచడానికి, ఓడరేవు ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధిపరచడానికి కూడా తోడ్పడుతుంది.

రాష్ట్రం పురోభివృద్ధి విస్తృతంగా ఉన్నత స్థాయికి ఎదిగిన దృష్ట్యా స్థూల రాష్ట్రీయ ఉత్పత్తులలో అత్యధిక భాగం పరిశ్రమలు, సేవారంగాలనుండే పొందించవలసి ఉంది. సరళీకృత విధానం, విశ్వవ్యాప్తీకరణ వల్ల ఎదురయ్యే సవాళ్ళను దృష్టిలో వుంచుకొని పారిశ్రామిక అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడమయింది. 15 శాతం వార్షిక అభివృద్ధి రేటును సాధించడానికి, ఉపాధికల్పనను అధికంచేయడానికి, ఖాయిలాపడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి తగు యంత్రాంగాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకోసం ఒక విధానాన్ని రూపొందించడమయింది. విశిష్టనైపుణ్యం కలిగిన పారిశ్రామిక, బిజినెస్ ఎగ్జిక్యూటివులను రూపొందించేందుకై బిజినెస్ స్కూల్‌ను నెలకొల్పడానికి అదనంగా బయోటెక్నాలజీ, వైద్యం, ఆరోగ్య సంరక్షణ, వేస్ట్ మేనేజిమెంటు మొదలైన రంగాలలో అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో పరిశోధన, అభివృద్ధిసదుపాయాలను కల్పించడం కోసం రంగారెడ్డి జిల్లాలో పూర్తిగా ఐసిఐసిఐ నిధులతో నాలెడ్జి పార్కును నెలకొల్పాలని ప్రతిపాదించడమయింది. పారిశ్రామిక రంగంలో ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించడంలో మనం సఫలీకృతమయ్యామని మీకందరికీ తెలుసు. పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రం ప్రస్తుతం దేశంలో నాల్గవ స్థానంలో ఉన్నది. స్నేహపూర్వకమైన వాతావరణాన్ని సృష్టించిన పారిశ్రామిక రంగం వారికి ధన్యవాదాలు.

సేవారంగంలో మన రాష్ట్రం ఎంతో చొరవను ప్రదర్శించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలోను, ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక కేంద్రంగా రూపొందించడంలోను మన రాష్ట్రం సాధించిన విజయాలు గమనార్హమైనవి.

నేటి ప్రపంచంలో, ప్రత్యేకించి భావికాలంలో, సంపన్న దేశంగాను, సమర్థవంతమైన ప్రభుత్వంగాను విశ్వవ్యాప్తంగా పోటీ తత్వ ఆర్థిక వ్యవస్థగాను రూపొందించటంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం కీలకమైన పాత్రవహిస్తుందని ప్రభుత్వం గుర్తించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసులు పరిశ్రమ రాష్ట్రానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను రెండు విధాల ఉపాధిని కల్పిస్తుంది. బ్యాంకింగు, ఆర్థికపరమైన సేవలు, లేజరు ఇండస్ట్రీ, వ్యాల్యూ యాడెడ్ మాన్యుఫాక్చరింగ్ మొదలైనటువంటి వివిధరంగాలలో పటిష్టమైన పురోభివృద్ధి అవకాశాలను సమకూరుస్తుంది. వేలు కల్పిస్తుంది. సానుకూలమైన ఉత్పాదక రంగంలో ఉపాధిలో కూడుకున్న అభివృద్ధి విషయంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పాత్రను బాగా గుర్తించడమైనది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉంటుంది.

అందుచేత, రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమ అభివృద్ధిని, సామర్థ్యాన్ని, వాడకాన్ని ప్రోత్సహించడానికై బహువిధమైన, సమగ్రమైన వ్యూహాన్ని నా ప్రభుత్వం చేపట్టింది. మొట్టమొదటిసారిగా హైటెక్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో ఏకీకృత మౌలిక సదుపాయాలను కల్పించడమయింది. టాక్, ఇంటర్‌గ్రాఫ్ వంటి ప్రస్తుతమున్న కంపెనీలకు తోడుగా హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను రప్పించడంలో ఇదొక ముఖ్యమైన అంశం. హైటెక్ సిటీ మొదటి దశ రికార్డు సమయంలో పూర్తి అయింది. గత సంవత్సరం నవంబరు నెలలో గౌరవనీయ

ప్రధాన మంత్రిగారు హైటెక్ సిటీకి ప్రారంభోత్సవం చేశారు. అదే సమయంలో, రెండవ దశకు శంకుస్థాపన చేశారు. 70 శాతం వరకు స్థలాల్లో పరిశ్రమల స్థాపనకు సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ స్పందన ప్రోత్సాహకరంగా వుంది. గత సంవత్సరంలో, ఐఐఐటి అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సును ప్రవేశపెట్టడం ద్వారా తమ అకడమిక్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రజలకు ప్రభుత్వ సేవల సమర్థత, పారదర్శకత అందు బాటును ఎక్కువగా చేకూర్చడానికి ప్రభుత్వం ఇన్ఫర్మేషను టెక్నాలజీని ఉపయోగింపడంలో కూడా విశేషకృషి చేసింది. ప్రజలకు సంతృప్తికరంగా ఒక నూతనశకాన్ని ఆరంభిస్తూ, రాష్ట్రంలోని భూముల రిజిస్ట్రేషను కార్యాలయాలన్నింటిలో కార్డ్ (సి.ఎ.ఆర్.డి) ప్రాజెక్టును ప్రారంభించడమయింది. ఈ సంవత్సరంలో రాష్ట్రంలోని 77 మండలాలలో బహుళార్థ కుటుంబ సర్వే ప్రాజెక్టును అమలుపరచడమయింది. రాష్ట్రంలోని మండలాలన్నిటికి ఈ ప్రాజెక్టును విస్తరింపచేసేందుకు ప్రణాళికలను రూపొందించడమయింది మొదట్లో అన్ని జిల్లా ప్రధాన కార్యస్థానాలను, తిరుపతి, విజయవాడలను కలుపుతూ రాష్ట్రంలో వైడ్ ఏరియా నెట్‌వర్క్‌ను నెలకొల్పేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హైదరాబాదులో ఒక ఎలక్ట్రానిక్ గవర్నమెంటు సెంటరును స్థాపించాలని సంకల్పించడ మయింది. ఈ చర్యలన్నిటిమూలంగా, మన రాష్ట్రం దేశంలోని ఐ.టి. రంగంలో ప్రప్రథమ స్థానానికి చేరుకుంది. ఈనాడు హైదరాబాదులో 150కి పైబడి ఐ.టి. కంపెనీలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వ కార్యకలాపాలకు ఐ.టి. వినియోగంలో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా పరిగణించడమయింది.

పర్యాటక రంగంలోని విశేష అవకాశాల దృష్ట్యా, పర్యాటక శాఖ యొక్క వార్షిక ప్రణాళిక కేటాయింపును రూ. 1.20 కోట్ల నుండి వర్తమాన సంవత్సరానికి రూ. 45.00 కోట్లకు హెచ్చించడమయింది. పర్యాటక కీలక రంగాలను అభివృద్ధిపరచడానికి అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన నిపుణులు రూపొందించిన బృహత్తర ప్రణాళికను అమలుపరచడ మవుతుంది. జిల్లా పర్యాటకాభివృద్ధి ప్రమోషను కమిటీలను ఏర్పాటుచేయడమయింది. జిల్లా పర్యాటక ప్రణాళికలను తయారుచేయడమయింది.

మన లక్ష్యసాధనకు పరిపాలనా యంత్రాంగాన్ని నిరంతరం మెరుగుదిద్దాల్సివుంది. విధానాలు సరళం, నీతినిజాయితీ, జవాబుదారీ, తక్షణ స్పందన, పారదర్శక పాలన అందించగలిగే ప్రభుత్వం కోసం వివిధ సంస్థాగత, పరిపాలనా సంస్కరణలు అవసరం. పరిపాలన సంస్కరణలు అంటే కార్యవిధానాలను సరళీకరించి, సంగ్రహపరచడం, వ్యవస్థాపర మైన పునర్నిర్మాణం, నిర్ణయం తీసుకునే స్థాయిలను తగ్గించడం ఫైళ్ల సత్వర పర్యవేక్షణ, పరిష్కారంతో సహా పరిపాలనలోని ప్రతిస్థాయిలో సంస్కరణలు ప్రధాన సవాళ్ళుగా ఉన్నాయి. వినూత్నమైన కార్యవిధానపరమైన మార్పులేకుండా, పరిపాలకుల వైఖరిలో, అభిప్రాయాల ఏకీభావంలో ప్రధానమార్పులు తేవలసి ఉంది. జిల్లా/శాఖాధిపతులు సచివాలయస్థాయిలో సంస్కరణలను సిఫారసు చేయడానికి మంత్రిమండలి ఉపసంఘాన్ని, మూడు ఇతర సంఘాలను ఏర్పాటు చేయడమైంది. ఈ సంఘాలు ఈ సమస్యలను పరిశీలించి వాటిపై అనేక భారీసిఫారసులు చేశాయి. రెండరు విధానంలో సంస్కరణలు, ఎంపికచేసిన
